మహాత్మా గాంధీ



సంకలనం

కె.వి.రమణారెడ్డి.

సాధన సమితి ప్రచురణ, కావలి.

ci

RGK 101 B 15

"అరగుజాడ గురజాడది"

గేయ సంకలనం

సంకలన కర్త:

కె. వి. రమణారెడ్డి

సాధన సమితి ప్రచురణ

కావలి

వెల: రూ. 2 లు మాత్రమే
రెండు రూపాయలే

ప్రతులకు: కార్యదర్శి, సాధన సమితి
కావలి. (నెల్లూరుజిల్లా)

B

మహాకవి

(గురజాడ అప్పారావు.)

★

గుత్తునా యని జాతి ముత్యాల్
గుచ్చినాఁడే మేలి సరములు
ఇత్తునా యని పాలుఁగుఁ దల్లికి
ఇచ్చినాఁడే భక్తితో!

నవ వసంతము నవ్య వనరమ
మావి కొమ్మలఁ గమ్మ చివురులు
పాట పాడెడి పరభృతంబును
ఎవ్వరాపుదురో!

పొడుపు మలపయి రంగవల్లిక
మింటి నడుమఁ బ్రచండ తేజము
సంజ మబ్బులపైని కెంపులు
చూడకుంటిరిగా!

రంగవల్లిక మాయమయ్యెను
చండ తేజము మాసిపోయెను
సందె కెంపులు సాగిపోయెను
వెదకుచున్నారా!

కారుచీకటి గ్రమ్మినప్పుడె
చదల మబ్బులు కప్పినప్పుడె.
మిణుగురైనను మెఱయనప్పుడె
వెదకుచున్నారా!

చుక్కలన్నియు సొక్కిసోలెను
గిరులు కదలెను, దిరుగఁబాడెను
లోక మోహన మధురగానా
స్వాద మోదమున!

యుగ యుగంబులనుండి మ్రోఁగెడు
శ్వాగాన వియత్తరంగిణి
భంగముల నుప్పొంగు నాతని
గీత శీకరముల్.

పాటపాడిన పరభృతంబును
మూఁగవోయిన ముద్దుకోయిలఁ
జిన్నిపికములు చిఱుత పాటలఁ
బిలుచు చున్నవియా!

— దేవులపల్లి కృష్ణశాస్త్రి

అడుగుజాడ గురజాడది

D

విషయసూచిక

*

మహాకవి: దేవులపల్లి కృష్ణశాస్త్రి

లెట్‌మి ఇంట్రడ్యూస్: కె. వి. రమణారెడ్డి, పు. i–xi

ముత్యాలసరములు – గురజాడ అప్పారావు (పు. 1); ఉగాది – రాయప్రోలు సుబ్బారావు (పు. 5); శాంతి – దేవులపల్లి కృష్ణశాస్త్రి (పు. 7); పాడినపాటనే? మూగభాష – తాపీ ధర్మారావు (పు. 8); ఆనందస్రవంతి – దువ్వూరి రామిరెడ్డి (పు. 10); తాజ్‌మహల్, నా కవిత్వోద్భాటి – బసవరాజు అప్పారావు (పు. 11); పూర్ణకుంభం – అడివి బాపిరాజు (పు. 13); దాక్కొనివుంటాయి – కవికొండల వేంకటరావు (పు. 14); ప్రేయసితో నరకానికి, పాటకారు – శ్రీరంగం నారాయణబాబు (పు. 15); కలకాలం, గాంధీజీ, పాస్‌క్రీడలు – శ్రీశ్రీ (పు. 18): ఆవాహన – పురిపండా అప్పలస్వామి. (పు. 21); కాందిశీకుడు – చాగంటి సోమయాజులు (పు. 24); చేను – వాగు వైతరణి – సుంకర సత్యనారాయణ (పు. 25); ఓ పేదరైతా! – తుమ్మల వెంకటరామయ్య (పు. 26); సరదాపాట, విశిష్టాద్వైతం – జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి (పు. 27); పాలేరు – విద్వాన్ విశ్వం (పు. 29); కీలుగుఱ్ఱం, కన్నీటికాలువ – తెన్నేటి సూరి (పు. 30); యాత్రికా! నటరాట్టు, రమ్మని – పతాని (పు. 32); చెలీ, ఏమిటీ ప్రపంచం?, జ్ఞానోద్రేకం – చలం (పు. 34); ప్రతీఒకడూ శివుడు నేడు, కటికరాత్రి: కనులనిదుర – అనిసెట్టి సుబ్బారావు (పు. 35); వ్యత్యాసాలు, చోద్యమిదు – కుందుర్తి ఆంజనేయులు (పు. 37); నిష్క్రమణం – చెల్లంకొండ రామదాసు (పు. 40) మీటలపాట, తెలుగు సుబ్బోత్పత్తిక్, ఆవనీ – ఱుద్ర (పు. 43); మూడుగేయాలు – అబ్బూరి పద్మరాజేశ్వరరావు (పు. 46); దక్కవలసింది – వాచారుడు (పు. 49); కాశీం మేల్కొన్న ఏషియా (పు. 51); అప్పుడు తెలిసింది–ఏల్చూరి సుబ్రహ్మణ్యం (పు. 54); ఆర్తగీతము, ప్రార్థన, యీరాత్రి–బాలగంగాధర తిలక్ (పు. 55); అమృతనర్తకి, తేజః – సోమసుందర్ (పు. 60) వేడినీళ్ళు, శుభకామన – నార్ల చిరంజీవి (పు. 62); రావణనయం, అచుంబితం – దాశరథి (పు. 65); ప్రళయసముద్రం – గంగినేని (పు. 66), మేలుకొన్నవాడు – బైరాగి (పు. 68); కాలం పిలుస్తున్నది, విషపానం–సి. నారాయణరెడ్డి (పు. 70); యుగోగ్ర మురళి, వాయు-లీనం–రమణారెడ్డి (పు. 74); శిశిధనువు, నగరంలో రాత్రి – రెంటాల గోపాలకృష్ణ (పు. 79); చైతన్యం – రాంషా (పు. 85); రెండుపైపులు – వాసుదాసి (పు. 85); లేకుంటేమి, పోతేపడి – [illegible]

కాళోజీ నారాయణరావు (పు. 86); నవ మధుశాల, కలలబ్రతుకు - నారపరెడ్డి (పు. 87); చెట్లుకూలుతున్నదృశ్యం, కొత్తసంవత్సరం-అజంతా (పు. 90) అనంత స్వప్నం - శశాంక (పు. 94); చంద్రహాసం - రాంభట్ల కృష్ణమూర్తి (పు. 96); విశ్వానికి తాత్వికుడు, ఆయన - కరుణశ్రీ (పు. 96) వెలిచలున రాసమాధి - కొమర్రాజు వినాయకరావు (పు. 97); నేత, విహసించినవిధి - నాయని కృష్ణకుమారి (పు. 98); చిచ్చులపిడుగు - కారుమంచి వెంకటేశ్వరరావు (పు. 102); వివేచన, అంతర్లాపి - యస్వీ జోగారావు (పు 103) బుుతు సిభ్రమం, భక్తిరసం - గజ్జల మల్లారెడ్డి (పు. 104); గేయం-కవిరాజమూర్తి (పు. 108), చంద్రమండలంలో కవి, ఉద్విగ్నుడు-దుర్గానంద్ (పు. 110); నా పాటలు, తొణకిన స్వప్నం - చేకూరి రామారావు (పు. 112) అభినా-మాదిరాజు రంగారావు (పు. 114); చీకటిలోనూ వెన్నెలలోనూ - గోపాల చక్రవర్తి (పు. 119); నిజాభిలాష - జె బాపురెడ్డి (పు. 120); ఆమని తలపులు-రావెళ్ళ వెంకట్రామారావు (పు. 121): మధురగానమెలా-స్వర్ణరాజ హనుమంతరావు (పు. 122); కటుస్వరాలు-సొదుం గోవిందరెడ్డి (పు. 123); ఏమిటి నా పాపం? సొదుం రామమోహన్ (పు. 125); స్మశానం చివుర్రిస్తు న్నది-రమణశ్రీ (పు. 126); మసక వెరలు-శ్రీకాంత్ (పు.128); శోకగీతిక సొదుం జయరాం (పు. 128); తొలకరి పిలుపు-మురారి (పు.129) శ్యామసీత మోహనప్రసాద్ (పు 130); జీవగానం-ఉదయభాను (పు. 133); నిషేధం-'సాకి' (పు. 137): నెల బాలుడు - సానికొమ్మ కృష్ణారెడ్డి (పు. 138); మందారం మొగ్గ తొడిగింది-రంగబాబు (పు. 140); గడ్డిపూలు - కమ్మిశెట్టి వెంకటేశ్వరావు (పు. 141) గురజాడ-సి. నారాయణరెడ్డి.

కృతజ్ఞత

★

ముఖచిత్రం గీసియిచ్చిన శ్రీ యన్. మునుస్వామిగారికి. అచ్చువేసియిచ్చిన స్వతంత్ర అర్ట్ ప్రింటర్సు. విజయవాడ. యజమానులకు; సకాలంలో అచ్చు వేసిన నేషనల్ ప్రింటర్సు (గూడూరు) కు; తే 5-6-1962 దిన కావలి కళాశాల ఓపెన్ ఏర్ థియేటరులో గ్రంథావిష్కరణ చేసిన శ్రీ సుందర సత్యనారాయణ: అ సందర్భంలో సభలో పాల్గొన్న "గౌతమీకోకిల" శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి: సి. యస్. ఆర్. శర్మ కాలేజి (ఒంగోలు) ప్రధానాంధ్రోపన్యాసకులు శ్రీ యం. వి. యస్ శర్మగార్లకు.

ఈ గ్రంథ ప్రచురణం సాధ్యంచేసిన కావలి పదాన్యులకు: గ్రంథం కూర్చి యిచ్చిన శ్రీ కె. వి. రమణారెడ్డిగారికి.

'సాధనసమితి' కృతజ్ఞతలో వందనాలు చేస్తున్నది.

i

'అడుగుజాడ గురజాడది'

కెవ్‌మి ఇంట్రడ్యూస్.....

★

గురు: తమకు పరిచయం చెయ్యనిస్తారా ఈ కవుల్ని? వీళ్ళలో బహుమంది తాలూకు నైనం ఇంత క్రితమే తమకు తెలిసివుండక తప్పదనుకోండి. అయినా పాతవాళ్ళు కొత్తరూపుతోనూ, కొత్తవాళ్ళు పరేసరి సరికొత్త రూపుతోనూ కనిపిస్తారుగదా, మరి పరిచయం చెయ్యక తప్పేదేముంది?

తమకు పరిచయం చెయ్యమంటారా- తెలుగువాళ్ళ ఈ చిచ్చుకళ్ళనీ పాము నవ్వుల్నీ సంక్షుభహృదయాల్నీ ఉదాత్త కంఠస్వరాల్నీ? పాతనీ కొత్తనీ కలగలిపి, ఆనందాన్నీ విషాదాన్నీ కూడగట్టి, అమృతాన్నీ కాలకూటాన్నీ కలబోసి, వచనాన్నీ గేయాన్నీ ఒక కాడికిగట్టి, స్త్రీత్వాన్నీ పౌరుషాన్నీ ముడిలో బిగించి, కళనూ జీవితాన్నీ చేరబిలుచుకొన్న ఈ కలగుమ్మటపు కాక్‌టెయిలును మీ కందిస్తున్నాము— పుచ్చుకొంటారా?

ఈ కవులలో కొందరు కొండ కొమ్మనెక్కి, మరికొందరు ఎగబాకుతూ, మరింకా కొందరు ఎక్కబూనుకొంటూ ఉన్నారు. కాబట్టి ఈ కావ్యాలలో సమంగా ప్రతిన కనిపిస్తుందా? వివిధ స్వరాలలో సాగే ఈ సంగీతం ఒక ఆర్కెస్ట్రా వంటిదే **వి.** ఏకైక వాద్యాన్ని ఆశ్రయించిందికాదు. ఎవరి సాధన వాళ్ళదే కాబట్టి ఎవ. వాళ్ళదే. సిద్ధులు స్వల్ప సంఖ్యాకులు కాగా, సాధకులు అధిక సంఖ్యాకులు. ధ్రువరిప్పుడు జీవిస్తూలేరు. మరి కొందరు ముఖ్యంగా గతంలోనే కవులుగా జీవించిరి వాసనలతో వర్తమానకాలాన్ని భ్రమింపజేస్తున్నారు. ఎక్కువమంది వయస్సు ళ్ళినా, మది ముదరని 'నిత్య పచ్చ చేల్లు!' పాండిత్యం ఎందరి తలలమీదనో బరువు కాలేదు. మచ్చుకు మాత్రమే గీర్వాణం కనిపిస్తుందేమో! హూణం అనేకుల భావనా క్పపాణాలు పదునుబెట్టే శాణం అయింది చాల కొద్దిమందిలో పరాసుగూడా పరాచి కాలాణుతూ కనిపిస్తుంది. 20-వ శతాబ్ది కొసముట్టేలో పుగాకి కనుమూయక తప్పని వాళ్ళ కొందరైతే, 21-వ శతాబ్దినిగూడా చూడగలవాళ్ళు కొందరున్నారు. అంతే కాదు. 20 వ శతాబ్దిలో తనువు నిలిపి 21-వ శతాబ్దికి మనసుల్ని చాపేవాళ్ళూ ఉన్నారు. స్థితిని ఈసడిస్తూ పుగోగతిని మంత్రోపాసన చేస్తున్నారు. మహా పర్వతాలూ అగ్నిపాతాళాలు, పూర్ణిమ అమావాస్య, నిత్య వసంతము నిత్య శిశిరము, తెల్లటి తెలుపు నల్లటి నలుపు. ఎదురెదురుగా ఎడా.పెడాగా నిలుచుని పోటీపడు

తున్న సాంఘిక వ్యవస్థ పునాదిగా, ఎక్కువమంది భావసాధారణ బద్ధంగా నిరిపే నిస్తేజాలౌతున్నాయి. ఎవరో కొందరు మాత్రమే మున్ను తిన్నెలనూ ఎసాబు వెలుతురునూ, హేమంతాన్ని, గోపను వన్నెనుగూడా, దర్శించ గలుగుతున్నారు. అంతే, బుద్ధి పరిణతి ఒకరిలో వున్నట్లు ఒకరిలో లేదు. కొందరిలో అది ఇంకా భ్రూణ దశలోనే ఉండవచ్చు. త్వరలో శిశువుగా బయల్పడగలదు. జడప్రాయమైన బుద్ధి కంటే, నిలిచిపోయిన ఆలోచనకంటే, తృప్తిపడిన అనుభూతికంటే, చలనం చైతన్యం గమనం స్పందనం గలిగిన బుద్ధి ఎంతో మేలు.

వద్దన్నా విడలేదు. కాదన్నా లాభంలేదు. తెలుగు సాహిత్య వ్యవసాయంలో ఘరానా జమీందార్లను పద్యాల పాలేళ్ళను వదిలిచూస్తే, ఒకటీ, అరా పాతిక ఎకరాల చొప్పున నష్టించిగూడా కష్టించి సేద్యంచేసే గట్టిరైతులే ఎక్కువమంది కనిపిస్తున్నారు. వాళ్ళు పండించేది దీర్ఘకాలపు పంట కాదంటున్నారు మనలో దీర్ఘసూత్రులు కొందరు. అయితేనేం, ఇది అక్కరకువచ్చే పంట మాత్రమేగాక, అక్కర గడిపే పంటకూడా.

ఈ వాస్తవాన్ని గుర్తించేట్లయితే ఒక మనవి. పద్యం హృద్యమయ్యేకాలం నిన్నటిదాకా, ముఖంతోనో హృదయంతో సంస్కృతపద సమాస బంధాలతో వ్యాకరణ పరిజ్ఞానాలతో వేటినో ఆగ సేలమీద నూకలు నిలుపుకోగలుగుతున్నది. పద్యాన్ని ఆగౌరవించడంకాదు గాని, శ్రీ కుందుర్తి ఆంజనేయులు రాసినట్లు,

"నీ ఋణబద్ధుణ్ణి, నన్నయాదులచేత తీర్చి దిద్దబడిన పద్యం మాకు తల్లి. దానిని కించపరచాలనే ఉద్దేశం లేదు—పద్యరచయిత లొకవేళ గేయాన్ని తూలనాడినా—ఒక వేళ ఎందుకు? తూలనాడటం తథ్యం— మేము పద్యాన్ని ఏమనేదిలేదు. కాని తనుగు కవిత్వానికి పద్యమే, వృత్తమే తుది స్వరూపమని మాత్రం అంగీకరించం."

(యుగ్ యుగ్; పాదకులాల్ పని నివ్వెఱ

రాగయుక్తమై పాడే అవకాశంవుంది కాబట్టి వందలేళ్ళ ఫర్యంతం పిని బడే పీనులు దానికే 'ట్యూన్' అయి వున్నాయి కాబట్టి, పద్యం ఇంకా బట్టకట్టి కలుగుతున్నది. అంచుచేత నే సామాన్యులు ఇప్పటికీ గేయాన్ని సమాదరించలేకున్నారు. గేయమైనా అలా కొంత గుర్తింపు పొందగలిగిందేమోగాని, వచన గేయం ఇంకా వెలివడి వుంది. కాన్య స్వరూపంలో వచ్చిన వస్తువున్న ఈ మార్పులను ఆద్దమెత్తి పట్టాలని సంకల్పించాము. కనుకనే ఈ సంకలనంలో పద్యం మంచుకై నాలేదు. గేయం, మాత్రాచ్ఛందో రూపంలోనూ, వర్ణచ్ఛంద రూపంలోనూ, వచనగంధ రూపంలోనూ సర్వత్రా దర్శనమిస్తుంది.

ఏనాడు గరిజాడ అప్పారావు కొత్త ఛందస్సును నిర్మించుకొని, కన్యాశుల్కాన్ని అపూర్వంగా సృష్టించి కావించుకొని, కావ్యవస్తువుతో లేచినవాడి గురించి అంటారో, ఆనాడే తెప్పనిసరిగా వ్యావహారికం, వచన ప్రాబల్యం, కావ్య స్థాయిలోకి చొరబడి వచ్చాయి. మరి, గేయానికి పద్యంలోనే గేయగుణానికి అతిశయప్రాముఖ్యాన్ని ఇచ్చిన భావకవిత్వం అంతర్ముఖత్వాలలో, దానికి 'రియాక్షను'గా, ముక్తచ్ఛందోగతులు వెలువడ్డాయి. శిష్టా ఉమామహేశ్వరరావు, శ్రీరంగం నారాయణబాబు, శ్రీరంగం శ్రీనివాసరావు, పాలగుమ్మి పద్మరాజు వంటి కవులు – ప్రతిభావంతులు–కొత్తదారులు వేశారు. పద్యాల నడుములు విరుగదంతానని పఠాభి ప్రతిజ్ఞ చేసి, దాన్ని నిలబెట్టుకున్నాడు. ఛందస్సనేది అనివార్యమని ఈనాడు శ్రీశ్రీ అనవచ్చునేమోగాని, ఆతొలి తిరగరింపు ముట్టడిలో, పద్యాన్ని గద్యానికిచ్చి పెళ్ళిచేద్దామని సంకల్పించాడు. ఛందస్సుల అశ్వ హృదయం అంతు చిక్కించుకొని, భుజంగ ప్రయాతం, తోటకం వంటి వృత్తాలనేగాక, పేరు పెట్టనివిధంగా కొత్త ఛందో ప్రయోగాలనుచేసి, అవి ప్రముఖంగా కనిపించనంతటి శబ్ద కండరాలను ఆ అస్థిపంజరాలపై నిలపాడు శ్రీశ్రీ. 'కవితా ఓ కవితా!', 'కొంపెల్ల జనార్దనరావుకు' వంటి రచనలను మట్టుకు ముక్తచ్ఛందస్సులో నడిపాడు. శ్రీశ్రీలో చిలకేటుగా మాత్రమే కనిపించే ఈ ముక్తచ్ఛందో ప్రయోగాలకు స్ఫూర్తినీ మూర్తినీ కల్పించింది ముఖ్యంగా బాలగంగాధరతిలక్, కుందుర్తి అంజనేయులుగార్లు. ఆ తర్వాత మరికొన్ని మాస్కులు. వాటిద్వారా కవిత్వంగా వాళ్ళకు చిక్కిన అపూర్వ ప్రాసలుకూడా వాళ్ళే వొలగిపోతూ వాళ్ళు ఎన్నో చిలుకలను చూపి పాఠకుని ఆకట్టుకొన్న కుందుర్తివి కొన్ని, మిగిలిన వాళ్ళు అంతో ఇంతో వాళ్ళగారాగారణతోనో ఆకర్షింపజూస్తున్నారు. అంపశయ్యనవీన్ లాంటి యువకులు కావ్యోపన్యాసమని ఈరచయిత, ఎన్నో సంవత్సరాలు ఇది వచనంవల నడిచే కావ్యమే. చదువుకొన్నప్పుడేమోగాని, గొంతెత్తి చదివినప్పుడు విసుగూ చేపూ, దీనిని వచనంనుండి వేరుచేస్తాయి. పదాల శబ్దసామ్యాలు ఆద్యంతాలలోగాక, చరణ శరీరంలోనే లయ ఇమిడుతుంది. పంక్తులు లేగి తునిగిపోక, విస్తరించుకొంటాయి. కాబట్టి మాత్రాచ్ఛందస్సులను ఒక వర్గంగా, వీటిని ప్రత్యేకవర్గంగా, వచనగతి గేయాలను మూడవవర్గంగా ఎన్నవలసిన అవసరం ఇప్పుడు మనకు చాలావుంది. 'ఫిడేలు రాగాల డజను' కు రాసిన ముందుమాటలో శ్రీశ్రీ అన్నాడు: "కవి హృదయంలోని రాగాలాపన ఎట్టి తీగలుసాగితే అట్టి సంగీతానికి ఆకారం నిర్ణయించాలి." ఆయనరాసిన "మహాకవి ఆశ్చర్యం" అన్న వచన రచనలో ఒక పేరా మాడండి "....ఛందస్సు (గాయత్రిసాక్షిగా చెబుతున్నాను.) ఎటుతిరిగితే అటు ఒగ్గగలదు. విధానంలోనే వికారం. మాత్రలు లెంగడం, నాడు చేయకండు. ఆక్షరగణవళి. ఉంకెలు మనకుండవళ్ళు. అడుగనకూడా ప్రాసలు పడతాయి. పద్యాలు పాడి బద్దలవుతోంది. బాబాం... కానీ..."

ఇంతకోకసారి కుందుర్తి అంజనేయులుగారి అభిప్రాయాన్ని ఉటంకిస్తున్నాను:

"ఈ యుగంలో తెలుగు కవుల మనస్సులకు తగుల్తున్న మేలైన స్ఫూర్తి గూఢాలలో వచనగేయం ఒకటి అని నా అభిప్రాయం. దాని మంచిచెడ్డల నిర్ణయం కేవలం పండితులకే వదలటానికి వీల్లేదు. ఎందుకంటే వారెప్పుడూ చిత్తానికొక వేపే చూస్తారు. పూర్తిగా ప్రజలకు వదలివేయటానికూడా అవకాశంలేదు. ఎందుకంటే వారిమాపులో తగినంత నిశితత్వంఉండదు అందుచేత ఏదైనా మధ్యే మార్గమే శరణ్యం". (యుగయుగే, పాఠకుల్తో పదినిమిషాలు)

శ్రీ శ్రీ అనేపేరిటి నడిచే అగ్నిపర్వతం, పలికే తుపానుగానూ, ఘంటా కంఠంతో గర్జానాదంతో ప్రవేశించి, పద్యమనే ప్రకృతి మెడవంచి గద్యం పురుషుడిచేత శాసికట్టించాడు. అంతఃపురం ఘంటాపథమైపోయింది. పూమ్మకర్ర విరిగిపోగా ఆ ముక్కలు పైకొండ్రలకు ప్రాతమిచ్చాయి. శృంగార సాగరంలో అంగార వీచి లేచింది. పాఠాంతరానికి మూగతనం వదిలింది. రాజులూ రమణులేగాక, పైతులూ బైతులూ పొలాలూ దేవాలయాలుకూడా కనిపించడం తగ్గి, పొగగొట్టాలూ పోరాటాలూ గుడిసేటి కొంపలూ, హక్కుల గడబిడలూ, నవీన కావ్యరంగస్థలానికి భక్తిఅయ్యాయి. జీవితంలో రా మొదలైన పెనుమార్పు కడతాకిని కవిత్వానికతగిలి కవి గుండె రగిలేసరికి కొన్ని దశాబ్దాల జాప్తైంది. ఆ నగిఁది ఎంతా రాజుకొంటూనే ఉందనేందుకు ఈ సంకలనమే సాక్ష్యం.

అక్షరాలలోమాత్రమే సామాన్యుడు మాన్యుడైన ఎన్నికల ప్రజాతంత్ర సాంఘిక వ్యవస్థలోనుండి, అక్షరాలా మాన్యుడుకావలసిన యథార్థ ప్రజాతంత్ర వ్యవస్థ ఇంకా పరిణామ దశావస్థలోనేవుంది! సమాజగర్భస్థభ్రూణం శిశురూపం ధరించవలసివుంది. వీధిలో, శాసనసభలో, పత్రికలో, నినాదంలో, కవిత్వంలో, ఈ ప్రసవవేదనలు ధ్వనిస్తున్నాయి. మరి, లోకం ఆక్రోశం వినిపించడమంటే ఎట్లాగ? అకవి కవిత్వమనుకుంటే ఎట్లాగ? కంఠాశ కవిత్వమంటే ఎట్లాగ? కావ్య స్వరూపంలో వచ్చినట్లే కావ్య వస్తువులోకూడా తొలిమార్పు వచ్చి ఇప్పటి దాని పాతికేళ్ళు కావస్తోంది. ఆ మార్పు అప్పటిరూపంలో ఇప్పుడూలేదు. శ్రీశ్రీకి సూచనలో స్థూలరేఖాచిత్రంగానే దర్శనమిచ్చిన భావి పరిణామరూపం, నేటి సూక్ష్మాంశాసహితచిత్రంగా, మరింత దాపుగా, మరింత సమగ్రంగా కనిపిస్తూవుంది. ఒక కృష్ణపక్షి వినువీధిలోనుండి భూమి దిక్కుల స్వరూపాన్నిమాత్రమే చూడగలిగినట్లు, శ్రీశ్రీ మానవసమస్యల పార్శ్వనికి ఎలిమెంటరీ) రూపాలను మాత్రమే, ప్రాక్పౌరాణిక (ఎలిమెంటల్) నిర్ణరాన్వంతో గానంచేశాడు. అతర్వాతి కవులు ఇంకా కిందికి దిగివచ్చారు. ఇంకా ఎక్కువ చూశారు. ఇంకా లోతుగా సూక్ష్మంగా పరిశీలించారు. సమస్యల ఉపరి (సెకండరీ) రూపాలనుకూడా చూసి, మానవ మనోనుభూతులను చిత్రకోటి పదతులలో గానంచేశారు. అంటే, శ్రీశ్రీ ముద్ర ఎంత గాఢమైనప్పటికీ అది ఎన్నడోపోపిడిపోయింది. శ్రీశ్రీని మించి, తెలుగు కవిత్వోత్కర్షం మును సాగివచ్చింది. నిజానికి శ్రీశ్రీయుగమేది అనే ప్రశ్నకూడా వెలువడుతున్నది. రాంపాగారు అంటున్నారు,

"విమర్శకులు చాలామంది శ్రీ శ్రీ ని ఈ యుగానికి తెస్తారు. శ్రీ శ్రీ ఇంతకు ముందుతరంవాడే" (గోపసి, స్వీకృత సందేశం.)

ఇది వాదగ్రస్తమైన అంశం కావచ్చునేమోగాని, శ్రీ శ్రీ ని యుగసంధిగా భావించవచ్చు. పోనీ, ఈతరంలోనైనా శ్రీ శ్రీ స్థానం, మనిషి అరచేతికి బొటనవ్రేలువంటిదని అనుకోవచ్చు. – "ఏకలవ్యుని అంగుష్ఠం వంటివాడు", అని మునుపు అన్నాను. అంగుష్ఠమే పాణి సమస్తమూకాదు. అంగుళులు మిగతవి కావాలి.

... ఈ కవిలో శ్రీశ్రీ ముద్ర గాఢంగా కనిపించుచున్నది. ఆకవికింకా తనదని చెప్పుకోదగిన సొంత గొంతుక ఏర్పడలేదు. శ్రీశ్రీ తో సమ ప్రతిభావ్యుత్పన్నులైన కవులు ఆతర్వాత ఎందరోలేరు.

ఈ అక్షింతలతో తలలు బద్దలయ్యాయంటే, ఇవి అక్షింతలా వడగళ్ళా? ఈ ఆశీర్వచనాలతో కవులు ఎక్కిరాలేక పోతున్నారంటే, ఇవి ఆశీస్సులా శాపాలా? యూనివర్శిటీల తెలుగు ప్రొఫెసర్ల లగాయతు తెలుగు దినపత్రికల గ్రంథ సమీక్షకులవరకు (అరవై, ఇరవై, పదీ ఒకటిగా సంవత్సరాల దామాషా లెఖను సాహిత్య అభివృద్ధిని కొలిచేవాళ్ళకు గతి లేదనుకోండి; మత్తైనా వుండాలిగా?) ఈ చిటపటాలు పేలుస్తున్నారు.

హైమ్స్ లిటరరీ సప్లి మెంటు సూచించిన విమర్శాపద్ధతి చూడండి, ఎంత ఉదాత్తమైనదో?

After all, a book which takes a day to read may take a year to write; his (writer's-KVR) agony is longer than ours (reviewers – KVR) though it may some times be less sharp.

ఆయితేనేం? ఒక్క కలం గీటుతో కావ్యాన్ని ప్రసిద్ధికో, గురంతానికో పంపగల విమర్శక, సమీక్షక, చారిత్రిక మహామహోపాధ్యాయులు మనకు కరువుకుతోడుగా ఉన్నారని ఇంగ్లీషువాళ్ళకు తెలీదుపాపం!

ఉభ్యుదయ కవిత్వం శ్రీశ్రీ తో ఆగిపోలేదు. ఆంధ్రసాహిత్య సామ్రాజ్యంలో దానికి సామంతరాజ్యం హోదాను కల్పించిందీ దానికి నవీన దృక్పథమిచ్చిందీ శ్రీశ్రీయే. విధ్వంసానికీ, నైరాశ్యానికీ, నిరసనకూ మనస్సు లర్పించుకొని శిష్లా, నారాయణబాబు ప్రభృతులు వుండగా, మరో సంప్రదాయ సృష్టికీ, ఆశామయదృష్టికీ చారిత్రిక చింతనకూ శ్రీశ్రీ మనస్సు నర్పించాడు. ఇదే శ్రీశ్రీ విశిష్టత. శ్రీశ్రీ ఘనుడు కాబట్టి తదితరులూ తదనంతర కవులూ అల్పులు తర్కంలోనే కాగలరు. ఏం, రాజు

గారి పెద్దభార్య పతివ్రతకాగా, రెండవభార్య ఎలాంటిదైనట్టు? త్రివిక్రమత్వానికీ వామనత్వానికీ మధ్య సాధారణ మానవదేహయష్టి, నష్టి అవుతుందా? శ్రీశ్రీ ఈ కవుల పాలిటికి విధాతకాడు, జ్యేష్ఠభ్రాతమాత్రమే. శ్రీశ్రీ మీద పితూరీకాడిది. స్వతంత్రమైన మనికికొరకూ మన్ననకొరకూ, ఒక గొప్ప ప్రభావంనుండి విడివడజూచే హర్షణీయ ప్రయత్నంగా ఎంచాలి. శ్రీశ్రీ అసంతరకవులు శ్రీశ్రీ అంత గొప్పవారు కానంత మాత్రాన, చాలా అల్పులుగా కనిపించడం చూచేవారి దృష్టి లోపము. రాంపాగా రన్నట్లు, విడివిడిగా చూస్తే ఎవరికి వారు ప్రజ్ఞావంతులుగా కనిపించే ఈ కవులు ఏదో ఒక పద్ధతిలోనే దత్తులు; వారిందరినీ కలిపినప్పుడే ఒక మహాకవి - సర్వతోముఖ దక్షత గలిగినవాడు - తయారౌతాడు. కాబట్టి శ్రీశ్రీ మహాకవి కాగా, ఈ కవులు కవులు మాత్రమే.

శ్రీశ్రీ రాసిననాటికీ ఈనాటికీ సాంఘికంగా లోకచిత్రం స్థూలరేఖలు మార్పు చెందలేదు, గుణం మార్పుచెందలేదు. రాజకీయ స్వాతంత్ర్యం ఆర్థిక అన్యాయాలను ఇంకా ప్రక్షాళన చెయ్యలేదు. అసంతృప్తి రావణాసురుడి కాష్ఠంవలె రాజుతూనేవుంది. దారిద్ర్యం, అవిద్య, నైతికనైచ్యం, రాజకీయపక్షాల రచ్చలూ రావిష్కా, ఏకపక్షోక్షిత మైన రాజకీయాధికార దుష్పరిణామాలు - ఇవన్నీ ఇంకా కొలువుదీరే ఉన్నాయి. కాబట్టి శ్రీశ్రీ నేటికవికీ, ఇతివృత్తంలో ఎక్కువ మార్పులేదు. రెండో ప్రపంచ యుద్ధం, సోవియట్ వీరోచిత ప్రతిఘటన, అణువు బాంబుల గత్తర, స్వాతంత్ర్యం, కాశ్మీరు హైదరాబాదుల హైరానా, తెలంగాణా గైతుల పోట్లాట, మలబారు స్పెషల్ పోలీసుల తూటా - కటకటాల రాజ్యం, ప్రణాళికాయుత ఆర్థిక జీవనగతిలోని ఒడుదుడుకులు, గోవా గొడవ - ఇలాంటి దేశీయ, అంతర్దేశీయ విషయాలన్నీ కవులను రాపాడించి పాడిస్తూనేవున్నాయి. శ్రీశ్రీ కొడిగట్టిన దీపమని చాలమంది పొరబడుతున్నారు. మహాప్రస్థానం గీతాలను సెకండ్‌షో వేయమంటున్నారు. ఇది అసాధ్యమేగాక అవాంఛనీయంకూడా. శ్రీశ్రీ ఆరిపోలేదనేందుకు ప్రబల నిదర్శనాలుగా 1955 తర్వాత ప్రకటించిన ప్రాసక్రీడలు, అప్పుడప్పుడుగా వెలువడుతున్న ఉత్తమఖండికలే సాక్ష్యం. వ్యంగ్య వైభవంతోనో తాత్విక స్తిమితంతోనో అతని రచనలు యావన్మందినీ శిరోధార్యాలవుతున్నాయి. శ్రీశ్రీ నిలిచిపోకున్నా నడక తగ్గించినా, మిగతి కవులు కుంటిగానైనా నడుస్తూనే వున్నారు. వీళ్ళలో ఎందరో గురుముఖతః ఆంధ్రాన్ని 'సలక్షణంగా' నేర్చుకోలేదు. అందరూ లేక అధికులు, పుస్తకాలకూ స్వయం పఠనకూ ఏకలవ్యశిష్యులే. అంచేత పాండిత్యం అస్ఖలిత్యం శుద్ధత్వం మడిత్వం వీళ్ళకు అబ్బలేదు. అంతమాత్రాన ఈ శ్రీశ్రీ-అనంతర కవులను ఒక్క కట్టగట్టి, నిర్లక్ష్యం బంగాళాఖాతంలో తోయడం న్యాయంకాదు. ఒక తరం కవిత్వాన్నంతటినీ చరిత్ర పలకమీదినుంచి తుడిపివేసేందుకు ఎవ్వడికీ హక్కులేదు, అధికారమూలేదు, 'నయాగరా', 'తెలంగాణా', 'ఉదయిని' 'వజ్రాయుధం,' 'అగ్నివీణ,' 'భువనఘోష,' 'అంగారవల్లరి', 'మేలొక్కన్న ఆకాశం'వంటి నవ్యకావ్యాల ప్రాణాలను తన చేతుల్లోపెట్టుకోగలిగిన యమధర్మరాజెవడు?

కవి హృదయం ఈనాడు విన్నటిలాలేదు. ఉండాలనడం సబబుకాదు. మడి గట్టుకొని మతధర్మాలు పారాయణంచేయడంలేదు. పిట్టగోడవద్ద చేరి ప్రణయాహ్వానాలు పంపడంలేదు. కొండనో నదినో, పాడుబడిన గుడినో పోగుబడిన పాటిమట్టినో ప్రశంసించేవాళ్ళు (అదీ పద్యాలలో), రెడ్డిరాజులనూ ముసునూరి నాయకులనూ ప్రస్తుతిస్తూ కావ్యాలకు కావ్యాలే రాసేవాళ్ళు ఇప్పటికీ అక్కడక్కడ వున్నారు. ముందూవుంటారు. ఉండవచ్చుకూడాను. పాతవాసనలు అంతసులవుగా వదిలిపెట్టవు. అయితే ఈ తరంలోని కవుల ముఖ్య లక్షణాలు ఇవికావు. ఆత్మాశ్రయ కవిత్వ విజృంభణ కాలంలో, కాల్పనిక మనఃప్రవృత్తి కారణంగా, సమాజానికీ కవికీ వైమనస్యం ఏర్పడి, శ్రీమదాంజనేయస్వాములవారుకూడా దాటజాలనంతటి అఖాతంగా రూపొందింది. ఆవైమనస్యాన్ని తొలగించి, మళ్ళీ సమాజ హృదయంలో కవిని నిలిపి, పొందికనూ ఒద్దికనూ చేకూర్చిన అభ్యుదయ రచనోద్యమం ఇంకా కొసముట్టలేదు. సంస్థారూపం లేకపోవచ్చు, పత్రికా ఆగిపోవచ్చు; కానీ ఆ ఉద్యమ ప్రభావం అదృశ్యంగా, (అవ్యవస్థితంగానైతేకావచ్చు) సాగుతూనేవుంది. ఇది అభ్యుదయ రచనోద్యమ ప్రభావమనేందుకంటె, కాలికమైన సాంఘిక రాజకీయోద్యమాల ప్రభావమనవచ్చు. సమాజంలో ఒక భాగానికీ మరొక భాగానికీ మధ్య ఆర్థిక, రాజకీయ, సాంఘిక విషయాలలో సాగుతున్న స్పర్ధ, రాజ్యంద్వారా అర్థాన్నీ అధికారంద్వారా అన్నాన్నీ అధిక్యాన్నీ ఆనందాన్నీ రాబట్టుకొనేందుకై జరుగుతున్న చారిత్రక కలహం, భావరూపాలైన సాహిత్యాది రంగాలలో కూడా ప్రతిబింబితమౌతున్నది.

అంతమాత్రాన్నే కవిత్వం కలుషితమై అపవిత్రమై పోదని ఆధునికుల మతం కావడమటించి, తద్వారానే సాహిత్యానికి సార్థక్యం చేకూరుతుందని ఆధునికుల విశ్వాసమైఉంది. కావ్యరూప విషయంలో ఎట్లాగో, కావ్యవస్తు విషయంలోకూడా నేటి కవులు కంగుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావులకు రుణపడివున్నారు. సాహిత్యం ఒక ఆయుధంగా, ఒక సాధనోపకరణంగా, ప్రజల పురోమార్గాన్ని వెలిగించే కరదీపికగా పరిగణనకు వచ్చింది. కళకోసమే కళ అనే నినాదం భారతీయ కావ్య సంప్రదాయానికే తెలియనిదని దువ్వూరి రామిరెడ్డివంటి ఆధునికులు వాదించివున్నారు కాబట్టి మళ్ళీ దానిని తిరగదోడను. ఆధునికులలో కూడా అబ్బూరి వరద రాజేశ్వరరావు వంటి వాళ్ళను ఆస్కారువైల్డువంటి శుద్ధ కళావాది భ్రమింపజేశాడని చెప్పక తప్పదు! సౌందర్యదృష్టి వేర ఇంద్రియ వ్యాపారాలను విశృంఖలంచేసే 'శాటనిస్టు' ధోరణులకు ఈ శుద్ధకళావాదం ఆస్కార మివ్వకుంటే పదివేలు. ఈ నాటి కవులలో ఎక్కువమందికి నైతిక బాధ్యతలను గుర్తించేంత వివేకంవుంది. మంచి చెడుల విషయంలో నిష్పాక్షికత్వం పేరిటి ఔదాసీన్యం లేదు. తన వ్యక్తివైశిష్ట్యాన్ని నిలబెట్టుకొంటూ కాపాడుకొంటూనే, సంఘానికి కట్టుబడి వున్నాడు. అందుచేతనే నేటి కవులకు సాంఘిక సమస్యల అవగాహనమూ పరిష్కారాభిలాషమూ మునుపటికంటె ఎక్కువయ్యాయి. నవీన కవి వాక్కు రుక్కు అవుతున్నది. అంటే, అది రుషిత్వంవల్లకాదుగాని, ఆ వాక్కు జనవాణి కావడంవల్లనే. ఒక్కొకసారి సంఘంనాడి అందక

పోయినా, కవి హృదయం స్పందిస్తూవుంది. ఒక్కోసారి సంఘానికి జలుబు చేసీచేయక ముందే, కవి తుమ్ముతున్నాడు. ఇంతెందుకండీ, పాత పడికట్టుమాటలు వాడవలసి వస్తే, 1950-60 ల ఆంధ్ర యువకవి ముఖ్యంగా 'శ్రేయస్సు'ను - ఐహిక, భౌతిక సౌఖ్యసూచ్ఛ్రిని - కోరుతున్నాడు. 'శ్రేయస్సు' - పారలౌకికసౌఖ్యం - ఎక్కడో అణగిమణగి అతని వాణిలో వినిపించవచ్చు. యస్వీజోగారావు వంటి కవులు ఒకరిద్దరు, లేదా పదిమంది, ఉపనిషత్తులవైపు చూస్తున్నారేమో, కాని అధికతర సంఖ్యాకులు విజ్ఞానశాస్త్రాల వైపుగా ఆలోచనలు సారించివున్నారు. యంత్రాల ఘోషలే ఇప్పటి మంత్రోచ్ఛారాలు. నగరమే నేటి ఆశ్రమం. శాస్త్రమే ఆధునికమైన అస్త్రం. మళ్ళీ ఈ అంశంలో గురజాడే మేగుచుక్క. అయిన్నీ, నేటి కవి ఇప్పటి పరిస్థితులదృష్ట్యా చేర్పు మార్పులు చేసుకొంటున్నాడు. విజ్ఞానశాస్త్రమనేది, అని సెట్టి సుబ్బారావు అన్నట్లు, మంగళగీతం కాగలిగే మారణహోమంగా మారుతున్నది. కాబట్టి కవి ఈ దుష్పరిణామాన్ని కంటగించుకొంటున్నాడు. శాస్త్రాన్ని కాదు తాను ఖండించేది. దాని అపభ్రంశాన్ని. ప్లెంటిస్టుమాన్యుడే. పొలిటీషన్లవక్రోహాలపు అతని బుద్ధిని తాకట్టుపెడితే, అతనుగాక వేరే సైతాను లేదు: అంచేత, ఇప్పటి కవులలో బాగా ఆలోచింగలవాళ్ళు శాస్త్ర విజయాల నభిమానిస్తూనే, వాటి ప్రమాదాలనుగురించి హెచ్చరిస్తున్నారు. రాజకీయాలు తృణీకరించ వీలులేనంతటి నవసమాజ జీవనంలో, కవి రాజకీయ సమస్యలకు అంధుడైతే, తన కళకే సమగ్రత వుండదు. రాజకీయ కావ్యాలైనంతమాత్రాన అవి కావ్యాలు కాకుండాపోవు; కావ్యగుణం వుండాలిగాని, రాజకీయమైనా రంకుపురాణమైనా, గడ్డిపరకలే క్షణికమైనా హిమవద్గిరివలె స్థాణువైనా, కాలికమైనా సార్వకాలికమైనా, అదిమన్నింపదగిందే. రుడ్యార్డ్ కిప్లింగు రాజకీయ కావ్యాలనుగురించి విసుర్నిస్తూ, టి. యస్. ఇలియట్ వంటి మిత - జాగ్రతవాది చేసిన వ్యాఖ్యను మరచిత - ప్రమత్త విమర్శకులు తోసిపుచ్చేస్తారా?

దీనితో ముడిపడిందే మరొక అంశం. నవీన కవులకు సాధారణంగా కనిపించేది, ఉంది. గురజాడ, చిలకమర్తివంటి మనస్వుల కాలంలోనే, తెలుగువి భావన హిమాలయాలనూ హిందూమహాసముద్రాన్ని దాటి, దేశాభిమానానికి జోడీగా అంతర్జాతీయమైన దృక్పథాన్ని సంతరించుకొంది. ప్రపంచం రామరాజ్యంగా కుంచించుకొనిపోయిందే, ఒకరి కంటినలుసు మరొకరి కంటి కలకగా దేశాలు ఇగురుపారుగు ఇచ్చేయ్యాయి వర్సెయిల్స్ శాంతిసంధికర్తడు, విజయనగరం మెక్కడి? గ్లాడ్స్టన్ మరణం మెక్కడ, ఆంధ్రదేశ రాజకీయ మహాసభకడి? నానాజాతిసమితెక్కడ, పెమ్మాల రెడ్డిపాలెంలో దుగ్ధారి రామిరెడ్డెక్కడ? తన గొంతుక విదేశీయులకు వినిపిస్తుందా లేదా అనే చింతలేదు కాబట్టి. గోరాశాస్త్రిగారు అపహాస్యంచేసినా, ఆధునికాంధ్ర కవిలోకైకభావజీవనుడైతున్నాడు గర్వించవలసినదానిగురించి చమత్కారాలు విసరడం దురదృష్టకరం. కవియొక్క సానుభూతి, 'నా'నుండి 'నీ'మీదుగా 'మన'కు, 'స్వ'నుండి 'పర'కు ఎంతవిస్తరిస్తే, అంతగా అతని వ్యక్తిత్వం సమగ్రమైనట్లు. అందుచేతనే

హిరోషిమా గురించి రెంటాల వంటికవి, మలయాగురించి సోమసుందర్ వంటి కవి, కొరియా గురించి ఈ రచయిత, గ్రీస్‌గురించి కుందుర్తి, పాసిఫిక్ యుద్ధరంగం, కీన్యా పోరాటం, వర్గ రాలగురించి మరెందరో కవులు గేయాలు రాశారు. ఇక, విశ్వశాంతి అనేది పరమాశయమై ఈ కవులందరినీ కదుపుతున్నది. ఈ శాంతిని అశాంతినుంచి తొలగించి, దీని వునికీ మనికీ నిష్కంటకం నిరుపద్రవం చెయ్యాలనే, అన్ని దేశాల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలనూ ఈ కవులు అభిలషిస్తున్నారు. అయితే కొందరు మాత్రమే ఈ యుద్ధాలన్నిటికీ మూలమైన ధనస్వామ్యాన్ని బలహీనం చేసేందుకు జరుగుతున్న సాంఘిక సత్రయాగంలో గేయాల సమిధలు వేలుస్తూ, 'సహోంద్ర తక్షకాయస్వాహా' అంటున్నారు. ఒకరు లెనిన్‌ను, మరొకరు గాంధీని పొగడవచ్చు. శ్రీరాములవారినీ గోపాలకృష్ణమూర్తినీ పొగిడేందుకు, మానవులకు దైవత్వ మిచ్చేందుకూ, గాంధీని అమ్మవారుగా ఎంచి పూజచేసేందుకు, అలవాటుపడిన మనకు ఈ 'వీరసంస్తుతి' సంప్రదాయ విహితమే, అట్లాగే స్టాలిన్‌ను పొగిడిననోరే ఇప్పుడు తెగుడుతున్నా ఫర్వాలేదు.

ఇదంతే, అందరిదీ కాకున్నా, ఈ గ్రంథంలో కనిపించబోయే అనేక కవుల రూప చిత్రపటం. ఇప్పుడుచెప్పండి, వీళ్ళు-ముఖ్యంగా 'యువకవులు'గా ఇరవైఏళ్ళ నుండీ ఇప్పటివరకూ చలామణీ అవుతున్నవారితోసహా, 'శిశుకవులు' వరకు - మీకు పూరా తెలిసినవాళ్ళేనా? మీలో, పోసీ, మనలో ఎందరు, ఈ కుత్సితకాయనిందల రాళ్ళు విసర్లేదు? అపహాస్యాల దుమ్ము దోసిళ్ళతో ఎత్తి పోయ్యలేదు? విమర్శల, సమీక్షల మొట్టికాయలు వెయ్యలేదు? సీమవాడన్నట్టు. 'పుర్రచేతిపొగడ్త' (రిట్రోస్పెక్టివ్ కాంప్లిమెంట్)తో ఎక్కిరానీయలేదు? పుస్తకాలు ముద్రించే వాళ్ళను తప్పబట్టేవాళ్ళు కొందరు, పుస్తకాల పేర్లనుబట్టి గుణనిర్ణయంచేసే షరాబులు కొందరు, రాజకీయ, కుల కక్షలనుబట్టి కావ్యాల సత్రాలను తేల్చేవాళ్ళు కొందరు - ఆహా, ఏమి సుందర ముదనష్టంగా ఉందండీ విమర్శకవ్యాపారం! బోద్దలు మత్సర గ్రస్తులనే చరణంగల శ్లోకం గుర్తుకు రాక తప్పడంలేదు. బైరాగిసి బాలగంగాధర తిలక్‌నూ కుయుగంటి సీతారామ'భట్టాచార్యుల'వారూ, దుర్గానంద్‌ను 'దుర్గానంద్'ను చేసి 'జయంతి' పత్రిక పెద్దమనుషులూ, చివరకు కొనకళ్ళ వెంకటరత్నంవంటి సత్కవినికూడా సమాదరించలేని గ్రంథసమీక్షకులు. 'కొందరు పార్థక్కెక్కములు....' అనడం ఎందుకుగానీ, చాలా అన్యాయంగా ప్రవర్తించారు, ప్రవర్తిస్తున్నారు.

ఒక కొత్త రచయితను ఆదరించే వైఖరిలోనే, ఆ సాహిత్య విశిష్టత కొంత కనిపిస్తుంది. ప్రతి కొత్తవాడూ ప్రతి పాతవాడికీ పోటీదారనో. ప్రతికూనా ప్రతి ముది వర్గకంటే హీనమనో, నేటి కొమ్మలకంటె నిన్నటి చెవులే గొప్పవనో అనుకొనే మనస్తత్వం పరమహేయమైనది. దానికి ముందుచూపూ నిండుచూపూ వుండవు. ఎవరి పేరునో ప్రతిష్ఠనో ఆశ్రయించుకొని, పొగడ్తలలో కొత్త నాణ్యాలు చూపుతూ,

విమర్శ లోపించిన పైపూతల పూలమాలలు మెడపట్టసన్ని మెడల్ను వేస్తూ, ఇతరుల విశేషకాంతిలో తానూ వెలుగొందాలనే అల్ప మన స్తత్వంఇది. కాగా, ప్రసిద్ధ ఆంగ్ల సాహిత్య పత్రిక 'టైమ్సు లిటరరీ సప్లిమెంటు' ఏమిరాసిందో కాస్త చూడండి:

Each young writer is a promise. Not in the sense in which 'Promising' is a meaningless reviewers' word (or if it has a meaning means "Don't bother to buy the book, but do take it out of the library", but simply that every young writer who shows he has a talent is a promise, if the fates should let him live, of a body of work which may enrich our literature." (October 21, 1960.)

ఇంతమందిని, మరింకా అనేకులను 'పేరుపేరున' (క్షమింతురుగాక! ముసుగులో ముద్దులాట మనకు అలవాటులేదు) ఎత్తిచూపిన ఈ దుస్సాహసి ఒక సంకలనం వెలువరించే బాధ్యత తీసుకొన్నాడంటే, వేలెత్తి చూపేవాళ్ళకూ మెటికలు విరిచేవాళ్ళకూ పళ్ళు పటపటలాడించేవాళ్ళకూ కొంత పనిజెడుతున్నాడన్నమాటే. అమాటే, ఈ సంకలనానికి ఆర్థికబలం చేకూరుస్తున్న 'సాధనసమితి' (కావలి) వారికి ఈ రచయిత ధన్యవాదాలు తెలియజేశాడు. అయినా నాళ్ళు విన్లేదు. గురజాడ అప్పారావు శతజయంతి సంబరంలో ఆయన స్మృతికి ఒక సంకలన కావ్యనివాళి అర్పించవలెనని సంకల్పించారు. కావలి చిన్నపేరు. ఇయ్యా ఇప్పించంగల దాతృత్వాలు కొద్దిమంది. అయినా 'సాధన' సంకల్పం రాంబాణంవంటిది కాబట్టి, ఈ సంకలనం వెలుగుచూస్తున్నది.

ఈ సంకలనం చాలా గొప్పది. ఇంతటిది 'సభూతోనభవిష్యతి' అనే ప్రమాణాలకులేదు. నేను పెట్టుకొన్న నియమాలివి. ఒకటి, ఈవరకే ప్రసిద్ధులైనవి కాబట్టి పద్యాలువద్దు. వాటిస్థానే మూడ్రాచిన్నిందోబద్ద కావ్యాలు, ముఖ్యంగా ముక్తచ్ఛందో కావ్యాలూ వచన గేయాలూ వుండాలి. రెండోది, పిల్లలనంతవరకు సరికొత్తరచన లుండాలి. సరికొత్తవంటే గ్రంథస్థంకానిది; పత్రికస్థం అయితే ఫర్వాలేదు. గ్రంథస్థంఅయినా మిగతి సంకలనాలలో దేనిలోనూ లేనివి ఉండవచ్చు. కవులు దయతో పంపిన రచనలు సచ్చకుంటే, వాటిని తొలగించే హక్కు సంకలనకర్తకు ఉన్న విషయం గురించి కొందరితో వాదించవలసి వచ్చినా, చివరకు వాళ్ళు(విధిలేక) అనుమతించారు. వాటిస్థానే కొత్త రచనలు పంపమనగా పంపినవి వేసుకోవడం, పంపకుంటే వారి గ్రంథాలనుండి తీసుకోవడం జరిగింది. పైగా అనేకుల అనుమతిని పొందలేదు. అంగుకు తప్పమాన్నిన్న. ఇక మూడోది, పిల్లలనంతవరకు ఇతివృత్తం సంఘపరంగా ఉండడం. రాజకీయాలుగాని తత్వంగానీ, ఖండనమండనలుగాని, వినుర్వాన్యంగ్యాలుగానీ, నినాదాలూ వివాదాలూగాని, సాంఘిక ఇతివృత్తం స్వీకృతమైంది. చివరిది. 'కొత్త' కవులను పిల్లలనంతమందిని పుస్తకాని కెక్కించాలి. మూడింట ఒకపంథానా ఇవ్వగలిగామని సంతోషంగావుంది. యువకవులను ఎన్నికచేస్తున్నానంటే, వారి

అవలక్షణాలను విస్మరించకనే, గుణాలను ఆహ్వానిస్తున్నానన్నమాట. పాతగా పేరు మోతగావున్న కవుల రచనల్లోకూడా వీలైనంత కొత్తవాటినే ఎన్నుకొన్నాను. కొందరివే ఏరుకొన్నాను. కొత్త-పాతవారికి (యువ), కొత్త - కొత్తవారికీ (నవ) వీలైనంత ఎక్కువస్థానం ఇవ్వాలనుకొన్నాను. మొత్తంమీద నాలక్ష్యం, సరోజ్ తక్కువైనదని చెప్పదగిన కావ్యసంకలనంకాదు; రకరకాల తీరులకూ తెన్నులకూ నింపుగా అద్దమెత్తిపట్టగల కావ్యసంకలనమే.

ఈ విషయాలలోనేగదా, గురజాడ 'మహాకవి' (?!) అస్మదాదులకు అగ్రాహ్యులకు ఒక అక్షయభిక్ష పెట్టాడు! మణుగు నాలుకతో మొద్దుబండ పలుకులతో మధుమేహం వాపుతో న(వ)గల మోపుతో శే(శో)షతల్పాన ప(డు)రున్న ఆంధ్రకవిత్వలక్ష్మికి, నునుతేలికనూ సరసభావనా చమత్కారాన్ని నడక చకచకనూ చిరుసవ్వపూసిన విషాద గాంభీర్యాన్ని ఆయువ ఇచ్చిపోలేదామరి చచ్చికూడా? అందుకే అయువ చచ్చీ చావలేదు. దేవులపల్లి కృష్ణశాస్త్రి అన్నట్లు, 1915 లో మరణించాడన్న మాటేగాని, 1915 తర్వాతనే జీవించ ప్రారంభించాడు. వ్యావహారిక భాషకు కావ్యభాషా గౌరవం ఇప్పించడం, లౌకికదృక్పథం అవలంబించడం, లోకైక భావనకు అంకురార్పణం చెయ్యడం, సామాజిక ఇతివృత్తాలను కావ్యవస్థంచెయ్యడం, సారళ్య సౌందర్య గాంభీర్యాలను కావ్యలక్షణాలుగా నెలకొల్పడం - ఇవి చిట్టిచిలిపినులా? అందుకే శ్రీశ్రీ గారి గేయభాగంనుండి ఈ సంకలన పేరు ఎన్నికైంది.

అడుగుజాడ గురజాడది
అది భావికి బాట;
పనిలో పెద్దవాయత్నం
సరిపించే పాట.

అందుకు శ్రీశ్రీకి కృతజ్ఞత. అనుమతిఇచ్చిన కవులకు అభివాదాలు. ఇవ్వకున్నా సానుభూతితో చూడగల కవులనూ, పత్రికలనూ, 'సాధనసమితి' తరఫున క్షమాభిక్ష నర్థిస్తున్నాను.

నమస్తే!

కావలి కళాశాల, కావలి,
(నెల్లూరు జిల్లా)
10—5—1962.

కె. వి. రమణారెడ్డి,
సంకలన కర్త.





గురజాడ అప్పారావు

ముత్యాల సరములు

★

గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకొని తేవైన మాటల,
కొత్త పాతల మేలు కలయిక
కొసిమెరుంగులు జిమ్మగా.

మెచ్చనంటావీవు; నీవిక
మెచ్చకుంటే మించిపాయెను;
కొయ్యబొమ్మలె మెచ్చు కళ్ళకు
కోమలుల సొగసెక్కునా?

తూర్పు బలబల తెల్లవారెను,
కోకచుక్కయు వేగుచుక్కయు,
ఒడయుడో వేవెల్గు కొలుపుకు
నెడలి మెరసిరి మిన్నువీథిని.

వెలుగునీటను గ్రుంకె చుక్కలు
చదల చీకటి కదలబారెను;
యెక్కడనో వొక చెట్టు మాటున
కొక్కకోకిల పలుక సాగెను.

మేలుకొలుపులు కోడి కూసెను;
విరులు కన్నులువిచ్చి చూసెను;
ఉండి, ఉడిగియు, ఆకులాడగ,
కొసరెనోయన గాలి వీచెను.

పట్టణమున పదినాళ్ళులుంటిని
కార్యవశమున పోయి; యచ్చట
సంఘసంస్కరణ ప్రవీణుల
సంగతుల మెలగి.

యిల్లు జేరితి నాటి వేకువ;
జేరి, ప్రేయసి నిదుర లేపితి;
"కంటివే" నేనంటి "మింటను
కాము కాణం బమరియన్నది"

తెలిసి, దిగ్గన లేచి, ప్రేయసి
నన్ను గానక, మిన్ను గానక,
కురులు సరులును కుదురు జేయుచు
ఓర మోమిడ, బల్కితిన్.

"భూమ కేతువు కేతువనియో
మోము చందుర పిలిగి చూడకనే?"
కేతువా యది? వేల్పు లలనల
కేలి వెలితొగ కాంచుమా?

రహసుగా మిను చప్పరంబున
చొప్పు తెలియని వింత పొడమగ,
చన్న కాలపు చిన్న బుద్ధులు
పెదరి యెంచిరి కోపుగా.

అంతెకాని రవంత యైనను
చంతనేగతి కూర్చ నేర్చునె,
నలువ నేరిమి కంతు యిదియన
నింగి తొడవయి ప్రేలుచున్.

కవుల కల్పన కలిమి నెన్నో
నన్నె చిన్నెలు గాంచు వస్తువు
లంచు వెత్తి పురాణగాథలు
నమ్మజెల్లునె పండితుల్.

కన్నకానని వస్తు తత్వము
కాంచనేర్పరు లింగిలీజులు;
కల్లనొల్లరు; వారివిద్యల
కరచి సత్యము నరసిరిక్.

దూరబంధువు యిల్లెడు భూమికి,
దాదిబోవుచు చూడవచ్చెను
పెబ్బదెనుబది యేండ్లు కొకతరి
వహుల కన్నులపండువై.

లేగలు కిరవని కతల పన్నుచు
దిగులుజెందు టదేమి కార్యము?
తలపు నేనిది సంఘ సంస్కర
ణ ప్రయాణ పతాకగా.

చూడు మును మును మేటివారల
మాటలనియెడి మంత్రమహిమను
జాతిబంధములన్న గొలుసులు
జారి, సంపద లుబ్బెడుగ.

యెల్ల లోకము వొక్క యిల్లై
వర్ణభేదము లెల్ల కల్లై,
వేలనెరుగని ప్రేమబంధము
వేడుకలు కురియ,

మతములన్నియు మాసి పోవును,
జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును;
అంత స్వర్గసుఖంబులన్నవి
యవని విలసిల్లుగ.

మొన్న పట్టణమునందు పాఠ్యులు
మొట్టమొదటిది మెట్టు యిదియని,
పెట్టినాకొక విందు. జాత్యాలు
వేర్చి; విసనై తో?"

అంటి నేనిట్లంత ప్రియసఖి
యేమిపలుకక యుండి యొకతరి,
పిదప కన్నుల నీరుకార్చుచు
పలికె నీరీతిగా.

"వింటి మీపోకిళ్ళు వింటిని;
కంటి నిద్దుర కానకుంటిని;
యీ చిన్న మనసును చిన్నబుచ్చుట
యెన్ని కని యోచించితో?

తోడి కోడలు దెప్పె; పోనీ;
సాటి వారోదార్చె; పోనీ;
మాటలాడక చూచి నవ్వోడి
మగువ కేమందున్.

తోడుదొంగని అత్తగారికి
తోచెనేమో యనుచు గుందితి;
కాలగతియని మామ లెంతో
కలగ సిగ్గరినై.

చాలునహా! మీ చాకచక్యము
చదువుకిదె కాబోలు ఫలితము!
ఇంతయగునని పెద్దలెరిగిన
యింగిలీజులు చెప్పుదురా?

కోటపేటలు నేలగలరని
కోటివిద్యలు మీకు కరపిరి;
పొట్టకూటికి నేర్చు విద్యలు
పుట్టుకొట్లు కదల్చెనా?

కట్టుకున్నది యేమి కానీ;
పెట్టిపోయ్యక పోతె పోనీ,
కాంచిపెంచిన తల్లిదండ్రుల
నైన కనవలదో?

కలిసి మెసగిన యంతమాత్రనె
కలుగబోదీ యైకమత్యము;
మూలమూదిగ కన్నె నెవరైనా
మదులు కొనరాదో?"

అనుచు కోపము నాపజాలక
జీవితేశ్వరి సఖులు నాపై
వరచి చనె క్రొమ్మెరుగు చాపున
మనసు వికలముగాగ.

శూర్పు బల్లున తెల్లవారెను;
తోకచుక్క యదృశ్యమాయెను;
లోకమందలి మంచిచెడ్డలు
లోకు లెరుగుదురా?

వాయ్గపోలు సుబ్బారావు

* ఉగాది *

శూరపు వాకిట తోరణములపై
ప్రొద్దుపొడుపు పూవుల నేరవలె
పారిత పుట్టికలను పడమటికొస్తీ
క్రొత్త గంపలను ఎత్తండీ!

ఆకులు రాలే శాఖలు కూలీ
బోదెలు కదలీ మొదళ్ళు కుళ్ళీ
శూన్యములయ్యే సుందర వనములు
రక్తాంబరముల రభసించెగ.

నెత్తుట చిలికెను మొత్తని చేతులు
మంటల మాడెను పంట పొలంబులు
పొగసి పొకాలెను బుద్ధుల పోకలు
ఎది కాంక్షించియొ ఎఱుగండీ!

నాంఘిక బంధము సళ్ళి తునిగితే
జీనిత చక్రము ఛిన్నంబయితే
మానవయాత్రా మహిత మనోరథ
మే పంకములో ఇరిక్కేనో!

తరతరములుగా తడిసీ మెండీ
గెలిచీ ఓడీ క్రిందయి మీదై
జనుడార్జించిన శక్తితంత్రమున
ద్వేషగ్రంథులు విప్పండీ!

సీసైకి నిలువక భీతికి చెదరక
కత్తుల కాగక జిత్తుల కందక
జాతుల గోపల సఖ్యము క్రైంచే
విషకీలకముల వెదకండీ!

మారకరాసుల కూర్మిర గ్రహాములు
తోకచుక్కలటు లోకము నేచ్చెట
జ్యోతిశ్చక్రము సుడివడి తిరిగెను
ఇరుసు విరుగనీ కరయండీ!

పచ్చిమాంసమును పశువుల తోళ్ళను
కుట్టీ కర్రీ గడితేత్తిన నదు
నాగరికత మిపుడాగునో సాగునో
ముంచు వెనుకలను పోల్చండీ!

చిరముగ సంచిన పురుష నాయకము
తలక్రిందైతే స్త్రీశక్తి సూత్రములు
ప్రేమ కళ్ళములు పెట్టగ జాలిన
తల్లుల కొచ్చీ మళ్ళండీ!

7

దేవులపల్లి కృష్ణశాస్త్రి

శాంతి

★

జగవంతర దేశదేశ జనులారా వినరా ?

వినరా యిక వినరా ?

వంతలేదు చింతలేదు – శాంతి శాంతి శాంతి శాంతి

కాటుకములు నలిగినారు – బూటకముల కలిగినారు

వేడివేడి నెత్తురేళ్ళ – ఓడిచి యిన్నాళ్ళు మీరు

ఆసలేవి ఆంసమ్ములు – మోసికొనుచు మనినారో

కోరికలవి గుండె గుండె – తోరణాల కూర్చినారో

అహంరచిత మహంకార – మంధపరిభు నిరంకుశత

స్వార్థ నాశకారణముల – నర్థములని గ్రహియించే

ప్రజలారా వినరా

వినరా యిక వినరా యిక

ప్రజాస్వామ్య లోకమ్మున

శాంతి శాంతి శాంతి శాంతి

జగవంతర దేశదేశ జనులారా వినరా

వినరా యిక వినరా!

8

తాపీ ధర్మారావు

పాడిన పాటేనా?

★

పాడిన పాటేనా
ఇంకా పాత పాటయేనా - కోకిల
పాడిన పాటేనా?

కాలము మారిన, దేశము మారిన,
లోకభావములె మారిపోయినా -
పిల్లల గొంతుల పిడుగు మోతలును
అబలల చేతుల అగ్ని గోళములు
ముదుసలి చూపుల కదనోత్సాహము
కనబడుచున్నా
కాదని యింకా -
సెలయేరులలో చిచ్చర పిడుగులు
పాషాణములను పాలూ మీగడ
కలువ తావులను గరళపు ముద్దలు
కలుగుచున్న యీ
కాలము గూడా -

కల కంఠమ్మని కవి అన్నాడని
కలకాలము ఈ పాటేనా?
విన్నవారలకు విసుగు పుట్టదా?
పాత పాత యని
కోత గదా -

పచపచ రవము ప్రపంచ రవముగ
పలికించుట నీపని సుమ్మా
కాల తాళముతో దేశ రాగములు
మేళన చేయగ
వేళ యిదే -

చిగురుల మేతను పొగరెక్కిన నీ
వగల కూంత లిక వలదు సుమా,
పొగలుచు నీ్ర తెగటారిన యీ
చిగురుల పాట రచించక యింకా
పాడిన పాటేనా ?
ఇంకా - పాత పాటయేనా ?

తాపీ ధర్మారావు

మూగబాధ

★

అనరాదా
అనరాదా
అనరాదా పై కనరాదా
మనసున నుండే మాటీదో పై కనరాదా
అనరాదా

అనరాదా పై కనరాదా
కపట మెఱుంగక గంతులు వేయుచు
కలకల నవ్వుచు కాలసర్పమును
గరళపు కోరను గ్రక్కున చిక్కున
కప్పు అల్లదిగో కక కకలాడును
అదియే నీమాటునేమో పై కనరాదా
అనరాదా

పాలూ మీగడ చాలగ మేపి
కాలము తీరగ కసాయి వానికి
అమ్ముడు పోయిన ఆనల్లదిగో
అంబో ఆ అని అరచుచు నున్నది

అదియే నీ పలుకౌనేమో పై కనరాదా
అనరాదా

గువ్వ గూటి కొక గూబ వచ్చి, తన
గొప్ప తనంబును పిప్పి, విరుగుకొని
సన్నాజి వలదిక చచ్చియుండు మన
గువ్వ అల్లదిగో కువకువ లాడును
అదియే నీకతయూనేమో పై కనరాదా
అనరాదా

వంతుల కోసము పంతాలాకుచు
చెంత కోతి చేజిక్కి, మోసమున
చెక్కకు కొట్లాకు చెడిన దేనడయి
పిల్లి అల్లదిగో పియోం పియోమను
అదియే నీవెతయూనేమో పై కనరాదా
అనరాదా పై కనరాదా.

దువ్వూరి రామిరెడ్డి

ఆనంద సత్రము

★

ఈ వసంత యామాన రజని,
నీ మృదు తారాకాంక్షా
భారహీన గంభీర జలధి
వాయు తరంగ హతుల,
మోహరా గాన హృదయ మురళి
మోహన గీతాగతుల!

ఆడెరా నా జీవన పాత్ర
నానంద ఫేనిల మదిర !
విరిసెరా నా భావమునందు
విశ్వాజసీనానుభూతి !
ఆహా ! ఈ మనోహర రాత్రి
నైతి ననంతస్పర్శి.
ఓరే, విరహ విహ్వలకామి.
ఓరె, దరిద్రకుచేల,
ఓరే, నిష్ఠుర జీవనపథిక,
ఓరె, మానవద్వేషి,
రండిరా, రారండి, హిమకర
రంజిత గగనచ్ఛాయ
నానంద సత్రద్వారముల
నన్నింటిం దెఱచితి, రండి !
అతిథులారా, చెరియొక పాత్ర
యీసవరస మానెదము !
ఆ మత్తాలోనం గరంగి పోవు
నైహిక యాత్రాశ్రమము.

బసవరాజు అప్పారావు

తాజ్‌మహల్

★

మామిడి చిట్టును అల్లుకొన్న
మాధవీ లతా కటీ
యేమా కెండిని ప్రేమసంపదా
యిశ్రింతన లేమూ

చూడలేక పాపిష్టి తుపానూ
ఊడ బీకె లతనూ
మోడయి పోయీ మామిడి చెట్టూ
మొగము వేల వేసి

ముచ్చటైన ఆకులు కాయలనే
వెచ్చని కన్నీళ్లొల్కిచ్చే
పచ్చ నాకులా బొమ్మరింటిలో
పండొక్కటి రాల్చి

మామిడి చెట్టూ మాధవి లతతో
మాయలో గలసింది
కామిత మిచ్చే మామిడి పండూ
కవులకు మిగిలింది!

నా కవిత్వధాటి

★

నన్నెవ రాపలే రీవేళా
నా ధాటి కోపలేరీవేళా!

నోట పలికే దంత
పాటగా మోగేను
కోటి వరహా కెత్తు
కెత్తుగా తూగేను. ... నన్నెవ్వ...

గుంపు తా తా మంటు
కొట్టి నట్టుగ నేటి
పండితులు తారెత్తి
పరు గుచ్చుకోవాలి ... నన్నెవ్వ...

పట్టు పట్టితి నంచు
వాగీశుడే వచ్చి
దాసోహమని పాట
వ్రాసి వల్లించాలి

నవ్వ రాపలే రీవేళా
నా ధాటి కోపలే రీవేళా !

అడివి బాపిరాజు

పూర్ణకుంభం

★

ద్వేషమేనా బ్రతుకు మార్గం
వేషమేనా ఎదుటి రూపం
మోసమేనా నిత్య యోగం
మూర్తి మంతులకున్

ఇరుగువారల కేది తిండీ
పొరుగువారల కేది బట్టా
ఇరుగు పొరుగుల ఇళ్ళు లేవూ
ధన స్వాములకున్.

ఆర్తనాదం జోలపాటై
ఆకలూర్పులు చామరాలై
అంత మొందిన బ్రతుకులన్నీ
ప్రభుల పవ్వించా ?

ఎంతకాలం బీదసాదలు
ఎన్ని యుగములు రాచ కొలువ్రలు
ఏల మాకీ వితరణాలూ
దాన ధర్మాలువ్.

కంఠమెత్తే పాట లెప్పుడు
కలం హాయిగ నృత్య మెప్పుడు
కంట్రిచూపుల లోన ఉత్తమ
కళలు త్రోచెనా?

భాగ్యవంతుడు పేదవాడూ
ప్రభువుబిక్కుడు బానిసొక్కడు
పాలకులు తెల్లన్ని వారూ
రంగువాళ్ళా దాస్య ప్రజలేనా?

ఈ చరిత్రం మంట గలిసెను
ఎగిరి పడే యుద్ధ జ్వాలలు
ఎత్తినామోయ్ స్వేచ్ఛ జండా
ఏషు ద్వీపాలన్.

కవికొండల వేంకటరావు

దాక్కుని వుంటాయి

★

దాక్కుని వుంటాయి – దారంట – గడ్డి నిరుక్కుని వుంటాయి
తలపగరాని పూలు – పీలువగబోని పూలు
నిలుపగలేని పూలు

దాక్కుని వుంటాయి – దారంట – గడ్డి – నిరుక్కుని వుంటాయి
గ్రుక్కెడు వాన నీళ్ళకు – పక్కున నవ్వుతాయి
ఉక్కగ గాసంతుంచు – త్రోక్కుట పడతాయి

దాక్కుని వుంటాయి – దారంట – గడ్డి – నిరుక్కుని వుంటాయి
చిక్కని కారో లడే! – చిక్కువు మూలను గ్రుచ్చి.
తక్కుడ నక్కుడ బచ్చి – జక్కున బూస్తాయి

దాక్కొని చూస్తాయి - దారంట - గడ్డి - నిరుక్కుని కూస్తాయి
ఒక్కడ నక్కుస్తూ వుంటే - చుక్కలు పొడుస్తూ వుంటే
మక్కువ కూర్చో మంటాయి - ఎక్కడ ఎందుకో చెప్పవు;

దాక్కుని వుంటాయి - దారంట - గడ్డి - నిరుక్కుని వుంటాయి.
మంచు బిందువు పడిన - ఎంచి బాష్పము విడిన,
అంచుల గాస్తాయి - వంచక మోస్తాయి

దాక్కుని వుంటాయి - దారంట - గడ్డి - నిరుక్కుని వుంటాయి.

శ్రీరంగం నారాయణబాబు

ప్రేయసితో నరకానికి

★

రా నాతో నరకానికి
స్వాహా వల్లభు
పూజించే
సోమయాజుల
మాటలు
బ్రతుకే మరచి
బంభరము లట్లు తిరుగు
భావ కవుల పాటలు
నిని మోస పోయిన
నవత !
నవత !
వత !

నన్నా అంటూ ఉంటె
ఎప్పటికైనా చూడొచ్చు
నరకం యిఖ ఎన్నాళ్ళో ఉండదట

రా నాతో నరకానికి
ప్రేయసీ !

నాతో నరకానికి
నీవె వస్తె
హైతరన్లో
హైల్ వర్షం
కురిపిస్తా
డి. డి. టి. పవడకుండా
సికతా తలాల
ఘుటా పథాలు వేయించి
ఊరేగించి
స్వైర విహారం చేయిస్తా
గట్ల మీద యూకలిప్టస్
చాదపాలు నాటించి

వన మహోత్సవం
చేయిస్తా.

కర్పూర హైలంతో
కాళ్ళు కడిగి
నీళ్ళు మస్తకాన
జల్లుకుంటా.

నెలకు
వజ్రానికి
వంకె వన్నెను
కవులు!
కంపుకి తలవంపులు
లేకుండ చేయగలర?

పాపాత్మాలు
పయనించేందుకు
పడవలు, స్టీరపు కడవలు
గోపుల
లోకలు హోగకోసి
పాలు పిసికి కాఫీ
కలిపిస్తా.

కళ్ళ స్తంభాన్ని
కాప్టెన్ సిగరెట్టు
నలిగిస్తా

నా యీ ప్రాస క్రీడలకై
స్వస్తి చెప్పి
నుయగు గ్రక్కి మరుగుతున్న
నూని లోన
రాస క్రీడలు చేయిస్తా.

చిత్ర గుప్తుని
చిట్టాలన్ని చింపి
పత్రాలు పకోడీల సుబ్బయ్యకు
పొట్లాలకు యిస్తా.

ఎముని మహిపానికై
ఏరు పూసి
బంజరు భూములు దున్నించి
పంటలు పండిస్తా.

లే! పద! వేళ్ళై పోతున్నాది
వసితా వనతా నతానన!

అనర్థం
స్వార్థం
నాకం!
పరార్థం
యథార్థం
నరకం!



శ్రీరంగం నారాయణబాబు

★

వెనుక
పాటల కారు గనుక
మా కంఠము మరి మరి
మకరంద ఝరి
మధుకర వనప్రియ మధుర గీతికా లహరి!

పిమ్మట
కష్ట కాలపు వేసగి చెమ్మట!
తదుపరాత
మరి లేని లేదు వరుపాత!
అహో రాత్రు లదే పనిగ
వాన కారు వలసోత!
బ్రతుకు టింటి మింటిపై న కారుమెయిలు
మసిపూత!

అందుచేత
మా కంఠము ఒకొకప్పుడు
చలి పిడుగుల చప్పుడు!
చల జ్వాల చ్ఛంచల అపుడపుడు!

కానరాదు నేడు బుుతువుకు బుుతువుకు
నడుమ నేల!
కనుకనే లేదు నారాయణ బొబ్బులకన్న
గద్దెళ!

వచ్చి పడెను ఒక్కసారి
వికాస మృత్యు ప్రతీహారి!

మోజు సీతువు
పాడు తీతువు!
కంత మిప్పుడు
చీకు రాయి!
చీకటి నూయి!

అయితే నేను కవితా కామినికే
వచ్చింది ఖాయిలా!
అసలు గూటిలోనుంచే అదృశ్యమైందా
కోయిలా?
కల్పనకిది కాని రోజు
కవి కంఠంలో పట్టింది బూజు!
కలదింకా నీ కొక రోజు దులుపు బూజు.

శ్రీ శ్రీ

కలకాలం

★

ఔను, వాహనం మారింది: దూరానికున్న పూర్వపు ఖర్థం పోయింది
పూర్వం దూరంపోయింది, వెనకటి వాహనం మారింది
ఆ సూర్యుడే నేడూ
ఆ చంద్రుడే నాడూ
అవే నక్షత్రాలూ, ఐనా కాలం మారింది.

జో నా, కాలం మారింది మరి ; మానవుడా మేలుకో, నేస్తం
ఎద్దు బండితో కొలవకు దూరాన్ని, ఎగరవోయ్ చదల యెద చీలుస్తూ
రేపు బయల్దేరాలనుకొన్నావు
నేడే ఇచ్చటికి వచ్చేశావు
విచ్చేసింది నీతరుణం! పుచ్చుకో ఇది నీభావి

ఇది నీభావి గ్రహించు : ఈ భావి నీకు నా ప్రపెజెంటు
భూతకాలపు సరీసృపాలని పాత రాతి యుగంలో పారెయ్
పాతెయ్ నీ సందేహాలని
తోలెయ్ నీ మందాక్షాలని
నిటారుగా నిలబడు నేస్తం! హుటాహుటిగా ముందుకి సాగు

హుషారుగా ముందుకి సాగు : ఊరిఖే వెనక్కి చూస్తావేం
దుప్పివీ కుక్కవీ కావు, తిర్యగ్జంతువివి నువ్వు కావు
దూరం కరిగి పోతోంది
కాలం మరిగి పోతోంది
మానవుడిగా మేలుకో నేస్తం, ఏలుకో ఈ విశ్వం సమస్తం.

గాంధీజీ

★

మరచిపోయిన సామ్రాజ్యాలకు
చిరిగిపోయిన జెండా చిహ్నం
మాయమైన మహా సముద్రాలను
మరుభూమిలోని అడుగుజాడ స్మరిస్తుంది

శిథిలమైన నగరాన్ని సూచిస్తుంది
శిలాశాసనం మౌనంగా

ఇంద్రధనుస్సు పీల్చే ఇవాళటి మననేత్రం
నాంద్రతమస్సు చీల్చే రేపటి మిణుగురు పురుగు

కర్పూర ధూమ ధూపంలాంటి
కాలం కాలుతూనే వుంటుంది
ఎక్కడో ఎవ్వరో పాడిన పాట
ఎప్పుడో ఎందుకో నవ్వే పాప

కాంబుల వర్షాలు వెలిసి పోయాక
కాకుల నాట్యాలు అలిసి పోయాక
గడ్డి పువ్వులు మేళనగా నవ్వుతాయి
గాలి జాలిగా నిశ్వసిస్తుంది

ఖడ్గాన్ని వధ్యచేస్తుంది ఖడ్గం
సైన్యాన్ని తినేస్తుంది సైన్యం
పాలంలో హాలంతో రైతు
నిలుస్తా డివాళా రేపూ

ప్రపంచాన్ని పీడించిన పాడుకలని
ప్రభాత నీరజాతంలో వెదకకు
ఉత్పాతం నెనుకంజవేసింది
ఉత్సాహం ఉత్సవం నేను

అనసి మాత పూర్ణ గర్భంలా
ఆసియా ఖండం ఉప్పొంగింది
నవ ప్రపంచ జన్మ ద్వారం
భారతం మేలుకుంటోంది

నేస్తం మన దుఃఖాలకి వాయిదా వేద్దాం
అసాకర్యాలు మూటకట్టి అవతల పారేద్దాం.
ఇంకో మాటు వాగ్వాదం ఇంకోనాడు కొట్లాట
ఇవాళమాత్రం ఆహ్లాదం ఇవాళ ఇదుగో ఇదే

పాత్రికేయ పదాలు

★

అభివాస్తవికానందం

అ ఆ ఇ ఈ ఉ ఊ

కచటతపలు గనడదవలు

ఖ ఖా ఘ ఘా

ఝాన్ పాల్ సార్త్ సాంఖ్యించిన

ఎగ్జిస్టెన్షియలిజం

జనన మరణ నరక నాక

సబ్ సూపర్ రియాలిజం

అనుగుణాత్మక గురజాడది

అది భావికి బాట

మనలో నెలవాయత్వం

మరపించే పాట

రాయప్రోలు మైలురాయి

అబ్బురి చలివేందిర

సౌభద్రుని ప్రణయ యాత్ర

చదవాలని తొందర

యింకేపాట వన్నెమోసు

కళికోకిల గబ్బిలం

విశ్వనాథ్యనాథాయణ

ఙ్ఞానపీఠ గుగ్గిలం

గుడివెంకటపాటిచలం

కలంకోర కోరాడిన్

చింతాపత లావులించి
నైవేషపాన్పు జేరాడెన్
శాస్త్రకస్త్రివిష్పరించు
చాడు వేదనా రోగమ్
జలరుక్మిణి సూత్రనాథ
శాస్త్రి పాడు శ్రీరాగమ్
అమ్మయ్యో మెరపు బాకు
తుపాన్ డేగ సిరా రాత్రి
శివశంకలశాస్త్రి కన్ను
చెద పట్టిన భూత ధాత్రి
పతా పికా ప్రయోగించు
పటు కఠోర కుఠారాలు
నారాయణ బాకు మొనల
కాకరఫూ మతాబాలు
ఆనో రుద్రుడి స్వప్నం
త్వమేవాహా మహం బ్రహ్మ
యన్ జివో సూర్యుడి కథ
పలుకుతుంది కలం జిహ్వా

ప్రరిపండా అప్పలస్వామి

ఆ వా హ న

★

నాలో
చీకటి లోయల
చింత ఆ్రర ఘూకాలను
తేక్షిం చే
కాక్షిం చే

ఎర్రని నల్లని పాటలతో
పచ్చని పెచ్చని గీతలతో
వచ్చావా!
రా!
రా, మరి!

నేనూ
చీకటి కొండల విహారినే
ఆకటి భూముల కళాసినే.

స్వర్గం
నరకం
సమస్త లోకం
ఉప్పనిపించే
రాకాసినే.

బూర్జువాల మనీపర్సు
పురోహితుల పొత్తిళ్ళూ
గుడి దేవుడూ
మడి విస్తరీ
గుడిసేటూ
మడి బటలూ
నాకు ఉపభోగ్యాలే.

శని
గవళ్ళ పిల్లయి
అందిచ్చే సారా వెన్నెల
నిశి
నగ్నో వెలయాలయి
రాగించే మత్తు ముంత
ఈ చీకటి
మన కోసం.
ఈ మూకం
మన లోకం.

మకడాం పారీ
మంగలి బుల్లీ
రామ సీతా
శబరీ
రమణా
స్వర్ణా
అన్నపూర్ణా
కామమ్మా
రాముడూ
యాదుల పిల్లా
విశాఖ గోపికా
సీతా
సుబసీ
హారా
అదీ ఇదీ
ఇదీ అదీ
అవునోయి,
నా కోమ్రేడ్లే.
ముంజె పమను
మెండి గోడ
పాము నూయి
పేద గుడిసై
నాకూ ఆరాధ్యాలే.

నిజమే నిజమే విను
నా గుండెల్లోనూ
తడి పిండాలే.

కిసాను సోములూ
హుసేను సాయిబూ
అవునోయి
నా కామ్రేడ్లే.

నాకూ వెలుసు
చీకట్లో మనలోకాలనీ

గాయాలే
మన గానాలనే
నరకమే మన
స్వర్గమ్మనే
అందుకనే
అందుకనే
నీ పాటలు

నా పేట్రన్లో
ఈ పులతోనో
కోటలు కడుతున్నాయి
మాటలతో
పాటలు వేస్తున్నాయి
రా!
రా, మన!

చాగంటి సోమయాజులు

కౌండిశీకుడు

★

బలకాలని వెళ్ళావు
గాబుల్లో పడ్డావు
బతికొచ్చినావా
నా నాయనా!

నిరు డెల్లి పోనావు
నే డొచ్చి నావు
నడిచొచ్చినావా
నా నాయనా!

కొండ లెక్కొచ్చినా
కానల్లో నడిచినా
కష్టా లొచ్చినా
నా నాయనా!

పూరు దైతకు పోయె
మన సాగుభూమిలో
మూరు మనుముకు పోయె
నీ బిడ్డ తల్లిరో
నే నేమి సేతురా
నా నాయనా!

నిన్ను నమ్ముకు మేము
నిలబడ్డ మున్నాము
నిప్పు లేక్కున్నాము
ని కోసమే పెట్టిది నా నాయనా!

సుంకర సత్యనారాయణ

చేను - వాగు - వైతు

★

వైతు :- ఓ పచ్చపచ్చని పంట చేనా
పండి బంగరు తలలు నంచావా?
వైరుగాలితో ఆడుకొంటూ
పాటలేవో పాడుకొంటూ
బాటసారిని పలకరిస్తావు
ఓ పంట చేనా

మాట్టి మాట్టికి తొంగి చూస్తావు...పచ్చ...

చేను :- ఓ కపట మెరుగని కష్టజీవీ
కన్ను గోరిన వెన్ను వదిలానోయ్
నారుపోసీ నీరు పెట్టీ
నన్ను పెంచిన ఫలిత మంతా
దుండగీడులు దొంగిలించేరోయ్
ఓ వైతుబిడ్డా
ఆదుకొని నన్ననుభవించగదోయ్!...కపట...

వైతు :- ఓ వన్నె చిన్నెల కన్ని వాగా
కొండ కోనలు దాటి వచ్చావా?
వాన కరవై వైరులన్నీ
పాసువారిన భూమి తడిపీ
కష్టజీవిని కనికరిస్తావో?
ఓ కన్నెవాగా
కడలిలోనే కలిసి పోతావో?...వన్నె

చాగు :- ఓ జాలి గుండెల రైతు రాజా
కష్టాల్లో నే కలసి పోలేనోయ్
నష్టము గట్టే నిలిచి నీవే
నన్ను భూమికి మలుపు కొంటే
మన్ను బంగర చేసి పెడతానోయ్
ఓ చిన్నిరైతా
నిన్ను రాజుగ ఏలుకొంటానోయ్!

తుమ్మల వెంకటరామయ్య

ఓ పేదరైతా!

★

మన భూమిక గూడుల్లో-మన ఎండుగుండెల్లో
స్వాతంత్ర్య సమరాగ్ని ప్రజ్వరిల్లిందంట
తొలగదా దాస్యంబు - కలగదా స్వేచ్ఛ?
మలమలా మాడుతూ - మ్రగ్గిపోవుట కన్న
దిక్కులేదా మనకు - తెన్ను లేదా వేరే?
ఎన్నాళ్ళు వేచినా - ఎన్నాళ్ళు ఓర్చినా
శాంతిలేదా మనకు - సౌఖ్యమే లేదా?
ముప్పొద్దు లందునా - మురికిమేనీ తోడ
పాలము లోపల బడి - నలిగి పోతున్నాము!
ఇంటి కొచ్చామంటె - యింత గంజీ లేక
కష్టపు మంటా తోటి-కాలి పోతున్నాము!
మన భూమికలను గొట్టి-మన రక్తమునుపిండి
ఎన్నాళ్ళు ఏలుతా - కీ ధనికు లీ దొరలు?

జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి

సరదా పాట

★

మాగాయీ కందిపచ్చడీ
ఆవకాయి, పెసరప్పడమూ
తెగిపోయిన పాత చెప్పులూ
పిచ్చాడి ప్రలాపం, కోపం
నైజాగులో కారాక్లీన్లీ

"సామానోయ్ సరదాపాటకు

తుప్పట్టిన మోటార్ చక్రం
తగ్గించిన చిమ్నీ దీపం
మహవ్యూరిన రంపప్పొట్టూ
పంగస్చీలిన ట్రూం పట్టా
విశిదేసిన విస్తరి మెతుకులు
అచ్చమ్మ పూలజేల్లో చేపలు

సామానోయ్ సరదాపాటకు

నడినిశిలోతీతువు కూతా
పడిపోయిన బెబ్బులి వేటా
కర్రెక్కిన నల్లి నెత్తురూ
జుర్రేసిన వుల్లి కారమూ
చించేశిన కాలెండర్ షీట్
సపుంసకుడి థాట్ డెవలెప్మెంట్

సామానోయ్ సరదాపాటకు

త్రుళ్ళనిదీ కుళ్ళనిదీసీ
మల్లినదీ వెల్లినదీసీ
చచ్చేదీ లాభంలేనిదీ
ఈజన్మకు పనికి రానిదీ
మనకెప్పుడు కలిసి రానిదీ

సామానోయ్ సరదా పాటకు

విశిష్టాద్వైతం

★

(1)

ఆనందం అంబరమైతే
అనురాగం బంభరమైతే

అనురాగం రెక్కలు చూస్తాం
ఆనందం ముక్కలు చేస్తాం
c, a, t - కేటువి సీన్లై

R, a, t - చేమని నేనై
కాతగ్గ కవిత్వం నీనై
పోతగ్గ ప్రభుత్వం నేనై
శిగ్మాంశుని కిరణంలాగా
ఎగ్మూరు స్టేషను నీనై
మాయురంగు మబ్బులాగా
నోరులేని ముక్కను నేనై
కాలానికి ఆక్సిజన్ యిచ్చాం
ఏలాగో తగలడి చచ్చాం.

(2)

టక్కు ఫ్యాడ్డని నీవే ఐతే,
రాక్ స్టెల్లర్ నేనే ఐతే,
నీతల్లో దవనం తుంచీ
నాతల్లో నరకం పెంచీ
నాంధ్రోమ్ శిఖరం నీనై
ఆంధ్రోసి ఈషాక్ నేనై
గుషిలోపలి దేవివి నీనై
మనిషిక్టిన పూజారిని నేనై...
నీకంకణ సౌభాగ్యంలో
నాజీవన డాక్టాభగ్యంలో
గవి తలుపుకు గడియే శేద్దాం.
పదిలంగా ముసుగే శేద్దాం.

నాలోపలి నీవే మనమై

(3)

నీలోపలి ఊరే నేనై
నీపగిలిన చిలాయి చుక్కా
నారగిలిన కొబ్బరి ముక్కా
నాతల్లో నరకం పెంచీ
నీతల్లో దవనం తుంచీ -
అచ్చాచోడీ చేతివి నీనై
పిచ్చాచోడీ ప్రలాపం నేనై...
నడపప్పూ కొబ్బరి నీనై -
తడికలగది కవతల నేనై
నగ్మూరు స్టేషన్ నీనై
నోరులేని బొమ్మను నేనై,

(4)

ఆనందం కంబ్నిఐతే -
అనురాగం సంబరమైతే -
ఘనా-జటా పనసలు నీనై
వటావటా వాగుడు నేనై...
అన్నానికి ఆత్మివి నీనై -
కన్నంలో తేలును నేనై,
తాడుతెగిన పటంగివి నీనై
జోడులేని విహంగం నేనై,
వ్యసనానికి హసనం శేద్దాం
హసనానికి వసనం చూద్దాం.

విద్వాన్ విశ్వం

పాలేరు

*

వంకా చట్టు గుట్టా వంకర టింకర పల్లే
పల్లెలోన ఒక్కడూ పాలెకాడు ఉన్నడూ
వేగ లేచినాడూ వెళ్ళేను కాలవకూ
తొవ్వి తొవ్వి చెమట కారి జివ్వుమంది ప్రాణం.

బువ్వతింటూనే బట్ట వేసుకోని
పక్కిగారి యింటికీ వైరయి నొచ్చినాడూ
యిరప పొన్న గోకటి యిరసన్నర వడ్లూ
దంచి దంచి దంచీ దబ్బట తాగేడూ.

యెద్దులకూ సెక్కొళ్ళ యిన్న బిండె తోనూ
తోడి తోడి పోసీ తొట్లు నించి నాడూ.

గడ్డి పొట్టు సొప్పా గాట్లోన వేసి
యెద్దులు కట్టేసి యెగా సగా పడినాడూ.

లాంతర్లన్నీ తుడిచీ లాంపుల ముట్టించీ
పిల్లలకూ పెద్దలకూ పరుపు వేసినాడూ.

పక్కయింటి బాపనమ్మ పాసిన కూరేస్తే
సంగటద్దుకోనీ సవ్వగుంది అన్నాడూ,

పక్కపలుకు ఒక్కటే ఆకుతుంప కొంచెమూ
సున్నమూ పొగాకు కలిపి సొక్కా వేసుకున్నడూ
కల్లానికి కావిలీ వెళ్లాలని చెప్పీ
వల్లెటేసుకోనీ 'ఎల్లి'త్తోను చెప్పా.

'ఎల్లి'ది పెండ్లామూ యిల్లాలై వచ్చి
యెళ్ళలేదు నెలకూడా ; కళ్ళు తిప్పుతూండీ.

కండలు పండే కాయం గుండెల నిండే ప్రాయం
సారా వండే వలపూ తీరా నిండని వలపూ
వళ్ళు విరుచుకుంటూ కళ్ళు తిప్పుకుంటూ
పళ్ళు కొరుక్కుంటూ కల్లానే్న జూసిందీ
కసురుకొంది 'ఎల్లి'దీ విసరిందీ తట్టా
విసవిస తడకేసీ బుసలు కొట్టుతుండ్.

తెన్నేటి సూరి

కీలుగుర్రం

*

కీలు గుర్రము మీద
శాలీసు నానుకొని
ప్రాణాలు లేనట్టి
భగవంతు డొచ్చాడు
ఊరంత ఊరేగుతూ
ఉత్సవము నాగంచుతూ
కూలి మాటపగండిరా- అన్నాలు
చాలవని చెప్పండిరా!

కంచుగుండెకు గూడ
కనికరము కలదన్న
మాయ సిద్ధాంతాల
మాటేగా సూడాలి
జాలిగిలబడిమొక్కరా-విసకుంటె
చెవిటి మొద్దని వీడరా
కోటి చేతులు సాచి
కంచు గుండెలు కరుగ
కూలి మాటపగండిరా- అన్నాలు
చాలనని చెప్పండిరా!

కన్నీటికాలువ

★

ఆషాఢమాసంబు అడుగువెట్టింది
చిటపటా చిటపటా చినుకునాగింది
కప్పతల్లీ లేచి గబగబలు సేయ
కాకమ్మ గూటిలో కళవళించింది.

నల్లతాచుల పెల్లు కొల్లలుగ లేచి
పడగల్లు విప్పుకొని పర్వెత్తునట్లు
చరచరా యీజలము సాగిపోతోంది
గట్టు పుట్టా లేక కదలిపోతోంది
ఒడ్డులే ఒరసికొని ఒదిగిపోతోంది
రెల్లు దుబ్బులమీద పొర్లిపోతోంది.

ఇది భయంకర కాళము
ఈ నిశీథమున
కన్నీటి కాల్వలో
కాలెవ్వాట్లు నెవరు?

"దిక్కు లేని జాతి వెలుగుల్ల జాతి
దిక్కు లేని పడుచు వెలుగుల్ల పడుచు
కన్నీటి కాల్వలో
కాలు వెట్టినది -"

చిన్ని చీకాకైన చిరుపేద పయటలో
పచ్చి నెత్తురులాగ పారింది నెలయేరు -
కన్నీటికాల్వలో
కాలు పెట్టినది -

ముగుద పెన్నెరికొప్పు ముడివీడి, దిగజారి,
నీలాల జాలుగా నేల జిలుగై పోయె -
తిన్నగా తీయరాదా ?
యేమోయి !

ప్రేలుముడి...నీ...చేతగాదా?
దిక్కులేని జాతి తెలుగుల్ల జాతి
దిక్కులేని పడుచు తెలుగుల్ల పడుచు -

కన్నీటి కాల్వలో
కాలు వెట్టినది...
ఈ యాతనా జగంబింత వీడితె చాలు
ఎచటికైనా సరే, యేమైననున్ సరే -

కన్నీటి కాల్వలో
కాలు వెట్టినది...

పతాభి

యాత్రికా !

★

పసుపు ధాత్రి
పయిన ధాత్రి
ఏల లోక యాత్రికుండవు,
కడలి తట్టు
చనుము విట్టు
సూత విత్రమిపకుండవు?

"తూర్పు దిశను
చీల్చి నిన్ను
తోచు గదా, ఉషోదేవి
తరణి చిందు
పసిడి విందు
ఒక ఆహ్వాన శుభలేఖ"

నింగి దివ్వె
లోని పువ్వె
భంగి కదా నికోరిక
కడు ప్రయాస
నీవు ఆస
నిరర్థకమగు వర్చిక

"ఇప్పటి డీకన్
ఆశ శిఖన్
రగిలించి మనోవాటిక
పోవు వాడ
ఝుంఝు గూడి
వచ్చినవూ ఆచోటిక,"

సటరాట్టు

ఎగుర గొట్టబడి
విడిన జుట్టు ముడి
నల్ల గట్టు లాగు గనబట్టు
గీతుల నట్టనడి
దుముకునట్టి వడి
గలిగి ఒట్టహాస్య నది పుట్టు
రగులు నాట్యమూడ నటరాట్టు

ఉపమ నాలికల
ఉపమ పోలికల
కవుల పట్టి కోతల జట్టు
పయిని చిచ్చి కవ్వు

పువ్వులు పూచి పడు
అతడి పట్టు పాదముల చుట్టు
మిగుల నాట్యమూడ నటరాట్టు

అపుడు లోకముల
సుఖము శోకముల
ఇనుప పట్టకారులవి పట్టు
తిరిగి బాష్పములు
తిరిగి పుష్పములు
అతడి మట్టుక్రింద తుదముట్టు
రగులు నాట్యమూడ నటరాట్టు

రమ్మ

రా! ప్రాభవము
లా, జీవనము
లా, జాంగలము
నా జీవనము

నీ కోసరము
నే, వేసరము
తో, నల్లుచును
బాధా సరము

నా శోకములు
అస్తోకములు
హా! వచ్చివి; న
మో వాకములు

నా జీవనము
రోజా వనము
నీ యాగవము
చేపా వనము.

చలం

చెలీ, ఏమిటీ ప్రపంచం!

★

ఒకటే జ్ఞానం ఒకటే వెలుగు

చండ భానుడి దుర్భర తేజస్సుని తాగి
చుక్కలుగా చెమర్చే గగనాకాశం
యోగి మనసుని మింగి
ఆనందన్మత్యం చేసే హృదయాకాశం
మిణుగుర్లని వెలుగుపువ్వులుగా తలలో ధరించే
సృష్టి సౌందర్య పిపాస
హృదయంలోని ప్రేమకి
గర్భంలో రూపమిచ్చుకొనే తల్లి ప్రయాస
పక్కనున్న ధాత్రిని పైనున్న గగనాన్ని
ఏకంచేసి నవ్వాలనే కడలి కాంక్ష
ఇవంతా ఒకటే జ్ఞానం ఒకటే వెలుగై
అణుచుకోలేని ఆవేశంతో
చింపులు తొక్కుతోంది!

జ్ఞానోద్రేకం

ఈ జ్ఞానోద్రేకం కన్నీళ్ళ నెరగదు
దుస్సహదుఃఖం తాగే పులి గాండ్రింపులో కంపిస్తే లేదీక
నిర్భరంగా మేగమించిన కృప కన్ను చెమ్మగిల్లదు,

తేనెపిట్ట రెక్కలపై అపాయంగా రంగులు పూసిన ప్రేమ
చీల్చుకుతినే డేగ వాడి ముక్కు రుచిలో మూర్ఛలుపోతుంది,
మృత్యుగ్రస్త శిశు అసహాయ ఆర్తనాదంతో గిలగిలలాడే
తల్లి హృదయానికి ఊరటగా సృష్టి నించి

ఒక్క అశ్రువైనా రాలదు!

అనిసెట్టి సుబ్బారావు

ప్రతిఒకడూ శివుడునేడు

*

ప్రతి ఒకడూ శివుడు నేడు!
డమరుకమై భువి దద్దరిల్లు!
బుసకొట్టే విష ఝుంఝులు
పొర్లి ప్రళ్ళి పోతున్నవి!
ప్రతి ఒకడూ శివుడు నేడు!

'భూత'కాల గళము మరిగి
కాలకూట మావిరుచా,
'నేడు' ప్రళయరుద్రుని
త్రేతాగ్నిశిఖల దహనమాను;
'భావి మకుటదీప్తి లెగయ
ప్రతి ఒకడూ శివుడు నేడు!

విష కరములు మలిన జలధి
విసిరిన మసి కిరణములో!
చీకటి కమ్మిన రాత్రి ఘోసు

కొని పద్మాన కిరణమువో!
బాహ్యాంతర మనురాగ
ప్రే ప్తమాను!

ప్రకృతి జీవనోద్వేగము
పదములంటి పట్టినదా,
ప్రాణం ప్రవహించినదా!
ఈ అగాధ నీరవ సుందర
విశ్వ హృదయములో శిరము నిలుచు,
అమృగందని లోతు కొలుచు!
ప్రతి ఒకమూ శివుడు నేను!

కటికరాత్రి : కనులనిమర

కటికరాత్రి :
కనుల నిమర :
గడియారం గుండెనుండి
కాలం ప్రసరించు మాల్గు!

కలిమి లేమి సమరంలో
కాలం ప్రభవించింది :
నవుల నిరుల గోరీ రాత్రి
పిసుగు పడిన
నుసుగు నిడిన
నాగర ద్ధలయింది!
కనులు పగులు

పట్టపగలు :
మత్తా, మైకం, నిద్ర,
మంచులా నిటిపోయింది!
తాడిత భూవదనంపై
సెహ నిష్క్రమించింది!
సమధర్మం నిమ్మోన్నత
ములను కొలిస్తాంగ!
సంగీతంగా కాలం
ప్రగతికి ప్రవహిస్తాంగ!
గడియారం గుండెనుండి
ప్రాణోదయ సంస్పందన!

కుందుర్తి ఆంజనేయులు

వ్యత్యాసాలు

★

నీకూ నాకూ గల మైత్రి లోకానికి తెలీకపోయినా
నీకూ నాకూ గల అంతరం
లోకానికి తెలియందికాదు :

చేతను నీవు సహించవు; అనాదరమెత్తి చిన్నిస్తావు
చేతను నేను సహిస్తాను; దానిపై జాలి సహిస్తాను
నీది హింస; నాది అహింస.

పద్ధతుల ప్రభావంచేత పతితులైన వారినైనా
దయ తలచవు నువ్వు; నేను వారికి మిత్రుణ్ణి;
సృష్టి పుట్టిన తొలి రోజుల్లో చేసుకొన్న పాత నిబంధనలు
పాటించవు నువ్వు; నేను వాటికి శత్రువును.

యుగయుగాలు గడిచినా మారవు నువ్వు
నేను మార్పును కోరే వాణ్ణి
దానికోసం పోరే వాణ్ణి

పాపపుణ్యాల ప్రాసుపట్టుకొని పిసినిగొట్టు అంగడికెట్టిలా
నీవు విలువలు తూస్తావు
నేను మనిషిపైపు మొగ్గు చూపిస్తాను
అడిగిన దానికి కంటే అధికంగానే యిస్తాను.

కోట్లాది వర్షాల ఘోర తపస్సులకు గాని
గుండెకాగి భళ్ళున గుర్తించవు నువ్వు
ముంచి ఎక్కడవున్నా నేను మరుక్షణం గుర్తిస్తాను
అడవులంటినా ఎక్కించిదాన్ని, అడివికేకెలా వస్తాను.

నీకు నాతో పనిపడ్డప్పుడు కష్టాలతో నేరుగా కబురు చేస్తావు,
దేవతలకు రాసే దూషణలేఖల మీద
చిరునామాలు స్పష్టంగా రాయను
ఎవరికి చేరినా యిష్టమే నాకు!

నీకు దరిద్రులమీద కోపం; నాకు వారు పరమాప్తులు
కష్టజీవులు పట్టరు నీకు; నాకు వారు పరమాత్మలు
ఎక్కడా నీడలేక తాటిచెట్టుక్రింద తలదాచుకుంటే
అపనిందల కల్లుకుండల్ని అంటగడతావు నామెడకు
నీ స్వభావము క్రొత్తా నాకు?
ఈ లేఖలో నిందించటానికి?

తను తప్పుచేస్తూ 'శివశివా' అని
నాకళ్లు మూసే యోగి - నీకు వాడు మహాభక్తుడు!
నేను వాణ్ణి సహించను.

తిండిలేని వాళ్ళకు తృప్తి విషం పెట్టటానికి
ఒకపూట ఉపవాసంచేసే భోగి -
నీకు వాడు మహాఆప్తుడు! నేను వాణ్ణి సహించను.

ఇంట్లో జరిగే యిబ్బంది ప్రతిదాని వెనకాల
నీ వ్యంగ్యహాస్యం కనిపిస్తుంది
పంచశీల పవిత్రపథగామినై స్వర్గంజోలికి రానునేను.

పావలా కొబ్బరికాయ మొదలు
పదిపీకెల బంగారందాకా
ప్రతిదానికీ మెచ్చి, భక్తులకు పరికాల్చి
నీవు ప్రైవేటవధి నిరుపయోగపరుస్తావు!
ప్రశ్నల వ్యాశించకుండా

ప్రజలకు ధర్మబోధలుచేసి
పనిముగిసిన మరుక్షణమే - మనుష్య
పదవినుండి దిగిపోతాను నేను.

పూలతోటవంటి స్వర్గంలో
పాలమీగడలాంటి మనసుల్ని పరిశీలిస్తావు నువ్వు
పాముల్లాంటి మనుషులలో మణులకై గాలిస్తాను నేను.

నీవు ఆకాశగంగక్రింది మూగాణ్ణిభూముల ఆసామివి
నేను భూలోకపు ఉపరక్షేత్రాలు పండిస్తాను.
పాలకడలి నీగీము; పడకేమో పాము
క్షీరాగటానికి దగిజేరితే నిషంపోసి పంపటానికా?
మాతృభాషి నాయిల్లు; తెనుగుకవిత పన్నీటిజల్లు
ఆశ్రయించిన రసజ్ఞులకు అమృతభాండ మందిస్తాను.

చోద్యమే

★

రా తమ్ముడూ, పోదాం, మనకు చోటు లేదిక్కడ
అప్పుల్లేని అరణ్యంలో హాయిగా కాలం గడుపుదాం
కడుపుకొరకు క్రూరజంతువునని గర్జించిచెప్పే సింహం
వంచికంటే నయం కదూ! అమ్మా, భయమేస్తుం దిక్కడ

రా తమ్ముడూ, పోదాం, ప్రమాదాల పల్లకీ మీదెక్కి
ఎదుకొచ్చే ఎడారిదాటి, ఏరుదాటి వెళిపోదాం
ఇసుకతుఫాను వేస్తుందని హెచ్చరించే వంకరబుంకు
వంచికంటె నయం కదూ! అమ్మా, భయమేస్తు దిక్కడ.

రా తమ్ముడూ, పోదాం, పడవ బైలుదేరబోతోంది
అవతలి గట్టు చేరేదాకా ఎవర్నీ ఏమనొద్దు మనం
అలలతాకిడికి తట్టుకోమని ఘోషించి పలికేబుద్ధి
మనిషికంటె నయం కదూ! అమ్మో భయమేస్తుం దిక్కడ?

రా తమ్ముడూ, పోదాం, ఆకాశం అంచుల్లోకి
భూమివాతావరణం దాటేవరకు, వెనుదిరిగి చూడొద్దు మనం
దట్టపుపొరల్లో చిక్కుకుంటే దగ్ధమౌతారనే రోదసి
మనిషికంటే నయంకదూ! అమ్మో, భయమేస్తుం దిక్కడ

రా తమ్ముడూ, పోదాం, అనంత సౌందర్యంలోకి
పచ్చనిగడ్డి మైదానాలమీద ప్రభాతం మెరుస్తున్న చోటికి
ఎడదలో కరుణ జడివానలా కురుస్తున్న చోటికి
జాలి చల్లగాలి వీస్తున్నచోటికి

మహాకవిధాననలాంటి పండువెన్నెల కాస్తున్న చోటికి
బ్రతుకుచిత్రంలోకి నెలుగువాళ్లను తెరుచుకునే చోటికి
ఆకాశం హరివిల్లువేసి బయ్యారంగా ఒళ్ళు విరుచుకునే చోటికి
రా, తమ్ముడూ, పోదాం,మనకు చోటు లేదిక్కడ.

బెల్లంకొండ రామదాసు

నిష్క్రమణం

★

వెడుతున్నాను, సెలవు
విసిచి వెడుతున్నాను నాకు
వెలలేని కలల బరువును
ఎంతో దాచిన పంజ్ర

వెదికి వేసారి విశ్రమించిన పుణ్యం
నెడతానుమరి, నెలవు.

ఎన్నోదినాలు గడిపాను మీమధ్య
ఎన్నోదినాలు నడిచాను ఈరథ్య
నెడతాను మరి, నెలవు.

ఎన్నోదీపాలు వెలిగించుకుని వచ్చాను
ఎన్నోకలలు మోసుకొని వచ్చాను
ఎన్నోజలలు నింపుకొని వచ్చాను.

ప్రవేశించాను
ఈ విచిత్ర భవనంలోకి
ఈ విశాల సదనంలోకి
పాటవలె
పరిమళంవలె
ప్రశ్నవలె
పండు వెన్నెలవలె
పైరుగాలివలె
మాటరాని మౌనివలె
ఎన్నోముఖాలు కనిపించినవి
ఎన్నోకండ్లు ఎక్కు పెట్టినవి నావైన
ఎన్నోగుసగుసలు రుసరుసలు
ఎన్నోకంఠాలు ప్రశ్నించినవి
నీవెవరు? నీవెవరు? నీవెవరు ?
నేనెవరు? నేనెవరు? నేనెవరు?

ఏవీ నీకలలు చూపమన్నారు
ఏవీ నీదీపాలు వెలిగించమన్నారు
ఏవీ నీజలలు ప్రవహింపమన్నారు

తక్షణం మీాముందు
నుంత్రించి నిలిపాను.
వేలవేల చుక్కల చక్కని గగనాన్ని
వెలిగించి చూపాను
నిశాల విసీల విశుద్ధ దీపమాల.
ఒకనిమిషం
నిసం పీచింది.
ఱ్ఱో ఆరాయి.

ఉద్ఘంచాను -
బోధించాను -
తపించాను -
శపించాను -
మానవుడా! ఇది కుంతెన్యం కామసుమా!
వెడతానుమరి, సెలవు.

భూతకాల భూతశాల నదలి
వర్తమాన విషవర్తులాన్ని భేదించుకొని
భావికాలపు నల్లని ముసుగు ధరించి
వెడతానుమరి, సెలవు.

నాకు లోకంలేదు నాకు శోకంలేదు
నాకు బంధంలేదు నాకు బంధనాలులేవు
ఏదో చల్లనైంది నాలో నేడు
ఏదో ఎన్నడో మరిచింది
జ్ఞాపకం వస్తోంది
వెడతానుమరి, సెలవు.

నిదిపించెనేమో మెల్లని పిలుపు
మాయమంచి నావెనుక నిశ్వాసపు తలుపు.

ఆర్కుద

వీటలపాట

★

పిచ్చి వాళ్ళ భావాలకు
ప్రేళ్ళవేపు పోనీ జానేదేవు
బిచ్చగాళ్ళ కన్నీళ్ళకు
బ్రిజ్జేలేదు బల్లకట్టులేదు
శ్రీమంతుల నల్లప్రభకి
స్వీచ్చేలేదు హాయ్ రామ
స్వీచ్చేలేదు
ముందున్నది మెయిన్ రోడ్డు

మూగా ఆగు పిని ముందుకుసాగు
పెద్దవాళ్ళ స్వప్నాలకి
పెట్రోల్కరువు ఇవ్వారు అరువు
పిడికిన్లు అచ్చేస్తే
పిండుదండుగ శుద్ధ దండుగ
భగవంతుడి ఆఫీసుకి
పోనేలేదు నేను పోనేపోను.

తెలుగు సుబ్బోత్నిక్

★

పాక్షరీ గొట్టాల పాగ
కారుమేఘాల క్రీత్రిగ
దట్టంగా చంద్రున్ని
ముట్టడించేటి రో

ఆ ఉడుకుకుండా
బూర్జువా దోపిస్టి
ఫ్యూడలీజం విషంగా
ఉండే అమావాస్య చీ

, పంచాంగాలలో
అచ్చు కేసుల్లో మ్యా
డయస్లలో కూడా
ఉపమానంగానైనా కూ

కట్టుని—జీవనదుల
లోని నీళ్ళని తమ ర
క్తం మాదిరిగా ప్రా
ణం మాదిరిగా కూడా

ఎంచుకొని లోభంగా
ఉసకట్టులు కట్టి దా
చుకొనగా తయా
రయే దివ్యచ్ఛ

పగాపంచలు చేస్తే
ప్రాణాల గాలి వెలుతు
మా తప్ప మరెవరూ
లే రనిపించేటట్టు ఉం

డే రోజు-విశాలంగా
ను వస్తాదులు ఉస్తాము
.లు పీళ్ళకి కండలు
తప్ప మెదళ్ళు తప్ప

ఆనందం తప్ప ఇంకే
మీ లే దనిపించే రోజు
పీ ళ్ళాదరిలో ఏ
వాడో ఉండే అజ్ఞా

నం పరిగెత్తి పరి
గెత్తి సారిపోలేక
రోడ్డమీద పడిపోయి
లేవలేక పడి ఉం

దన్నట్లు రోడ్డొన్నీ
ళ్లూ పూతతో
కనబడుతూ ఉండే
రోజు కావాలి

నాకు—నాకు కావాలి
ఆరోజు మట్టుకే
కావాలి కావాలి నా
కది తప్ప మ

రేదీ అక్కర్లేదు ఊ
హూ ఇవ్వాళా! నిన్నా!
పొంపర్రా అంతా
లేకపోతె తంతా!

ఆ రుద్ర

అ వ నీ

★

ఒసే ఒరే భుపీ భుపీ
పసంపుగా లేవే
ఆసయ్యా నీ మొహం
ఆసింటా పోవే.

ఒరే ఒరే కపీ కపీ
సరే సరే కానీ
మునీ ఏనా మనాలనా
మనస్సైతే కానీ.

పుస్తె ప్రేంచుకో పుట్టి ముంచుకో
పస్తు పడుకో ముష్టి అడుకో
ఏస్తరి మోస్తరు చంద్రుడు
కాస్తయినా అందడు.

—నడినాడా చెడు
సింపడు మీదపడు
సిందించడు నిన్నెవడూ.

అంటులేక మిన్ను సిన్ను
కంటినీటి తడుపసి
జాటులేక బ్రతుక స్తే
నడుస్తావా అవసి.

—మతి కొంచెం విడిచెయ్
బ్రతుకు చితుక పొడిచెయ్.

పతిని విడిచి తిరుగుడు?
ప్రతిరాజూ నీ మొగుడు!

—వగ్గర కేరాడు అఘం
నిగ్గరగా అరవకు

మెత్తని పూదారి సుఖం
కత్తిమీద నడవకు

చప్రాసీలా చంద్రుడు
ఆప్రెవ్వూ తిరుగును
ఏప్రెలు స్టూడై ఇనుడు
చుప్రభాత్ అనును

—హాలాహలం కాస్తేగా
సాస్తేగా తాగుడు
దవాసలం సాదాగా
నీదాగా సాపడు.

సలసల మరిగే సలసా!
—వెల స్వాల్పం నరసా!

అహహా!
—ఆహా!

నరుడా నీ నడుడు?

—మధువు వాణి వధువు

కవిత కంటి బిందువు
—అనధి లేని సింధువు.

అబ్బూరి వరదరాజేశ్వరరావు

మూడు గేయాలు

*

I

జగతి బాధా పరిచ్ఛేదము
కవిత శూదా హృదయ స్థైర్యము
నీ విషాదం వట దండుగ
ఈ ప్రమాదం మన పంటుగ.

సందు లోపలి మురికి కాల్వ
అందు మన లాభాల నిల్వ
మూటగట్టుకు పోవలేము
కోటి జన రక్తాగ్రశయము!

ప్రత్యేక మిథ్యాశృంఖలితము
చచ్చువు బాధా సంకలితము
బయిలులోపల స్వేచ్ఛ కలదు
బయట ఋణమ్మయినా వలదు.

ఎందుకూ కొరగాని వాడ!
ఇంక దిగవోయ్ గాలిమేడ
స్వేచ్ఛమాలిన జీవితాలు
పైపై దుమధ్వను వేషాలు!

గగనభాగం వంకచూపు
వెలుగు గ్రహాల మేలిగూడు
వాటి గమనంలోన వెదుకు
స్పష్టి కాయుష్షెంత మటుకు?

తారకావళి పదిగెందుకు?
మానవాళికి కరువెందుకు?
ఉన్న వెలుతురు చాలకనా?
దున్న భూములు పండకనా?

నిద్రితాంధ్ర ప్రపంచానికి
మేలుకొలుపులు తొలిజనానికి
నీపదమ్ముల రేగు దుమ్ము
మాపథమ్మునె నువ్వు నమ్ము!

2

కావనం లేదనం కాలసర్పం భయం
రాదనం భావిలో రామరాజ్య ధ్వజం;
ఏదెలా చచ్చినా యేడ్పుమాత్రం నిజం
సోదరుల్లారా! పస్తుండి చస్తే నయం!

చేదనం జీవితం చేదుకున్నా విషం;
గోదనంవల్ల మీ రోజులే వేస్టు; ఆ
మీద లోకాన్ని ప్రేమించడం కొస్టు; ఓ
గోవరుల్లారా! పస్తుండి చస్తే నయం!

చిన్న స్వేచ్ఛాహవం; నేడు కారాగృహం
అన్నలం తమ్ములం అంధులం అందరం
తన్నిపోకండి సత్యం శవం సుందరం
కన్నుమూసింది మాకంటె ముందే సగం!

దేనికయినా సరే తెంచుకోకండి మీ
బానిసత్వాన్ని కాపాడు సంకెళ్ళు; మీ
మేను జీర్ణించినా మేలి వాకిళ్ళు మీ
మాన సందేశ కర్మాలయాలే సుమా;

3

పద ముందుకు! వెనక ఆపద
ముది కనులకు లేదు కౌముది
గతిలోపలి సలుపు మూగది
పద నేస్తం! కసక ఆపద!

ధర పెంచిన పాటలాధర
వలపించే పసిడి త్రోవల
ఎదగాలికి రేగు పయ్యెద
పద ముందుకు, వెనక ఆపద!

జగమంతా పచ్చి లంజగ
కలవాడికి విప్ప కోకల
మనసెందుకు రోరి వేమన!
పద నేస్తం! వెనక ఆపద!

గతి తప్పిన జనం సంగతి
తల మాసిన తత్త్వవేత్తల
కలరేగిన వెర్రి కేకల
పద నేస్తం! వెనక ఆపద!

కలకాలము పూరి పాకల
వెలలేలిది వూరి కోవెల
మదికయినా కొంత నెమ్మది
పద నేస్తం! వెనక ఆపద!

తరలించకు బ్రతుకు జాతర
పరమాత్మకు విప్పి చెప్పర
కలికాలపు బ్రతుకు టూకలి
గతి తప్పిన జగతి సంగతి!

వాచారఘుర్

దక్కా వలసింది

*

కోడి కూసిన పల్లెకంతా తెలుసు :-
"కండ లరగగీసి పని చేస్తున్నా
పొండికి టీపు దిగటేసిందనీ ;
కొండంత ఆశ పెట్టినా
కుండలు తొంగుంటున్నాయనీ;"

"కరకర పొద్దిక్కగానె
కాషి బుజాన వేసుకున్నా
కోయ గింజలు కొంగులోకే సర్దనీ
కోరింది చూరంగా కొండమీదే ఉందనీ
కుడిబుజ మింతక్కే అదరనేలేదనీ"
కోడికూసిన పల్లెకంతా తెలుసు.

అడ్డమైన వాళ్ళంతా
బొడ్డున మానికం పెట్టుకు పుడుతూ,
అర్ధాతను నోరెత్తకుండా,
అర్ధచంద్రప్రయోగం చేస్తున్నారు.
చెప్పున్న వాడికే చెప్పు మాట వింటుందిమరి

అందరూ చెప్పిన అరచేతి వైకుంఠం
అందుబాటులో లేదని ఆడిపోసికోవద్దు
ఇష్టముండీ సమిష్టిగా పనిచేస్తే
ఇల్లు బంగార మవుతుంది.

నొగలు విప్పేసి కూచుంటే
నోల్లుకునే దేముందిక్కడ?
పగలు రాత్రి అనకుండా పనిచేయాలిగానీ
గుప్పెట్లోని ప్రాణాలు
గుండెలలోకి తోడుకోవడా!

రాజకీయాల రంకులరాటంలో
గంపచాటునేకం కాసేవాడుంటే సరి
ఏరకశుద్ధిలేనివాడు కూడా
పిక్క చేరవేసి జుర్రుకుంటాడు.

నూతులలో మాటలలాగ
సీతులు వినిపిస్తున్నాయి, గాని
అందరూ ఆషాఢభూతులైతే
అనవలసిం దింకెవ్వరిని?

కొందరైనా మంచివార్యున్నారు గనకే
కురుస్తున్నాయి వాన లంటాడు మావాడు;
బోడ్డిద్దుకు పోట్లు మప్పడం దేనికని
'ఏడిశావులే' అనబోయి మానేశాను.

అయినా ఉన్నారు కొందరు
అప్పుడప్పు డావేశంలో
మూరెడు ముందుకు సాగినా
బారెడు వెనక్కి దిగజారుతారు.

ముక్కుకు సూటిగా పోయేవాడు
ఎక్కడో ఒకడుంటాడు నిజం
ఉక్కుపతను లతని మట్టుబా చేరి
అకో రాజకీయ పక్షు మంటారు.

పట్టుమేభైనా సరే
పండించ వలసింది - ప్రజాక్షేమం
ముక్కుపిండి చెబుతున్నాం -
ముకోట్లి ఆంధ్రులకూ.

ఎక్కి తొక్కి ఎంతరాసినా ఇంతే
దక్కవలసింది కూడు, గూడు; గుడ్డ;
ఆపైన చూసుగోవచ్చు
విశ్రాంతి దొరికేపేలుంటే కొంత వినోదం;
అంతో ఇంతో అమృత పర్యాయపద
మైన ఆనందం.

సాధించినదాన్ని చూచి
చంకలు గుద్దుకుంటే కాదు;
చేయనలసిన దాన్ని గూర్చి
చెప్పుకొని సిగ్గుపడాలి.
ముందుకు సాగిపోవాలి గాని
ముడ్డికి కళ్ళెం వేయరాదు.

కొనకళ్ల వెంకటరత్నం

క్రాంతి

★

ఈది నా మెదలిన ప్రాణం
లదె నా పోషించిన ప్రాణం
ఉదయపూర్ణిమ కరగె మంచు
పదవోయ్ రథసారథి! పద...
పదవోయ్ రథసారథి!

మట్టికాపు రన్నా యిది
మణులు పాపుకొన్న కయ్యా!
కానిస ప్రజోపకుల కందసి
ప్రాక్షిమ నివురించు శయ్యా!
పదవోయ్...

ఏ రహస్యములు లేనిది,
ఎవ రెరుగని వింతదారి,
ములు మొలువని గులాబేల
మలచిన పుప్పొడి పధాన,
పదవోయ్...

కొండలోయలో, వసిలో
బండరాయిలో, ఖనిలో
నక్కిన శక్తి లొసంగే
సజరానా లందుకొనగ,
పదవోయ్...

పంచ భూతములార్లారా!
పారదింక మానముద్ర!
మూటగట్టుకొన్న సిరుల్
ముడివిప్పి మరీ కదలుడి
పదవోయ్...

ఏ కోనల జోగినదో
డీకొను బలితపు జీవం!
పూదిన శంఖారవాన
ఉలిక్కిపడి మేల్కొన్నది!
పదవోయ్...

ఉప్పు సముద్రాల లోని
కురికే నదులారా! నిలు
డాగం డాగండే మీ
ఆగడములు సాగవింక!
పదవోయ్...

'నా' 'నీ' సందుల నిలిచిన
నాటి కంచుగోడ పగిలి
కేళ కేళమని కూలుతున్న
పృథ్వివిపయిన్ చౌకళించి
పదవోయ్...

మేల్కొన్న ఏషియా

★

మేలుకొన్న దేషియా!
కోలుకొన్న దేషియా!
యుగయుగాల నిగళ భార
మూపస్పుకొన్న దేషియా!!! మేలు...

రాక్షస రణ క్షేలనక్ష
రంగస్థల మీాయ దిక్షా:
దోపిడి దొరగారికి నై
దొడ్డిదారి నెరువ దిక్షా; మేలు...

తన చేతులనే తన కురి
తగిలించినవాని గుర్తు
కుమిలే బానిస బ్రతుకుల
కుదుళ్ళలో నదలి మెదలి - మేలు...

తన మేలొాకని భుజాలకు
తొాచ్చి మనిషి నీడ్వాదిక్షా:
తన సిరి తన గొాట్రికొాసనై
తళుకున మెారిపించు నిక్షా: మేలు...

పండెపు పొాట్ల కాలి
బంతిొాలె చొాల్ల దిక్షా,
బంతిని నడిపే ప్రజ్ఞా
బలము గెచ్చుకొన్న దిక్షా; మేలు...

నరర క్తపు లోతులలో
నక్కిన రాకాసి పొా!
అమృత శాంతిపురుషుని కిటు
నవతరణ ముహూర్తవేళ !! మేలు...

ఏల్చూరి సుబ్రహ్మణ్యం

అప్పుడు తెలిసింది

*

వెలుతరుంటే చంటివాడు నిద్రపోడని దీపాలు
మలిపేసి అరుబయటకొచ్చి పడుకున్నా కళ్ళు మూతపడలేదు:
ఇంతకు మునుపు దీర్ఘంగా సాగిన నీడలు పిలిస్తే వచ్చిన నీలలాంఛనుడు,
పిండి ఆరబోసినట్టు అంతటా వెన్నెలలు కమ్మరించనా ఎంతకూ
నలుపు విరగక ఊడలు దిగజారుస్తున్న చెట్లను జూచి కంటతడి
బెడుతున్నట్టు,

బొట్లుబొట్లుగా పడుతున్న మంచుకు నా పక్కంతా తడిసినప్పుడు,
అంధ్ర మహాభారతావనికి శరత్సమాగమ మైనట్టు
వెన్నిట్లో వెన్నలా కరుగుతున్న మనస్సునిండా పడుతున్న రంగురంగుల
ముద్రలు
పారుస్తున్న 'రజితలోక కవాటాల చప్పుళ్ళకు ఉలిక్కిపడ్డాను;
అప్పుడు తెలిసింది. ఇది కలగాదని, కల్లగాదని!

పాదరసపు పూత పూసినట్టున్న నామనస్సు
ఆలోచనా వల్లికల నడుమను అవర్తాలు తిరుగుతూ ఉంటే
విచ్చుకున్న కలువల మధ్యన హంసలా విహరిస్తున్నాడు చంద్రుడు!
చిమ్మగిలిన కన్నులతో ఒడలి పులకల పొరలు విప్పుకు చూచినప్పుడు,
పడమటిముద్ద కూరుపు రెక్కతొడుగుతున్నది, ఎర్రటి దానిమ్మ పువ్వు!

అప్పుడు తెలిసింది నాకు సర్వము అందని అపురూపం కోపు
మన పిల్లలు, వెన్నెల దండ మధ్యన గుచ్చి నాట్యం చేసే వారని;
నేను మనం గానే సుఖాలనుకొంటున్నది
మన పిల్లల వేషభాషా రంగస్థలాలు, వీధుల్ని మించిన నేరగాళ్ళు –
—దేవుడి పాదులు!

బాలగంగాధర తిలక్

ఆర్తగీతము

*

నా దేశాన్ని గూర్చిపాడలేను; నీ ఆదేశాన్ని మన్నించలేను;
ఈ విపంచికకు శ్రుతి కలుపలేను;

ఈ కోజు నాకు విషాద స్మృతి; విధి తమస్సులు మూసిన దివాంధరుతి;
నా యెడద మ్రోడయిన ఒక దుస్థితి;

నీ కొత్త సింగారమ్ము వలదు; ఉదాత్త సురభిళాత్త శయ్యా సజ్జితమ్ము
వలదు; రసప్లావితము వలదు;

చిత్ర శిల్ప కవితా ప్రసక్తి వాంఛింపను; తత్వసూత్ర వాక్ప్రేమ చలిం
పను; సుందర వధూ కదుష్ణ పరిరంభముల రసింపను;

గత చారిత్రక యశఃకలాపమ్ము వినరింపకు; బహుళ వీచానేక గాథా
సహస్రమ్ము వినిపింపకు; ఇంక నన్ను విసిగింపకు;

నేడు నేను కన్నీటిచుగాకరగిన గీతికను; సిగ్గుతో రెండుగా చీలిన నెమురు
బొంగును; మంటలో అంతరాంతర దగ్ధమైన బూడిదను;

నీ నవ నైవమునకు; కింద మానవునకు జవాబు చెప్పవలసిన వాణ్ణి; రాత్రి
ముఖరుదిత బాధా కంకనాళాన్ని;

ఈకోజు నేను మూసినదేమి? విధి యిన్ని కత్తులను దూసినదేమి,
జాగృతి నేతి వాదరల రుధిరమేమి?

నేను చూశాను నిజంగా అకలితో అల్లాడి మ్రగ్గిపోకింద మరణించిన
ముసలివాణ్ణి;

నేను చూశాను నిజంగా నిరంధ్ర వస్త్రాన వంశానకింద నింపుచూలాలు
ప్రసవించి మార్చిలిన వృశ్చికాన్ని;

నేను చూశాను నిజంగా తల్లిలేక తండ్రిలేక తిండిలేక ఏడుస్తూఏడుస్తూ
ముంజేతుల కన్నులు తుడుచుకుంటూ ముడుకి కాల్వ పక్కనే నిద్రిం
చిన ముండేళ్ళ పసిబాలుణ్ణి;

నేను చూశాను నిజంగా పిల్లలకు గంజి కాచి పోసి తాను నిరాహారుడై
రుద్ధ బాష్పాకలిత నయనుడై ఆఫీసుకి వచ్చిన వృద్ధుని, పూర్వా
వీరన్ని;

నేను చూశాను నిజంగా ఓయగ్రస్తభార్య యిక బ్రతకదని డాక్టరు
చెప్పినపుడు ప్రచండ వాతూలహతి నీపశాఖివలె గజగజ వణకిపోయిన
అరక్త అశక్త గుమాస్తాని; అయిదారుగురు పిల్లలు గలవాణ్ణి;

నేను చూశాను నిజంగా మూర్తీభవత్ దైన్యాన్ని; హైన్యాన్ని; ఉబ్బి
తాగ్రు కళ్లోల సీరధుల్ని; గచ్ఛత్ శవాకార వికారుల్ని;

ఇది ఏ నాగరికతకు ఫలశ్రుతి? ఏ విజ్ఞాన ప్రకర్షకుపక్రతి; ఏ బుద్ధదేవుని
జన్మభూమికి గర్వస్మ్రతి:

ఇంక నన్ను నిర్భంచంచక నేస్తం! ఈ రాత్రి నేను పాడలేను; ఈ
కృత్రిమవేషాన్ని అభినయింపలేను;

మానవత్ లేని లోకాన్ని స్తుతింపలేను; మానవునిగా శిరసెత్తుకు తిరగ
లేను; ఈ నాగరికారణ్య వాసం భరించలేను;

ఒక్క నిరుపేద ఉన్నంతవరకు; ఒక్క మలినాగ్రుబిందు వొరిగినంత
వరకు; ఒక క్లేశం ఆకలి కనలినంతవరకు;

ఒక శుష్కస్తన్య నిస్పీడిని క్షుధార్తి నేస్తం పసిపాప ఉన్నంతవరకు;
ఒకతల్లి నీరవాగ్రోశరవమ్ము విన్నంతవరకు: ఒక క్షతదుఃఖితహృదయ
మూరడిల్లనంతవరకు;

నా నాగరికులార నింక నేస్తం, నేను గాయకుణ్ణికాను: ఈ సిగ్గులేని
ముఖాన్ని చూపించలేను;

ఈ గుండె గూపుపట్లు ఎక్కడో కదిలినవి; ఈ కనులు నరదాలై పారినవి; ఈ కలలు కాగితపు పేలికలై రాలినవి;

ఈ ఆర్తి ఏ సౌధాంతరాలకు పయనింపగలదు; ఏ రాజ్యేయ వేత్త గుండెలను స్పృశింపగలదు; ఏ భోగవంతుని విచలింపచేయగలదు; ఏ భగవంతునికి నివేదించుకోనగలదు...?

ప్రార్థన

★

దేవుడా,

రక్షించు నా దేశాన్ని

పవిత్రులనుండీ, పతివ్రతలనుండీ, పెద్దమనుష్యులనుండీ, పెద్దపులులనుండీ, నీచుల దొండు నాల్కలుసాచి బుసలుకొట్టే నిర్హేతుక కృపాసర్పాలనుండీ, లక్షలాది దేవుళ్ళనుండీ, వారి పూజారులనుండీ, వారివారి నిరంకుశ ప్రతినిధులనుండీ, సిద్ధాంత కేసరులనుండీ, సిద్ధులనుండీ, శ్రీ మన్మద్గురు పరంపరనుండీ.

దేవుడా,

నలభై కోట్లు మనుష్యుల, ప్రాణంవున్న నిజమైన మనుష్యులతో నిండిన

దేశం నాది

అకృత్రిమ బాధలూ ఆందోళనలూ సమస్యలూ విరివిగా ఉన్న విచిత్ర

సౌధం మాది

కడుపు నిండుగా ఆహారం, గుండె నిండుగా ఆశ్లేషం, బ్రతుకుపోడుగునా

స్వతంత్రం

కొంచెం పుణ్యం కించిత్ పాపం కాస్త కన్నీరు మరి కాస్త సంతోషపు

తేనీరు

చాలు మాకు తంత్రీ-నరదాగా నిజాయితీగా జాలిజాలిగా హాయి

హాయిగా బతుకుతాం

మాకు నటనలు వద్దు - మా చుట్టూ కపటకోటలు వద్దు - గొప్పలూ

గోసాయి చిట్కాలూ వద్దు

దేవుడా,
కత్తి వాదరకు తెగిన కంఠంలో హఠాత్తుగా ఆగిన సంగీతాన్ని వినిపించు
చరిత్రపుటలలో నెత్తురొలికి మాసిపోయిన అక్షరాల స్వరూపం వివరించు
రహస్య సృష్టి సానువులనుండి జారిపడే కాంతి జలపాతాన్ని చూపించు
ఒక్కసారి కనికరించు;
చావుపుట్టుకలమధ్య సందేహంవంటి జీవితంలో నలునైపులా అంధకారం
మంచి గంధంలాగ పరిమళించే మానవత్వం మాకున్న ఒకే ఒక్క
అలంకారం
మజిలీకి మజిలీకి అలిసిపోతున్నాం, మలుపు మలుపుకీ రాలిపోతున్నాం
దేవుడా,
అనురాగ తల్పాలమీద స్వప్నాల పుష్పాలు జల్లుకొని
హాయిగా చల్లగా కాస్సేపు పరుండడానికి అనుమతించు తండ్రీ.

యీ రాత్రి

—o—

యీరాత్రి సామిదగ్ధమయింది
ఈ ధాత్రి నిస్తబ్ధమైఉంది
హేమగాత్రి! నీ చరణ మంజీరం
నిస్వనింపదు
నా లోపల ఆశామందారం
కిసలయింపదు.
గాలిలేని ప్రకృతి యోగిలాగ రోగిలాగ
మూల్గుతోంది
కాలు విరిగిన ముసలికుక్క దీనంగా
మొరుగుతోంది

తరతరాల నిస్పృహ నన్నావరించుకొంది
చరాచరాలు తాకిన నీ మూర్తి ముడుచుకొంది.

యుద్ధంమీద యుద్ధం వచ్చినా,
మనిషిగుండె పగలలేదు
మనిషిమీద మనిషి చచ్చినా,
కన్నుతుదల జాలిలేదు
నాగరకత పైలవడిన దుప్పటిలా
నాకందని ఎదో రహస్యం నన్ను
నశం చేసుక్కంది.

పాముకోర డేగకెక్క యీకాలానికి చిహ్నం
ప్రాలతేనె నెమలికెక్క ఒక మిథ్యాప్రమాణం
నాప్రవృత్తి పసుపువన్నెల పెద్దపులిలా
పరచుకొంది
ఏదో విపత్ దూరంగా మబ్బులలో
దాగిఉంది.

ఈ రాత్రి సామి దగ్ధమయింది
ఈ ధాత్రి నిస్తబ్ధమై ఉంది
హేమగాత్రి! నీ చరణమంజీరం నిస్వనింపదు
నాలోపల ఆశామందారం కీసలయింపదు

సోమసుందర్

అమృత వర్షిణి

*

ఈ ఉదయాచల సానువ్రులంచున
ఏవో గీతులు వినిపించెన్
నామది లోపలి వలపులలో నవ
రాగజ్యోతులు స్ఫురియించెన్.

నాహృదయంలో సుమ సదనంలో
కవితా భ్రమరము రుతియించెన్
మానవజగతీ పాంథశాలలో
మధుర హాసములు చెలరేగెన్.

పురా ప్రపంచ ప్రమాద కారక
హిరణ్యగర్భలు తుదముట్టన్
ఘన సంకల్పులు నసుమతి మిత్రుల
హృద మనోరథ మీడేరున్.

మధ్యందిన మార్తాండ తేజమున
మానవ మస్తిష్కము మెరసెన్
దూరపు భూరేఖలలో రోచులు
దోబుచులాడుచు జృంభించెన్.

సాయంసమయ సమీరముతోడ
విహాయస కామిని పులకించెన్
నవోషవలె ననుసిగ్గుల బరపిన
యామిని దరహాసము తోచెన్.

విచిత్ర వర్ణిత చేలాంచలముల
గుసగుసలేవో గుబులుగొనెన్
పదుగురు పడతుల పకపక నవ్వులు
సైకత తటముల మార్మ్రోగెన్.

మామక మానస సరోవరమ్మున
పుల్ల రసోత్పల ముదయించెన్
మామక హృదయాంబర ప్రభాసిత
మహేంద్రచాపము మరులుగొనెన్.

నా కవితా హృదయాంబుధిలో తరు
ణారుణ సందేశము తరలెన్
నవ మానవసుస్వాంతసీమలో
ప్రశాంత మాధురి ప్రసరించెన్.

"గాఢ తిమిరమయ పథమున్నది అను
హేమంతమునకు కొనిపోవున్
తెరపి వెన్నెలలు కురిసిన పథమిటు
వసంత ద్వారము తెరపించున్!"

జగన్మాత హృదయామృత కౌముది
విగతాశలపై వర్షించెన్
నరనారీ హృత్ క్షేదారమ్ముల
ప్రసన్న సుస్మేరము విరిసెన్.

త్రోజం

★

గుండెల్లో జాజ్వల్యమానంగా వెలుగుతూ వెలుగులుతున్న పురాణపురుషు
పవిత్రస్మృతుల సోమరసంతో బలంతో అచంచలంగా పోషిస్తున మన
పీఠులు సమాధిజొచ్చిన నాటనుంచి

స్వార్థమూన కార్యాలను సమిధలుగా ఆశయాల హోమగుండంలో
వ్రేల్చి బ్రతుకు విదంచగల్గిన పవిత్ర కళను మనం సాధించిననాటినుంచి
తీక్షణమైన ఎండలో నడుస్తున్న బాటసారి దూరాన గల చలివేంద్ర
చల్లని నీడలుచూచి చేరి విశ్రమింపవలెనను కుతూహలంతో ఆశగా
సారెసారెకు తన్ను తాను హెచ్చరించుకుంటూ గబగబ అడుగులిడు
మనస్థితిని మనం అభ్యసించిన నాటినుంచి
బురదలో దిగబడి పోతున్న కాళ్ళ నూడలాగుకొంటూ ఊబిలో
చాటుగా దాగిన దొంగముళ్ళు పాదాలకు గ్రుచ్చి సలిపి బాధిస్తున్నా
సహిస్తూ అతిచేరువగా కనిపించే అద్దరి గట్టును చూస్తూ ఆశిస్తూ దేహ
భారాన్ని ఈడ్చే పరిస్థితికి మనం అలవాటుపడిన నాటినుంచి
పారంపర్యంగా మనలను పీడిస్తున్న శాపాహతి కోపానలజ్వాలల దాకు
టుకై మానవయత్నాల పవిత్ర సలిలాన్ని మంత్రజలాన్ని చల్లి మనం
పురోగమించుటకు సన్నద్ధమైన నాటినుంచి

నార్ల చిరంజీవి

వేడికోలు

★

పందిరిని లేమల్లె
పరిమళించిన రేయి
మంచుసోనలు కురిసి
మత్తిల్లినది రేయి
నెళ్ళకోయి
నువు సఖా!

పసిడి వెన్నెల జాలు
పరచుకొన్నది తోట
వొంపులను పూలతో
నింపుకొన్నది కాట
వెళ్ళకోయి
నువు సఖా

అనురాగ రాగాలు
వినిపించు నెలయేరు
అనుపద మ్మొక వింత
కనుపించు ననియేరు

వెళ్ళకోయి
నువు సఖా!

నిముడించె చందురుడు
నిముడించె తారకలు
సోలినవి మెల్లగా
పూల కన్నెలు కూడి
వేయూరు మ్రొక్కులిడె
వెళ్ళకోయి నువు సఖా!

శుభకామన

ఈ దక్షిణ పవన మిటు
ప్రదక్షిణము జేయుగాత!
ఈ దక్షిణ స్వీకరించి
ఎల్ల మనసు లుప్పొంగుత!

ఈ కుసుమ పరాగ మిటు
ఎగసి జల్లు లాడుగాత
ఈ జల్లుల నోలలాడి
ప్రతి కావ్యము సిద్ధించుత!

ఈ చివురుల గుసగుస లిచ్చె
వాచవి చవు లూరుగాత
ఈ రుచు లానిన పెదవుల
ఎల నవ్వులు చిన్నరించుత!

ఈ కవితోపాసి యిటు
ఈ పాటలు పాడుగాత!
ప్రతి సంధ్యా రసనల్లరి
పల్లవిలో మతియించుత!

దాశరథి

రావణవనం

★

రావణుని ఉద్యానవనం నందన వనాన్ని మించుంది;
నందనంలోనైనా ముళ్ళుంటే వుండవోచ్చు గానీ
ఇక్కడ మోజాలొక్కటైనా ముళ్ళు లేకుండా మొలిచింది.

ముళ్ళు మొలిస్తే రావణుణ్ణి చంపే దేస్తాడని మహాభయం;
అలాగే పూలు పూయకున్నా చంపే దేస్తాడు;
ఎప్పుడూ పూలు పూస్తూండడమే రావణుడి ఆశయం.

అతనికి ఉద్యానంలో అన్ని నెలలూ వసంతమే ఉండాలి;
వర్ష కాలంలోనైనా సరే మామిడి చెట్లూ వేపలూ
ఎప్పుడిలాగే చక్కగా పూలు పూయాలి; పండ్లు పండాలి.

అవసరంలేని జ్ఞాపకాలు నాగజముల్లు లంకలో మొలవ్వు;
పచ్చని ఆకుల్లో సైతం పసందైన పరిమళాలుంటాయి;
మొగిలివనంలో నాగసర్పాలు జనాన్ని కరవ్వు.
సాయంత్రంపూట వాహ్యాళికి రావణుడు వస్తాడు;
పొద్దుతిరుగుడు పువ్వు సూర్యుణ్ణి వదిలేసి అతనివైపు చూస్తుంది;
రావణుడు మరి సాయంత్రంపూట తూర్పువైపు నడుస్తాడు.

అసలు సూర్యుడే రావణుణ్ణి చూచి భయంతో ఆగిపోడూ!
ప్రకృతి సమస్తం అతనికి ఏనాడో దాసోహం అంది;
రావణుడు బ్రహ్మాండం అంతా పట్టేసిన సైంటిస్టు అనాడు.
అయితే ఇదంతా జరుగుతోంది భయంతోనే కాని భక్తితో కాదు;
ఎందువల్ల ప్రకృతికి రావణునిమీద భక్తి లేదంటారు?
దానికి కారణం ఒక్కటే. రావణునిలో హృదయం లేదు.
అదను చూచి దెబ్బ కొట్టాలనుకుంటోంది ప్రకృతి.
ఇంతలో వచ్చింది సీతా మహాదేవి బండీగా.
తీవెల్లో పూవుల్లో తావుల్లో అన్నిట్లో కలిగింది వికృతి.

కోరుగబడింది రావణునిమీద ప్రకృతి అనాడు,
వసంతాడు వెళిపోయాడు, శాశ్వత శిశిరం ఆవరించింది;
ఇప్పుడు మామిడుల్ని పూయమని రావణుడు శాసించలేడు.

సీతతో కూడా అన్ని చెట్లూ
మంచు కన్నీళ్లు కార్చాయి;
అమెలాగే అలంకార రహితంగా
దుఃఖంగా ఉన్నాయి;
అమె కోసం మొత్తని ఆకుల్లో
చల్లని శయ్య పరిచాయి.

అచుంబితం

★

ముద్దుగుమ్మ మల్లె మొగ్గ
మాదిరిగా నడచి రా
నిశ్శబ్దం ఎరుగనట్టి
నిమ్నగ వలె నడచి పో.

చేదగు కన్నీటిని బొట్లు
చిందిన చప్పుడులు విను
వాదింపగరాని మనసు
పరవాదిని లోతు కను.

మూగి పుస్తకాలలోన
రాగాలను పాడుకో
గాలివోలె కనుపించే
ఆలోచన వాడుకో.

కడుపులోని దుఃఖంవలె
కరుళ్ళెత్తి పడెడు కడలి,
పచ్చని లోకమును చెరప
నచ్చెడు వైశిర పిశాచి.

వెదుకు పొదలలో జొరబడి
రొదలిడు మలుసంజ గాలి
గాలికంటె తేలికగా
కదలెడు కవిమనసుజాలి.

భీముని గదలా బరువై
భీభత్సూర్చు భుపి శాపం
రామని బాణానికంటె
ప్రబలమైన జన కోపం.

ఆకులేని మోదుగుపై
కాకలెత్తు పూమంటలు
ఎరువులేక నీరులేక
ఎగసివచ్చు ఎదమంటలు.

మనసున కనరాని రూపు
మాటకు వినరాని ధ్వని
తల కందని క్రొవ్వాసన
బుద్ధి కందనట్టి యొత్తు.

ఆలోచనలంత తేత
వైన అంగుళుల కోసలు
స్పర్శింపగ లేనంతటి
పలచని అర్థాల ఒడలు.

కోర్కెలు చుంబించలేని
కోమలి ఆశల పెదవులు
గగనము మాత్రమె దర్శిం
చ గల విశాల మనస్సులు.

ఉగాదిలో దీపావళి
కాముడి పున్నమకు వాస
భాద్రపద మహాంధకార
పక్షములలో చిలుక పిలుపు.

రత్నాల్లో నాగ్నిరాళ్ళు
మ్రోళ్ళు బలుకు బాటలంద
అప్పు డప్పు డవి పూయుట
మరల అంతలో మాయుట.

తలలు వాల్చియున్న జనం
గళాలెత్తి పాడుట
కదలలేని ఎద నెమళ్ళు
కండ్లు విప్పి ఆడుట.

మట్టి ఆకుపై విష్ణువు
మాదిరి శబ్దమున శక్తి
సముద్రాన పాలనోలె,
సరిగమలో సంగీతం.

మనకున్న నిఘంటువులు
పిననట్టిది కననట్టిది
నదితరగలలో భావుకు
మదిలోపలి వింత పలుకు.

మెట్లులేని మేడమీద
మేలి నీలి ముసుగు తీసి
నవ్వే అందాల తరుణి
నవ శారద నిశాశశి.

ముసలి భాస్కరుని చూపుల
మసకలలో తప్పిపోయి
కనుపించని కాలాంశం
కవిచూపుల కనుపించుట.

అర్థమగునె సగం సగం?
అచుంబితం మనోజగం
అందుకొరకె కలం ముక్కు
నందు సంచుచేసుకో.

పవళించుము నీలో నీ
వెనరిని మేల్కొల్పబోకు
విచ్చిన ఎద కంటిచూపు
విశాలమై క్రమ్మనీ.

గంగినేని

ఎర్రసముద్రం

★

అర్ధరాత్రి ఆవలిస్తోంది
పసిపాప పసి కోరిక
బూడిదని స్పర్శిస్తోంది!

గూళ్ళువీడి గుడ్లగూబలు
భయాలని చేత పట్టుకుని
తమిస్రాలపై సంచరిస్తున్నాయ్!

కాలి కూలిన వృక్షాలలా
పడివున్న బిచ్చగాళ్ళమధ్య
నవ్వుతూ మృత్యువు నర్తిస్తోంది ;

వీధిమొగలో ఎర్రని గాయంలా
నిలబడిన విషకన్య
క్రొంగ్రొత్త దోషాలని స్వీకరిస్తోంది !

నక్షత్రాలు నిశ్శబ్దాన్ని పల్కరిస్తున్నవి
రాజుతున్న పగ పొగలా
రహస్యంగా వ్యాపిస్తోంది !

నడుస్తున్న సి. ఐ. డీ. లు
పద్యాలోని హృదయాల
గలగల విని వులిక్కిపడ్డారు !!

పదుల పాదాలు మోయలేక
బానిసలు గుండెలు పిడికిట
ధరించి సమరం ప్రకటించారు !

తరతరాల అనాథ అభాగ్య
జీవితాలతో నిబిడమైన
ఖేద సముద్రం ఇంకి పోతోంది !

దినగండాలు దాటలేక
దరిద్ర మహాజనావళి
మండే రణజెండా ఎత్తినది !

ఆకలితో ఎర్రబడిన హస్తాలు
రాక్షసుల శిబిరాలపై
హాలాహలం వర్షిస్తున్నయ్ !

పృథ్వీనదనం కమ్మిన
అజ్ఞానపు మంచు తెరలు
మెల్లగ విడిపోతున్నయ్!

ధరణీగర్భం నిండిన
అశాంతి అగ్నిపర్వతాలు
చల్లగ ప్రయ్యలవుతున్నయ్!

కేపు చేరు నరుల మజిలీలు
కారాగారాలు శిక్షాపత్రాలు
శాసనాలు ప్రాస్తున్నయ్!

సకల లోకాలు కుసుమించిన
శాంతిశ్రీ మోళ్ళు చిగిర్చాయి
ఎడారులు పచ్చబడ్డాయి...!!

బైరాగి

మేలుకొన్నవాడు

★

నడిరేత్రిని మేలుకొన్నవాడెవ్వడు?
దివ్వెల నమ్మిక లేమి, నీడల కుట్ర,
చికిలుల మెతకబుద్ధి, ఎవ్వరి కెరుక?
గోకిలా అలికిడి లేని గదిలోపల
ఎందుకు పడిన్లా వెలుగు మరక?
గచ్చుబిగువు విచారాల పచారుల నల;
చిక్కువ పిట్ట ఎగురలేని గడ్డి పరక.
ఎప్పుడు కర్ణశూలమందన్న?

పెల్లివారి మకొక బ్రొద్దు, ఏముంటుంది అంతకన్న ?
గాలికబురులు విన్నవారు ఇట్లో ఎందుకు నవ్వారు?
చీకటుల సముద్రంలో జాగారపు చిల్లు పడవ,
సోపానాలు లేని ఉదయశైలారోహణలో శ్రమ,
ఇల పేరుకొనేందుకు చిరువెలుగుల పీలికల నడవ,
ప్రతినిముసం ఎవరో తలుపు తడుతున్నారని భ్రమ.
శూన్యమేధాగృహం మధ్య పిరికితలపుల ఎలుకలపరుగు.
కుక్కల మొరుగు కేకలిడే మేనపు దుప్పటి చిరుగు.
ఎవ్వరి కర్థమౌతుందన్న, మేలుకొన్నవాడికన్న ?
నడిరేతిరి తోడెరుగదు, జాగారం జోడెరుగదు,
ఉన్నారెంతోమంది, నిదురిస్తున్నారంతా,
ధన్యులు వారు, వారెరుగరు ఏచింతా.

వారికే దీర్ఘయామిని ఒక నిద్రా మధురక్షణా,
ఈ తమసాసంకట యాత్ర వారి నల్లకలువల తూగు
టూయల
కెప్పల మొగమల్ మడుగులొత్తిన పథపు విహారణా,
కాలహరణం

వారి జగతి నైతరిణి తట్టి కావల
కాని ఈ కూడని వేళ యీ మేలుకోజేసేది,
సిరాభ్యని రెప్పల జేబుల్నించి నిద్దుర పద్దు కాజేసేది
ఆ మహత్తర ప్రేరణ ఏది?
అవమానం, అభిమానం, జ్ఞాపకాల కంటకాల ఉపనానం?

అనాకర జీవితాల కలుష మలిన పరిధానం?
ఇనైనా ఎందుకు మేలుకోవాలనలు ఈ నిశీథంలో?
జగత్తంతా నిదురిస్తోంది
'యా నిశా సర్వభూతానాం, తస్యాం జాగర్తి సంయమీ,

ఒకేఒక్క తెల్లని చుక్క ఈ మసిలో
ఎవరు కోరరు నిద్రా నీల మానసంలో స్వప్న నౌకల
అభియానం?
తరంగాల కోమల పర్యంకంపై శ్వాసల పతనోత్థానం?

కాని ఇచట ఎవరో ఒకరు మేలుకొనక తప్పదుగదా?
అనాగతుడు అభ్యాగతుడె అడుగులసడి వినబడినపుడు,
తలు పెవ్వరు తెరుస్తారు? ఎవ్వరు పలుకరిస్తారు?
శాంతి ఉండబోదు సదా, తొలివెలుగుల తెలిరేకలు
విడివడినపుడు

ఖండిత గీతగళ మెత్తే చారణు డెవడు?
విచ్ఛిన్న నైశసైన్యపు ప్రాణావశిష్ట భటుడు,
ఆగ్రేసరుల ప్రథమ దూత, ఆమిషాస్థుల పతనోన్ముఖి
సేతువుమీద ఉదర్కపు ఊహోద్భటుడు
అపు డెవరు అడుగుతారు అత డెవడని
నడిరేతిరి మేలుకొన్న వాడెవడని?

సి. నారాయణరెడ్డి

కాలం పిలుస్తున్నది

*

కాలం కేలెత్తి పిలుస్తున్నది.
కంకాళం లేచి నడుస్తున్నది.
పొగచూరిన బ్రతుకులతో
పోగిలిన నరజాతి ధరా
గగనాలకు వంతెన కడుతున్నది.

సమరాలకు సమాధి అవుతున్నది.
శాంతికి పరిణయం జరుగుతున్నది.
విషదంష్ట్రా విముక్తమై
విశ్వంభర కార్తీకపు
వెన్నెల్లో జలక మాడుతున్నది.

నెనకచూపు ప్రక్కనుడుచుకొన్నది.
ముందుచూపు రెక్క విప్పుతున్నది,
చివికిన తాటాకు పుటల
చెరిగివేసి చరిత్ర బం
గర చిగురాకులను తొడుక్కున్నది.

శ్రమశక్తికి విలువ పెరుగుతున్నది.
జనహృదయం బలం పుంజుకున్నది.
గిడిజనుడే పురజనుడై
ధర్మా చక్రమును త్రిప్పే
తరుణారుణకాలం వస్తున్నది.

పాలిమేరలు తుడుచుక పోతున్నవి.
సరిహద్దులు ముడుచుక పోతున్నవి.
గాలివోలె, పరిమళాల
జాలువోలె భిన్నదిశా
పాథికి కొంగులు ముడివడుతున్నవి.

విషపానం

*

నన్ను త్రాగనిండు విషము
నా కవియే జీవ రసము.

కాకోల మ్మనుకొందురో
కాదు కాదు; గుత్తులుగా
పండిన చీకట్ల పిండి
వడబోసిన రాగరసము.

తుమ్మెద సుల్తానుల పద
ఘూర్ణినైన నోచుకోని
పూచిన ఉమ్మెత్త పువ్వు
నా చషకము నా చషకము.

నాటి గరళకంఠునితో
పోటీ చేయుటకు గాను.
సోక్రటీసు సరిబంతిని
చోటు గడించుటకు గాదు.

వింత మాధురులకు మరగి
వెన్నెల చిండ్లంపై ఒరిగి
జృంభవించిన బ్రతుకున
సన్నని మంటలు లేపగ.

మదిరాక్షుల పెదవుల గల
మధుశాలలలోన తిర్గి
మత్తిల్లిన చూపుల కీసు
మంత చేదు రుచి చూపగ.

ఎల్లరికీ విషము మృత్యు
హేతువనుట వెర్రిమాట
గుండె గట్టిదైన కాల
కూట మమృతమై పోదా?

నాకెందుకు ముద్దగట్టి
నట్టి యీ పసిండి బ్రతుకు ?
ప్రతిక్షణము దీప శిఖా
ప్రతినిధిగా జీవింతును.

ఈషణ త్రయమ్మున కో
స్కింత మనసు మొగ్గలిన
ఆత్మను మాత్ర మ్మొక స్నే
హ ప్రపగా వెలయింతును

సందె గద్దెపై గొండిలి
సలిపెడు వెల్తురు నీడల
భ్రూ వల్లీ స్పందనముల
లో విశ్వస్థితి గాంతును.

నన్ను త్రాగనిండు విషము
నాకదియే జీవరసము.

రమణారెడ్డి

యుగోగ్ర మురళి

*

నమస్తే అన్నయ్యా! భావనా శంఖం పూరించి
అదృశ్య హస్తంసారించి, నిన్ను
ఆదర్శాన్ని, నేను యథార్థాన్ని
ఆలింగనం చేసుకొంటున్నాను;
అమావాస్యనుండి బయల్దేరదీసి లోకాన్ని,
అక్షీణ పూర్ణమి వైపుగా నడుపుతున్న నిన్ను
శాస్త్రిమేధస్సుని, నేను కళాహృదయాన్ని
అభినందిస్తూఉన్నాను;

చీమిస్తావా నా మాట విని? నువ్వొక ఉన్మత్తుడవని
కుమతులంటే సహిస్తావా? క్రాంతదర్శివి
నిన్ను, కనులున్న కబోదులం
మేము అసూయపడుతున్నాము;
కామనలకు స్థూలరేఖలే కనిపించే మాకూ,
సూక్ష్మాంశాలన్నీ జతచేసే శిల్పివి నీకూ
రాశీ గుణమూ భేదిస్తున్నై!

మా తలల్లో గుజ్జువి, అఖాతంమోది రజ్జువి.

వర్తమానం చరిత్వానికి సుయోచనం నువ్వు
భూతాన్ని పోదోలి అనాగతం అనిమ్మ-రిస్తావు
చరిత్ర ఏనుగు కుంభస్థలాన్ని
అంకుశమై పొడుస్తావు;

మస్తుకూ పస్తుకూ కార్య కారణ విజ్ఞానం మూకు చూపి,
పాప పాతాళ కూపంలో దిగి
దాగున్న సౌజన్య సామర్థ్యాల
సువర్ణ పాత్రలు బయల్పరుస్తావు;
విషాద రాహువు గ్రసించని సౌఖ్య సుధానిధిని దించుతున్నావు,
వేడికి విడాకు లిప్పించి
వెలుగును, ముళ్ళులేని గులాబిని,
రాగల తరాలకై సాధిస్తావు;

పాషాణం పొదుగు పిండి పయస్సు కురిపించాలని,
ఎడారి గొడ్రాలికి పంటలు పుట్టించాలని
నదుల గతులు శాసించి, గిరుల హింసించి
ప్రకృతిని పాలిస్తావు.

వైద్యం గుండెలో కొన్నెత్తుటి వూటవి నువ్వే నటయ్యా?
నువ్వేనా అన్నా
లోకం దుఃఖం వార్నిధివిూది
ధైర్యం వారధివి?

పీనుల గాణువకు మొగదారువి నువ్వే కదూ?
ఊహూఁ, చెప్పు, నువ్వే కదూ
అక్రమం పర్వతాల నక్కిన
రెక్కలు తుంచే వజ్రివి?

గమిష్టి చైతన్యం లోనుంచి బోధల కాలవలు తీసి
అజ్ఞానం చవిటి పర్రలు తడిపించి
మట్టికి సారం పట్టించి
పదనెక్కించే పౌరుష జలానివి?

సమూహం శల్యాకారానికి కొండ కండలు, నది నెత్తురు
గని నాడులు, పని సత్తువ
కళ గుండె, శాస్త్రం మెదడు
చేకూర్చే విశ్వకర్మవి?

మరి కదలి వావేం చరిత్ర రంగం మీదికి?
చాలదూ చీకట్లో దశాబ్దాల తారట్లాట?
నిరాదరణ ఆవరణంలో
అపనిందల కబంధుల నలిపివేత?

బార చాపవేం వ్యూచలవలె సాగిన రెండు చేతులు?
విప్పుకో నీ ఛాతీయొక్క విరివి!
సాగించు ముందుకు కాలు,
అన్యాయం కంఠతలం మీదికి!

అవిగో పనిముట్లు మేళాలూ తాళాలు
అరుగో అర్ధవస్త్రులూ అనర్థాల పుత్రులూ
కుచేలుని సంతూ దుర్వాసుని గుంపూ
వీళ్ళో లిస్తున్నా రిప్పుడు;

అవిరై పోయింది చూడు ఇంతలో దాష్ట్యం
ఆహ్వానిస్తున్నారు నిన్ను ధాత్రీజనులు,
సుస్మితులు, స్థిర సంకల్పులు,
విజయసారథులు, సహచరులు.

కానీయ్, అలిసి పడుకొని వుంది చరిత్ర, లేపి
ఆ తాబేలును కుందేలుగా చేసేయ్
మాంద్యం బలిసిన సంగీతం మీదుగా
ఊదు యుగోగ్రమురళి!

రోసిపో, సావాన్యభణి ఘటసల కొలిమి దగ్గరకు,
సమ్మెల సమ్మెట పోట్ల దిగుసకు,
చక్కల రచ్చబండల వద్దకు,
సిజం చెరిగే గ్రీష్మగగనం కందకు!

కుబ్జను కాలితో మెలిచి రమణిగా మారుస్తావు
నొప్టిరాతల పరువూ పవరూ తుడిచి వేస్తావు
కలలు చేజిక్కుతాయి, ఖగోళాలు మోకరిల్లుతాయి,
సృష్టి పాద పీఠిక!

విజయం మకుటం ధరించి, నిర్ణయం కవచం వహించి,
సాహసం వీరణం ధ్వనింపిస్తావు
పూర్వరంగానికి భరతవాక్యమూ
మానవకథకు నాంది పలికిస్తావు

నమస్తే అన్నయ్యా! ఊహామతి నిగిడించి
స్నేహబాహువు పొడిగించి, నిన్ను
ఆదర్శాన్ని, నేను యథార్థాన్ని
ఆవాహనం చేస్తున్నాను!

వా యు - లీ న ం

★

మరగ కాగిన సీసం అప్పుశ్య వ్రణం కురిసిన శిరస్సున,
తాపం ముళ్ళ తొడుగు.
సెగ లెగసే చూపుల ముందు. భ్రమల లేగ నాగులు
తరంగలించే శూన్యం మడుగు.

తోలు దాగొన్న రోమ కూపాల చర్మ పాతాళ
శిథిల దుర్గాలలోనుంచి,
రక్తాన్ని తరలించలేక స్వేదం జీవ నదం ఉద్ధరించే
ఎండల తడాఖా కమ్మ్చా.

హృదయాస్థి - పంజరం చుట్టూ, గుప్త జ్వాలా కరవాలాలతో
భల్లూలతో ముట్టడి.
ఎముక కొరకు నిష్క్రమణం వెదకు, ప్రాణం చిలుక కమలిన
రెక్కల తొక్కిడి.

పిల్ల ఇంద్రధనుస్సుల జాలరీలు బింబించే స్వేద బిందువుల
ముత్యాల మాల,
పెను తేలై మానవుని కన్నుమూద, మిన్ను వేసే
మిరుమిట్లు కాట్లు.
వెలుగు జూలు విదిలించి, భూమి లేడి పైకి కుప్పించే
సూర్యుడి సింహం మొక్కట్లు
మెలకువ పీడకలలో, అహం స్పృహను అన్వేషే
అదిమే కాంతి రాబండ.
లోకం శ్మశానంలో, సజీవ కళేబరాలమూద
కట్టిన ఎండ వెండికొండ.

దూరం పొలం మూద సామ్రాసిల్లి, ఆకాశం పాండురోగి
సాష్టాంగ భూ - పతనం.
నేల కడుపు చించుకొని, రక్త మేఘం చిమ్ముతూ
మిన్నెగసిన ధూళిధూమ్ర కేతనం.
దిక్కుల లోగిళ్ళను అడ్డగిస్తూ, తృటిలో తగులొక్కన్న
కాషాయ వన్నె పరదా
ప్రాణ మూల స్థానాలలో, కళవళపాటుతో మూర్ఛలేచిన
చైతన్యం పెనువరద.
చెట్ల ప్రాపదుల వస్త్రాపహరణం; ఆకాశంలో
జీర్ణ పత్రాల హల్లీసకం.
గడిక గడిక నాట్యంలో వేసే మొగ్గలు; మడుగులో
నీటితో అలల పరాచికం.
లతపర్ణాల పత్రాల మూద, ధూళి వ్రాలుతో
ముద్దుల ప్రణయ లేఖలు.
జలాలమూద తరంగిణి, పక్షిగణాల కంఠాల రాగిణి,
ఉన్మత్త విలాస రేఖలు.
వేసవిసంలో వాయులీనం, సుడిలో వేసిమిలో
వడలోనూ నవజీవనగానం.

రెంటాల గోపాలకృష్ణ

శివధనువు

*

శివధనుస్సు ఎత్తబోయి
చిక్కుపడిన రావణుడు!
సీతాన్ని మార్చబోయి
చెడిపోయిన మానవుడు!

మానవుడా!
శివధనుస్సు నీ జీవితం
సీతలాంటిది నీ ఆశయం
జాగ్రత్త సుమా!
జీవితం బరువైనది
జీవితం బలమైనది
జీవితం చేతికి చిక్కదు
సీత నీకు దక్కదు!

ఎందరో మానవులు
ఈ ధనుస్సుతో తలపడ్డారు
ఎందరో మహామహులు
ఈ తపస్సులో బలి అయినారు
పరాభవం చెందారు
అశలు అందలేదు
ఆకాంక్షలు తీరలేదు

సీతలాంటి సీత
నిజంలాంటి సీత
ఎవరిని వరించలేదు
ఎవరి జన్మ తరించలేదు!

మానవుడా!
జీవితం ఒక స్వయంవరం
ఇది నిన్ను వరించదు!
జీవితం సర్వాల సరోవరం
ఈ విషజలంలో ఈదలేవు!

జీవితం ఒక చిత్రశాల
వికృతమై లెక్కించే బొమ్మలతో
మేగలేవు!

జీవితం ఒక రక్తమాల
దీన్ని తాకలేవు, ధరించి భరించ
లేవు!

జీవితం ఎక్కుపెట్టిన విల్లు
క్షణక్షణం నీ కళ్ళల్లో గుచ్చుకుంటుంది
వాడి అయిన ముళ్ళు!
జీవితం ఒక చిత్రాంగి
నిన్ను నంచిస్తుంది, చిక్కులు
పెడుతుంది!
ఇది క్రిక్కిరిసిన రైలుబండి

చోటు దొరకదు సుమా!
తోసుకొని ఎక్కాలి!
కాదు సుమా పూలపాన్పు!
ఇది గొడ్డాలి తొలి కాన్పు!
కాదు సుమా పూచిన కలువ!
జీవితం ఒక శిలువ!

కాదు సుమా రాజ హంస!
జీవితం ఒక చిత్రహింస!
చీకటి ముసిరిన కోకారణ్యం జీవితం
సింహ శరభ శార్దూల మత్తేభ
ఖడ్గమృగ సంయుక్త సంకులం!
గండ భేరుండ పక్షుల కలకలం!
ఇక్కడ నీకు తోడు దొరకదు
దోవ దొరకదు, నీడ దొరకదు!
మారు పడి పోతావు!
భయానికి మారుపేరు జీవితం!
స్వార్థానికీ, ద్వేషానికీ
కయ్యానికీ, కన్నీలానికీ
ప్రతిబింబం జీవితం!
జీవితం నీ చీకటి నీడ!
ఇది నిన్ను వెంటాడుతుంది
వేధిస్తుంది!

మానవుడా!
ఇది మహాయుద్ధం!
సర్పగమనం!
జాగ్రత్త సుమా! ఓటమి తప్పదు!
జీవితంమీద సవాలు చేయకు
జీవితంతో కుస్తీ పట్టకు

జీవితాన్ని మార్చలేవు
పాదరసాన్ని పట్టుకోలేవు
జాగ్రత్త!...

మానవుడా!
ఈ ధనుస్సు నీ మేధస్సుకు పరీక్ష
ఈ స్వయంవరం నీ తపస్సుకు
పోటీ

నెగ్గలేవు నీవు,
జీవితం ఒక దగా,
సీత ఒక మాయ,
సీత నీ భ్రాంతి,
అది ఒక మహాస్త్రం
ఆమెతో సుఖపడ్డావు
సమూలంగా దహిస్తుంది!

ఈ విశ్వాలయంలో
జీవితం కాళికాదేవి!
నీ జీవితం నిన్నే బలి కోరుతుంది!
నీ జీవితం నిన్నే మోసగిస్తుంది!
జీవితమంటే సంఘం,
సంఘమంటే శత్రువు,
సంఘమంటే వేయినాలుకల
నాగుపాము!
అవిద్యకు, అజ్ఞానానికి మారుపేరు
సంఘం!
జీసస్‌ను ఏంచేసింది ఈ సంఘం?
సోక్రటీస్‌ను ఎలా సత్కరించింది
ఈ సంఘం?
జోన్ ఆఫ్ ఆర్క్? గాంధీ...?
మానవుడా!!

నిప్పును కన్నెత్తి చూశ్నేను
సంఘం
జనాన్ని సూత్రిగా వినలేదు
సంఘం!
నిజాన్ని చంపి నిజాన్ని పూజి
స్తుంది సంఘం!
న్యాయాన్ని హత్యచేసి న్యాయా
న్ని గౌరవిస్తుంది సంఘం!
దేవుణ్ణి హింసించి దేవుణ్ణే తలు
స్తుంది సంఘం!

మానవుడా!
మనిషి చేసుకున్న మహాపాపం
ఇది!
మనిషిఅయిన ప్రతివాడినీ శిక్షఇది!
నీ వెర్రి గాని,
ఎప్పుడూ ఇంతే!

ఇదే జీవితానికి నిర్వచనం!
ఇదే చరిత్ర చెప్పిన సత్యం!
నీ మాట నీవు చెప్పు
కాని వినదు!
నీ యత్నం నీవు చెయ్యి
కాని ప్రయోజనం లేదు!
కనుక మార్గం లేదు
ఈ ధనుస్సుకు నమస్కరించు!
జీవితంముందు నీ శిరస్సు
వొంచు!

జీవితమనే వధ్యశిలపై
నీ శిరస్సు ఉంచు!
నిన్ను నీవు బలి చేసుకో!
జీవితాన్ని జ్ఞప్తించుకో!
ఇదే నీకు ఆనందం!
ఇదే నీ జీవితానికి అర్థం!

నగరంలో రాత్రి

★

నగరంలో రాత్రి
నాకు యింకా జ్ఞాపకం ఉంది
నరుని హృదయంలో మానవనిగాయం ఆరాత్రి
నాకు యింకా స్మృతిపథంలో ఉంది

నగరంలో రాత్రి నడివయస్సులో ఉంది
పద్దెనిమిది గంటల పాట్లు
నగరంలో మోగిన నగరాలు
నలసల కాగిన వికారాలు

ఫళ ఫళ వేగిన విలాసాలు
చెలరేగిన కులాసాలు
చప్పున చల్లారు గుప్పున మాటుమణిగినవి

జగత్తు పగటివేషం విప్పింది
ధరిత్రి రాత్రి ముసుగు కప్పింది
నగరం అందని అందం తాగింది
నగరం విష విషాదంలో ఊగింది
నగరం మృగ మదంతో కొవ్వింది
నగరం పగలబడి నవ్వింది
రాత్రి రంగు లెన్నో పూసింది
రాత్రి హంగు లెన్నో చేసింది
రాత్రి రంగసానిలా ఆడింది
రాత్రి రాగమాలలు పాడింది
రాత్రి నగ్నంగా కూచుంది
రాత్రి స్నిగ్ధంగా పూచింది
రాత్రి రక్తచందనం రాచింది
రాత్రి కన్నెత్తి చూచింది
రాత్రి నన్ను రమ్మని పిలిచింది
రాత్రి నన్ను సొమ్ముకు వలచింది
నయసంతా కొలిచి తెచ్చింది
నలపంతా ఒలిచి ఇచ్చింది.

నగరంలో రాత్రి
నాకు ఇంకా జ్ఞాపకం ఉంది
నగరంలో రాత్రి
నాలుగు యుగాల ధర్మం నాట్యమాడింది
నాలుగు వేదాల సారం సదిగా పాడింది

నగరంలో రాత్రి
నా రాశే అన్నాడు నాయకుడు
నగరంలో రాత్రి
నా రాగం అన్నాడు గాయకుడు
నగరంలో రాత్రి
నా యోగం అన్నాడు మాయకుడు
నగరంలో రాత్రి
నా భోగం అన్నాడు వినాయకుడు
నగరంలో రాత్రి
నాకు ఇంకా జ్ఞాపకం ఉంది

నెత్తిపై నింగి
మృత్యువు ముచ్చటముఖిలా ప్రేలాడుతోంది
పడ్డెనిమిది గంటలు మండిన
నగరం కాష్ఠంపై కన్నీటి 'చుక్కలు' రాలు
స్తోంది
నగరం నడిబొడ్డు భూరవారి దివాణం
దివాణంలో సాగుతున్నది బూతుపురాణం
పాపాల భవంతి పై అంతస్థులో
కోర్కెల పాములు పడగలు విప్పి ఆడుతు
న్నాయి
శివాలయం గర్భగుడిలో
చీకటి వన్నెల చిన్నెల వలపిస్తున్నది
నగరంలో రాత్రి
నాకు ఇంకా జ్ఞాపకం ఉంది.

వేయి కాగళ్ళలో నలిగి నలిగి
ఒరిగి పడుకొన్న
వేశ్యా వాలుజడ నగరవీధి
వీధి మొగదల భూరవారి కోట

కోటకొమ్మున తిరిగింది
రంకులరాటంలా రాత్రి
కోట గుమ్మాన వ్రేలాడింది
కోటి పాపాల ధాత్రి
నగరంలో రాత్రి
నాకు ఇంకా జ్ఞాపకం ఉంది
నగరంలో రాత్రి
నన్ను రమ్మని పిలిచింది
నాకు నిద్ర లేదు
నాకు 'భద్ర' లేదు
నిశ్శబ్ద నిశీధివెంట నీడలా నడిచాను
నిర్జన నగరవీధి నా పాదాల తుడిచాను
అడుగడుగునా ఒక సర్పగండం గడిచాను
ప్రతిఅంగుళం నేలలో ఒక పాతాళం విడిచాను
చూచాను ఎవరూ చూడని దృశ్యాలు.
నగరంలో రాత్రి
అందరూ నాయకులు
నగరంలో రాత్రి
అందరూ మాయకులు
నగరంలో రాత్రి
నాకు ఇంకా జ్ఞాపకం ఉంది
నగరంలో రాత్రి
కళ్లు మూసి నడిచింది
నగరంలో రాత్రి
నేయి పాపాల పడగండ్లు వానలో తడిసింది.
నగరంలో రాత్రి
పక్కున నవ్వింది
నగరంలో రాత్రి
చుక్కలి కొచ్చింది

(ఇది నాంది)

రాంపా

చైతన్యం

★

(1)

నవ్వే - చిరునవ్వే
ముసలీ - ముదుసళ్ళం
ముదిమీ ముదుసళ్ళం
దశ శతాబ్దులు
శత శతాబ్దులు
వయసే మా వయసే.

(2)

సౌష్ఠిక నిశ్శబ్దం
ఈ ధ్రువనక్షత్రం
వాలికే హిమకణాల
వాణికే నిశగళాల
ప్రపంచానికే ప్రపంచానికే
ప్రసాదించుతాం.

(3)

అశ్రాంతము విశ్రాంతీ
స్రవంతిలోనే
నూతన మేదైనా
చేతన రూపేణా
ప్రపంచానికే ప్రపంచానికే
ప్రసాదించుతాం.

(4)

నవ్వే చిరునవ్వే
ముసలీ ముదుసళ్ళం
ముదిమీ ముదుసళ్ళం
దశ శతాబ్దులు
శత శతాబ్దులు
వయసే మా వయసే.

వారణాసి

రెండు వైపులు

★

అటువైపు కల్లోలమూ...
ఇటువైపు కల్లారమూ...
అటు కఠోర ధ్వనులు
ఇటు పరీమళ వనులు
యెటుపోవుటో దోవ
యెఱుగరా నీ వేళ. అటు॥

ఎటుపోవుటో యేమొ
యెఱుఁగరా దీ వేళ... ॥అటు॥

అటు వెన్నెలల త్రోవ
ఇటు శార్వరుల త్రోవ
ఎటు పోవుటో యేమొ
యెఱుఁగరా దీ వేళ
యెఱుఁగరా దీ వేళ

అటునైపు కల్లోలమూ
ఇటునైపు కల్లారమూ ...

అటు సరాగచ్ఛాయ
యిటు విరాగచ్ఛాయ
అటు నరక దుఃఖమ్ము
యిటు స్వర్గ సౌఖ్యమ్ము
ఎటుపోవుటో యేమొ
యెఱుఁగరా దీ వేళ... ॥అటు॥

అటు వసంతపు వలపు
ఇటు నిశాంతపు తలపు

కాళోజీ నారాయణరావు

లేకుంటేమి

పడుచవెల్ల వ్యర్థ పాటు లయ్యాక
తారుణ్యకాంతను దాచకుంటేమి?
పండించు ప్రాణాలు పస్తు పడ్డాక
పాడు రాజ్యాన్ని కాపాడుకుం
టేమి?

కనులు మూసియె యంత
కాంచగలిగాక
వెలుగు కోరుచు వాని
విప్పకుంటేమి?

రక్షించువారలే భక్షించినాక
విష్ణువని నేని సేవింపకుంటేమి?

కనుల గుసగుస కనులు వినగల్గి
నాక
పలుకుల తేనియలు జిలకకుంటేమి?
మనసు మనసూ కలిసి
మనగల్గినాక
దేహాల దాహాలు తీరకుంటేమి?
ఆత్మసౌందర్యాల నరయ గలిగాక
కన్నులూ అందాల కాంచకుం
టేమి?

వావి వరసలు లేక వర్ధించినాక
"స్వప్నసి" ఘనులెలన్ చాటకుం
టేమి?

పోటీపడి కాటులాడ

★

చాపుచింపు సామ్రాజ్యం,
కోడిగుడ్డు కోహినూరు
పాటిమన్ను స్టాటీనం
బస్సుసీటు బ్రహ్మరథం
ఏదైతేం? ఏదైతేం?
పోటీబడి కాటులాడ
ఏదైతేం?

తండ్రి కొడుకు తిన్ని బిడ్డ
అన్న తమ్ము డక్క చెల్లె
భానమరిది భార్య భర్త
ఇరుగుపొరుగు ఎరగనోరు
ఎవరైతేం? ఎవరైతేం?
పోటీబడి కాటులాడ
ఎవరైతేం?

అడవిమనిషి ఆచార్యుడు
పసిబాలుడు పండుముసలి
బిచ్చగాడు లచ్చిమగడు
తొత్తుకొడుకు పెత్తనదార్
ఎవడైతేం? ఎవడైతేం?
పోటీబడి కాటులాడ
ఎవడైతేం?

విపణివీధి తపోవనం
చాకిరేవు శాసనసభ
సానికొంప సాధుమఠం
మాత్రశాల యాత్రాస్థలి
ఎచటైతేం? ఎచటైతేం?
పోటీబడి కాటులాడ
ఎచటైతేం?

నారపరెడ్డి

నవమధుశాల

★

అదృష్టపు దేవత నెక్కలచప్పుడు
వినిపిస్తుంటుంది మా కపుడప్పుడు
ఆ పిట్టకోసమై మా చెయిజాపిన
ఎగిరిపోవు నది ఎటకో చేటుకు

ఆశాకరములు మునిచినక్షణముల
అదృష్టపు దేవత నెక్కల తొనతొన
ఆశ నిరాశల పడుగు పేక చేస్తా
రంగుల జీవిత వస్త్రం నేస్తా

కలల ప్రవాహపు టలలవుయ్యాలల మృత్యు మనోహరి
చీకట్రి వెలుగుల దాగుడుమూతల నవ మధుపాలకు
వడివడి వడిగా కొట్రుక పోతూ పోతున్నా మిము
ముదిగి తేలుతూ తేలిమునుగుతూ చిర విశ్రాంతికి.

కలల బ్రతుకు

★

కలలలోని కమ్మదనం వాస్తవాన కనిపించదు
కవితల్రోని భవితవ్యం జీవితాన వినిపించదు
కలలు లేక కవిత రాదు కవిత లేని బ్రతుకు చేదు
అందుకనే నామనస్సు కలలభూమి విడిచిరాదు

అనుదినమూ బ్రొత్తకొఱకు ఆవేశము నందుచుండు
దినదినమూ వేదనలో ఆనందం పిండుకొండు
భాషిత జనమంతా నాగుండెలలో - పలవింతురు
పీడిత జనమంతా నాహృదయంలో - విలపింతురు

ఈలోకపు వ్యధలన్నీ నాలోనే జ్వాలియించును
అవి విప్లవ జ్వాలలగుచు అగ్నివీణ పలికించును
అన్యాయము అక్రమంబు అంతగూడ వోర్వలేను
పాతనీతి సంకెళ్ళకు బానిసనై బ్రతకలేను

పిన్న బలీయమన్న వెట్టి వేదాంతము నమ్మలేను
బ్రతుకుచున్న కాలానికి బందీనై నిలువలేను
విప్లవాగ్ని యెదురు తిరిగి విప్లవాన్ని రగిలించును
కాలానికి కళ్ళేమేసి కదనానికి కదిలించును

నావాడే ప్రజలంతా నేనెవ్వరివాడ గాను
మరియాదల కప్పుకొన్న యీ లాక్ష్యము నోర్వలేను
మనసు మాట యేకమైన మహనీయుల పూజింతును
వంచితనం మనిషితనం యెటనున్నా ప్రేమింతును

నిరాశలో జీవితాశ నిలిపి బ్రతుకు వెలిగింతును
మానవతను హింసించే దానవతను నిర్జింతును
కన్నీరుల యేరులలో కల్మషాలు కడిగింతును
కరిగిపుండె బండలందు కరుణ పంట పండింతును

నాపాటల వేడిలోన నాకము దిగి భూమి నిలుచు
నాపాటల చలువలోన నరకమె నాకమున నిలుచు
నాపాటల పరవశమై నన్ను మరచు సీలోకం
నరలోకపు నందనాల నాకు మిగులు తుది శోకం

ఈ యద్వైత జీవికెవరు హితులు సఖులు లేరుగాన
ఏకాకిగ బ్రతుకుగడుపు నరుల ద్వేషవహ్నిలోన
ఆదర్శపు ఊహయాల ఆవేగమునందు తుదకు
అన్నివిడిచి తన్నుమరచి వేదనాగ్ని రగులు బ్రతుకు

నేనులేని లోకంలో ఆనందం పండించే
నాపాటల పల్లవిలో నాఆశలు పల్లవించు
ఆదూరపు కాలంలో ఆనందపు లోకమందు
ప్రతినరునీ నవ్యముఖము ప్రతిఫలించు భావమందు

నాలో నే నేకాకిగ నలుగుదిలో నొకడనగుచు
తీయని ఆ భావనలో తిరుగుచుందు కలలుగనుచు
నా కవితలు వెలిగించే నవ్యకాంతి పథములందు
నా కలలకు రూపమిచ్చు కాలమొకటి కలదుముందు.

అజంతా

చెట్లు కూలుతున్న దృశ్యం

*

ఆశ లేదు ఆస్కారం లేదు
ఫలానా రోజు శాపం ఆఖరౌతుందనే హామీ లేదు
ఫలానా రోజు గమ్యం చేరుస్తుందనే సూచన ఎక్కడా ఏమీ లేదు
జీవితం ఎప్పుడూ ఇలా కస్సిళ్ళ ప్రవాహంగానే సాగుతుం దనుకుంటాను
రోజుపొడుగునా చెట్లు కూలుతున్న దృశ్యాలనే చూపుతుందనుకుంటాను

ఐతే ఇప్పుడు అక్షరాలా నిజం
మిత్రుడు వెంకట్రావు జీవితంలో చెట్లు కూలుతున్న మాట నిజం
లేకుంటే ఎంతో అందమైన నాయంత్రం కదా ఇలా అపస్వరాలు విన
[పడటం జరగదు
రోజుమీద ఫూలీ దారిద్ర్యం సమస్తం వెంకట్రావు ముఖంమీదనే
['టచ్చాఫుతూ' ఉండటం సంభవంకాదు
అసలు వెంకట్రావు ముఖం గాలీవెల్తురూ లేని గదిలాగ మరీ ఇంత
[దీనంగా ఎన్నడూ ఉండనే ఉండదు

ఐతే ఇప్పుడు నిర్ధారణగా చెప్పుకోవచ్చు
మిత్రుడు వెంకట్రావు ప్రస్తుతం నిరుద్యోగి అని మరీమరీ మూఢీగా
[చెప్పుకోవచ్చు
అంతేకాదు ప్రస్తుతం మిత్రుడు వెంకట్రావు కాలం అనే గరుడపక్షి
ఎక్కడ యే ముళ్ళచెట్లమీద విహారం చేస్తూవుందో కూడా ఊహా
[నించుకోవచ్చు
హృదయవిదారకమైన ఒకానొక దృశ్యం కళ్ళారా చూడొచ్చు
తలక్రిందులైన స్వప్నంమీద శల్యాకారంగా కూర్చున్న మిత్రవాడు
అపాదమస్తకం సూదులతో ముస్తాబై ఉన్నవాడు
అతని ముఖంనిండా నోట్లకం మచ్చలు

కళ్ళలో శిలావిగ్రహాల వీక్షణాలు
అతనిచుట్టూ పరాజయభారంతో క్రుంగుతూ ఉన్న వృక్షాలు

ఇదేదృశ్యం ఇంకా భారీఎత్తున భూతద్దాలతో చూడవచ్చు
మిత్రుడు వెంకట్రావు ప్రస్తుతం ఎక్కడ ఏవేళ ఏంచేస్తూ ఉంటాడో
[కూడా మనం ఊహ చేసుకోవచ్చు
నిరుద్యోగి వెంకట్రావు నిత్యం ఆకాశంకిందనే ప్రస్తుతం నివాసం చేస్తూ
[ఉంటాడు
రెండుకాళ్ళ వాహనంమీదనే నగరసంచారం చేస్తూఉంటాడు
అడుగడుగునా తనజీవితం పేకమేడలై కూలుతున్న దృశ్యాన్ని చూస్తూ
[నగరం అంతటా అపస్వరంలా వ్యాప్తమౌతూ ఉంటాడు

నిరుద్యోగి వెంకట్రావు రోడ్లమీద నడుస్తూవుంటే
సమీపంలో ఎక్కడా జనసంచారం ఉండదు
చెట్లమీద ఆకు సైతం అల్లల్లాడదు
టెలిఫోన్ తీగలలో వార్తాప్రసారం సాగదు

నిరుద్యోగి వెంకట్రావు నగరం నడివీధిలో తన జీవితాన్ని తెరుస్తూవుంటే
ఎందుకో అకారణంగా సూర్యుడు ఖిన్నుడౌతాడు
ఆగ్రహం పట్టలేక భూదేవి బ్రద్దలౌతుంది
ధర్మదేవత ఉన్న ఒక కాలూ విరుచుకుంటుంది

నిరుద్యోగి వెంకట్రావు గాలిలో ధూళిలో ఎందుటాకులా సుడిగుండ
[తిరుగుతూ ఉంటే
నగరంలో గృహస్థులు ఆరోజు సన్యాసం పుచ్చుకుంటారు
పిల్లలుగల తల్లులు బావిలో దూకుతారు
విద్యార్థులు పుస్తకాలు నడివీధిలో తగలబెడతారు

నిరుద్యోగి వెంకట్రావు నగరం గుండెలలో సాలీడులా అల్లుకుంటూఉంటే
ప్రభుత్వ భవనాలలో ఎక్కడా ఒక్కక్షణంపాటు ఎవరికీ తీరిక ఆడదు
కలం కాగితం పట్టుకున్న అధికారి చెయ్యి దానంతటదే రాజీనామా
[పత్రంమీద సంతకం చెడుతుంది
ప్రభుత్వ భవనాలమీద జెండా సిగ్గుతో తల వాల్చుకుంటుంది

నిరుద్యోగి వెంకట్రావు తన ఆకలిని రాళ్ళలో రప్పలలో దాచుకుంటూ
[ఉంటే
రాజకీయవేత్తలు వాటిని వేలంపాటలో కొనుక్కుంటారు
విషాదంయొక్కరంగు ఎలా ఉంటుందో తెలుసుకునేటంచుకు కవులూ
[చిత్రకారులూ అతని కన్నీళ్ళమీద పరిశోధనలు సల్పుతారు
అతని పాదధూళిలో చీకటి పుట్టుపూర్వోత్తరాలు వెతుకుతారు

నిరుద్యోగి వెంకట్రావు తన బాల్యస్మృతులు తలచుకుంటూ ఉంటే
నగరంలో పసిపిల్లలు ఆపూట అన్నం ముట్టరు
పువ్వులు కోసుకుందామన్న పిల్లలను పాము కరుస్తుంది
దొడ్లో గున్న మామిడిచెట్టు ముమ్మాటికీ నేల కూలుతుంది.

నిరుద్యోగి వెంకట్రావు ఈ నగరంమీద ఒక మచ్చ.

బాధ అనే దీపం పట్టుకొని
సర్వనాశనం అనే తాళంచెవిని పట్టుకొని
వెంకట్రావు జీవితం అనే చీకటి నరకకూపంలో భయంకరమైన ఆశ్చ
[ర్యాలు ఇంకా అనేకం చూడవచ్చు
జీవితంమీద ఇంకా నమ్మకం ఉన్నవాడు వెంటనే అక్కడే ఉరిపోసుకొని
[చావటం ముమ్మాటికీ సంభవం కావచ్చు.

నిరుద్యోగి వెంకట్రావు ఈ నగరం ముఖంమీద నిజంగా ఒక మచ్చ
నిరుద్యోగి వెంకట్రావు చావడు
చావటం అనే మహాపాపం చెయ్యకుండా న్యాయాధిపతులు ఎప్పుడూ
[అతన్ని కాపాడుతూ ఉంటారు
రోడ్లమీద భిక్షకులు అతనిలో ఎప్పుడూ కొత్త ఊపిరి పోస్తుంటారు
జీవిత మాధుర్యాన్ని గూర్చి చీమ సైతం అతన్ని హెచ్చరిస్తూవుంది
నిరుద్యోగి వెంకట్రావు ఎన్నటికీ చావడు

ఉంచేతనే అందమైన ఈ నాయంత్రంవేళ నగరం అంతటా అపస్వరాలు
వెంకట్రావు నడుస్తున్నంతసేపూ నాలుగు కూలుతున్న దృశ్యాలు.

కొత్త సంవత్సరం

★

కన్నులతో కాదు
గడియారాలతో చూస్తు
నా రూపాన్ని నీవు చూడవచ్చు
అంకెల మధ్య
అక్షరాల మధ్య
గోడకు వేలాడిన కాగితాల మధ్య
నిరిగిన మనో - రథాలసి -
చిగిర్చిన వ్యాకు - లతలసి -
మోసుకొచ్చే ఉత్తరాల మధ్య
రాలిన రోజాల మధ్య
కాలిన శిరోజాల మధ్య
ఆరిన దీపాల మధ్య
బద్దలైన అద్దాల మధ్య
ఎలెక్ట్రిక్ స్తంభాలపైన ఎర్రని -
అపాయాల మధ్య
చెట్లకింద సకుటుంబంగా తారసిలే -
సంతాపాల మధ్య
సంకెళ్ళ మధ్య
ఎర్రటేపుల మధ్య
ఎలక్షన్ పవనాల మధ్య
రాక్షసుల పేకోలగాల మధ్య
నగరం అవయవాల లోపల -
వయంకాని గాయాల మధ్య
నలగొట్టిన పేవమెంట్ -

గుడిసెల మధ్య
సూదుల మధ్య
డిశెంబర్ సంధ్యల మధ్య
సూర్యుడు రాని రోజుల మధ్య
గ్లో లేని రాత్రుల మధ్య
నిట్టూర్పులూ నిస్పృహలూ -
పుష్కలంగా లభించే -
ఋతువుల మధ్య
నీకంఠం నువ్వేడు త్తరించుకుంటా -
వనుకున్న క్షణాల మధ్య
కుట్రల మధ్య
సైతాన్ల మధ్య
ఛద్మవేషాల మధ్య
నరకానికి వెళ్ళే రథ్యల మధ్య
భయాలసి బీభత్సాలసి -
నమాపించే సారంగాల మధ్య
నీడలో నీడలా నిన్ను వెంటాడే -
దగాల మధ్య
చిళ్ళపెంకుల మధ్య
అడుసు తినే హస్తాల మధ్య
అప్పుడే పెదవి దాటిన -
ప్రాణవాయువుల మధ్య
పొగ సహస్రముఖాలతో -
ఎవనయే పరిష్కారాల మధ్య
కొక్కొగొమ్మగులు, కిలోక్కొక్కళ్ళా -

లేని ఆకారాలు తప్ప మకేం -
కనిపించని గవాక్షాల మధ్య
సాగీళ్ళ మధ్య
లేల్ల జిల్లేళ్ళ మధ్య

తురాయి పువ్వుల్ని తొడిగిన -
రావిచెట్ల మధ్య
కండచీమల కుటీరాల మధ్య
నీకూ నీ నీడకూ మధ్య.

శశాంక

అనంతస్వప్నం

*

రండి రండి నరులారా! రండి వియచ్చరులారా!
రండీ లోకం లోపలనే కొలు వుండండీ!

అకాశమ్మే ఛత్రము
అవనియె సింహాసనమ్ము
అంబుధి రత్నాగారము
అనిలమె వింజామరమ్ము!

రండి రండి జనులారా! రండి నిరంజనులారా!
రండీ లోకం లోపలనే ప్రసరించండీ!

తూరుపు దిశనుంచి మొదలు
పడమర దిశవరకు ప్రాకు
అరుణ కిరణ స్వర్ణకాంతి
నవమానవ మహోన్నతి!

రండీ రవిచ్ఛవులారా! రండి జగచ్ఛవులారా!
రండి నూతన జీవితమే విరచించండీ!

వశదిశలూ మహావిశ్వ
సౌధానికి అరిగాపులు
అహర్నిశలు సౌధాంగణ
పాలకులకు కనుదెప్పలు! !

రండి ధురంధరులారా! రండి దిగంబరులారా!
రండీ లోకం లోపలనే నెలవుంచండీ!

జీవిత మిక సుఖ సుషుప్తి
కాలమె స్వప్నానుర క్తే
మానవో త్తమా దర్శం
విశ్వోచ్ఛ్వాసమ్ము లింక!

రండి రండి నరులారా! రండి చిదంబరులారా!
రండీ మానవలోకము నవలోకించండీ!

భవదుజ్వల హృదయ కాంతి
భావికాల లోక శాంతి
శాంతి జగత్కాంతి యయ్యే
బ్రతుకే విశ్రాంతి యయ్యే!

రండి రండి నరులారా! రండిర సుందరులారా!
రండి నిరంజనులారా! రండి జగజ్జనులారా!

చంద్రహాసం

రాంభట్ల కృష్ణమూర్తి

*

ఎర్రని వేకువ వస్తే
విచ్చిన గుండెలు చూస్తే
ఆకులు వలిచిన మోదుగ
నిలువున నిప్పులు పూస్తే
ఒకరిని వాంఛించును భయం
చివురించును ఒక హృదయం
దేహపు వేడుక కనిపిస్తే
నిజం నిజంగా వస్తే
పాత్రలలో పురిటి పాప

పిడికిలి లూపి నినదిస్తే
ఒకరిని పెనవేయు భయం
నసలు తొడుగు ఒక హృదయం
హాసచిత్రములు గీస్తే
చంద్రహాస మదలిస్తే
గుమ్మపాల నురుగులాగ
గోర్వెచ్చగ విహసిస్తే
ఒకరిని కబళించు భయం
కుసుమించును ఒక హృదయం.

కరుణశ్రీ

విశ్వవైతాళికుడు

*

స్తంభించింది అకస్మాత్తుగా
జగన్నాటకా ఒక క్షణం
జారింది లోకం చెక్కిళ్ళపై
గోడువెళ్ళని అశ్రుకణం

నిలబడింది నిమేషకాలం
నిద్ర మేపుంగా ఓర్లానది
కరిగి నీరై గట్లు తెంచుకొని
పొరలిపోయింది జనతాహృది

తలవంచింది దీనంగా
మౌనంగా అరుణ పతాకం
సమర్పించింది శ్రద్ధాంజలి
సమస్త ప్రజానీకం

కలాన్ని చుట్టుకొని ముందుకు
కదలలేకున్నది కవిత
జాలిగా నిట్టూర్చింది
శాంతి వాడిలో మానవత

పదేపదే కదలనే
కదలదా పెదవుల జంట
పదేపదే మ్రోగనే
మ్రోగదా గుడిలో గంట

కదలక కదలక కదిలిందో
ప్రపంచమంతా నిశ్శబ్దం
మ్రోగక మ్రోగక మ్రోగిందో
ముందుకు సాగుతుంది శతాబ్దం

అయన వెలిగించిన ఆశాజ్యోతి
అడ్డగిస్తుంది అశాంతిని
అయన ఆలపించిన క్రాంతిగీతి
ప్రసరిస్తుంది ప్రశాంతిని

ఆ య న

అయన పలుకు విశ్వాసికి
వేదాక్షరం
అయన పిలుపు దేశానికి
శంఖారవం

అయన దీక్ష జగతికి శ్రీరామరక్ష
అయన జీవనం జగతికి ఉజ్జీవనం
అయన ఒక విచిత్ర విశ్వ విద్యా
లయం
అయన ఒక పవిత్ర ధర్మ
దేవాలయం
అయన ఒక ఉత్తుంగ హిమా
లయం
అయన సత్యాహింసల
సమన్వయం
అయన మహా మనస్వి
అయన మహా తపస్వి
అయన అజాత శత్రుడు
అయన యుగ పురుషుడు
ఆ మహాత్ముని అమర హస్తాలు
ప్రేమతో అమృతం పోసి
పెంచి పెద్ద చేశాయి నన్ను
స్వాతంత్ర్య లక్ష్మిని నేను
స్వరాజ్య లక్ష్మిని నేను

కొమ్మరాజు వినాయకరావు

లెలి చలువ రా సమాధి

★

లెలి చలువ రా సమాధి లో
పల, కను మూశ్చిన లెనినయ్యా!
ప్రల మీవా సర్వుక, యీ
నసహోదరుకు కూడ?

మన్ను పులుముకొన్న బట్ట
లన్నా! చుట్టుకొన్న నేను
చిన్నయ్యను! చేను చున్న
చిన్న వైతే నన్నెరుగవె?

చలువరాల సమాధి లో
పల, నిదురించే లెనినన్నా!
సెలవీ:నోయ్, కను మూసెద
శాంతముగా నీ ప్రక్కనె!

కార్మిక రాజ్యము కోసము
కండరాలు కరగించితి!
పస్తులుండి బ్రతుకంతయు
బలిదానము కావించితి!

చలువరాల సమాధి లో
పల, నిదురించే లెనినన్నా!
సెలవీ:నోయ్ కనుమూసెద
శాంతముగా నీ సరసన!

గుడుతు లేద? గురవాయిని
కోతకోసి బ్రతుకువాడ,
గూడు లేని పక్షిని, నీ
గుండెల్లో తొంగుంటా!

పాలి చలువరా సమాధి లెనిన్
పాలివి గాంచి పలికె నిట్లు,

"కష్టజీవి కండగ, నే
కలకాలము ఉండెదనోయ్!
చెమటోడ్చెడి యన్నలార!
జగమంతయు మీ యిల్లోయ్!"

—

నాయని కృష్ణకుమారి

నేత

*

సృష్టికర్త నుమట చెమట చిత్తడిగా జారుతోంది
కష్టం ఫలించిన తృప్తి కళ్ళల్లో మెరుస్తోంది
సృష్టికర్త చేతుల్లో మట్టిముద్ద నలుగుతోంది
స్పష్టంగా మనిషిబొమ్మ చేతుల్లో మెసులుతోంది.

సృష్టికర్త ఆ బొమ్మకు మనస్సు కల్పించాడు
అది పర్వతమంత యెత్తు
సాగర మంత లోతు
అది అనంత పథాలకు ఎగిశేంత

ఘాటుగా ఉంది
సేలను చీల్చేంత తీక్ష్ణంగా ఉంది.

అందులో

చీకటీ వెలుగూ తారట్లాడుతున్నయ్
మంచీ చెడుగూ మంతనాలు జరుపుతున్నయ్
అది ఆసాంతం అర్థమయ్యేట్లు
అర్థ తాత్పర్యాలు చెప్పేదెవరు
ఆలోచిస్తూ సృష్టికర్త
రకరకాల బొమ్మలు చెక్కాడు.

దాని వికాసంలా ఏపుగా పెరిగి
తల విదిలించే తరుప్రతతి
దాని నిష్కలుష హాసం లాంటి
శరత్కాలపు దూది మేఘాలు
దాని పవిత్ర ఆంతర్యం వంటి
పాల వన్నె కొంగ రెక్కలు.

అది దాచగలిగిన విషాన్ని కక్కే
సర్ప సమూహం!
అది చేయగలిగిన అధికారానికి
సింహ స్వరూపం!
అది పేర్చుకొనే విచారానికి
తమః పటం
అది కూర్చుకొనే ఆశల హోరుకు
సాగర తటం.

ఇలా ఎన్నో బొమ్మలు చేసి
కలాసాగా ముడిసి పడుతుంటే

నరుడు నిటారుగా నిలబడి
మెరిసే కళ్ళు తిప్పుకుంటూ
ఇలా అన్నాడు.

నాలో గుణాల్ని చూపించమని
నీ లోగిల్ని బొమ్మల్తో నింపావు
ఇప్పుడు నీకంటే వాటికే
అప్పు పడిన వాణ్ణి నేను.
అప్పు తీర్చుకొనే మార్గం
ఇప్పుడే ఆలోచించాను.

నా చుట్టూ ఉన్న సృష్టిని
నా మేనుకు హత్తించుకుంటూ
అంటి పెట్టుకుని ఉండే తీరుగా
వెంట పెట్టుకుని తిరగ దలిచాను.

పనితనంగల సాలెపురుగు
మనిషి ఆలోచనల్లాంటి
చక్కని పోగుల్ని
ఒక్కలా నేస్తోంది!

పండి పగిలిన పత్తి కాయ
నింపుగా హాల్లగా నవ్వుతోంది;
ఆంతశ్శుచిత్వం సూచించే
ఆ నవ్వే నా ప్రాణం!

ఆ నవ్వును నేనూ నేస్తాను
దాన్ని పరిమళ ద్రవ్యాలా
ఒంటిమీద అదుముకుంటాను
దాని స్పర్శకు వెచ్చదనం పుట్టగా
మెత్తగా తియ్యగా ఊపిరి తీస్తాను.

ఆ నవ్వుల నూలు నేసిన
అందాల అంబరం మీద
అక్కడా అక్కడా
చిలుకలూ గోరువంకలూ!

మనిషిలోని మంచితనం చూపే
మలినమంటని రాజహంసలు
ముగ్ధత్వానికి ప్రతిరూపాలయిన
ముద్దులొలికే పున్నాలూ చిగుళ్ళూ!

అలలు రేగే నీలి రంగు సముద్రతీరం
కలలు రేపే అద్భుత సంధ్యా దృశ్యం
బాహులు తీసి సేసలాంటి గిరి సమూహం
వీరత్వ ప్రదర్శన చేసే సింహోట్టహాసం.

నెన్నెలకంటే మెత్తనై
నెన్నెలల్లే మెరుగు దేరిన
అందాల అంబరంమీద

అన్నీ చెక్కి,
నా కొగిలికి దగ్గరగా
నా కృతజ్ఞతకు సూచనగా
నా ఒంటిమీదే పొదువుకుంటాను

ఇంతకంటే కృతజ్ఞత నేనేం చూపించను?
ఇంతతో తృప్తి పడమని నీ బొమ్మలకు నెప్పు!

విహసించిన విధి

★

బ్రతుకుపాట ప్రియురాలి
కదులు బాట నొగిలి
శ్రుతి చలించి
మతి భ్రమించి
కతలన్నీ వెతలై తే
మతి కలిగిన కతలన్నీ
వెతలై తే
విహసించిన విధి?

జారిన వెన్నెల వెలుగై
కాలిన పువ్వుల సొగసై
తరిగిపోయి
మరిగిపోయి
ఆశంతా మసియైతే
కుసుమించిన ఆశంతా
మసియైతే
విహసించిన విధి!

ఆనందపు పొంగుల్లో
ఆవేశ తరంగంల్లో
మురిసిపోయి
మరచిసాగి
అల్లిన తలపులనన్నీ
పొల్లులేక మదినల్లిన
తలపులనన్నీ
తలదరిగిన విధి!

బాధాకుల హృదయంల్లో
వేధిత తను వీధుల్లో
అణగిపోయి
మణగిపోయి
సుప్తమైన కలలన్నిటి
ప్రాప్తిలేక సుప్తమైన
కలలన్నిటి
కెరలించిన విధి!

కారుమంచి వెంకటేశ్వరరావు

చిచ్చుల పిడుగు

సీనామూతకు
తెరిపే వుండదు
సిమా దిగితే
గుండెల్లో
గుబగుబ
ఇను డరిగాడు
కను మరిగింది
కడుపునింపా

తీర్థం
కదలనంది
శవం.

శవాలపై కప్పిన
మల్లులాగుంది
గుడారం
వచ్చిందో చిచ్చు
వదలిందో "గ్రెనెడ్"
ఆయూకే!
చిచ్చుల పిడుగూ
ఆయూకే!

కళ్లు బైర్లు క్రమ్మాయి
మతి చలించింది
అనుగో అంటే
ఇదుగో అంది

ముసుగులో
గ్రుద్దులాట
మోకాళ్లు తొలిగాయి
మడాలు విరిగాయి
తుపాకీ కత్తులు
నోళ్ళువిప్పి
"అల్లా-రాం"
అని అరిచాయి
ఎక్కడో
బర్మారు మ్రోగింది
అధికారి హారహారా
మిగిలిన కుచ్చెడు
మాటండించారు
కాళ్ళాలో
వదలిన సామాను
అడవికి నడచింది.

యస్వీ జోగారావు

వివేచన

★

బ్రతుకే ఒక సత్యమంటవా
నీనబద్ధ మూడినట్లు
బ్రతుకదియబద్ధమంటవా
నీవొక నిజం చెప్పినట్లు

మరి జగత్తు మాయంటే
నీ నబద్ధ మూడినట్లు

అది యథార్థ మంటే
నీవు నిజం చెప్పినట్లు

నిన్ను నీవు మిథ్యనుకో
నీ చుట్టూ వున్న జగతి
నిత్యం నిజమనుకో
నీవు గొప్ప పనులు చేయగలవు
కోరికలకు గోరీ నిర్మించగలవు

చరాచర జగత్ప్రపంచమా
ప్రవృత్తము
జీవపదార్థ మఖండ గోదావరి
అందులోని యొక బిందువగుదు
పరాత్పర సాగర పరమావధి
చేరినంత
నీవు మిథ్య

మిగతా జగత్తు తథ్యము.
అది శాశ్వత
మీశ్వర సంకల్పితమై
అణుశక్తి స్రజ్జ్ఞ శ్రేణియనుం
డనుగ్రహించి కటాక్షించు
పర్యంతము.
నది శాశ్వతము.

అంతర్లాపి

★

దేవు డెవడు? జీవు డెవడు?
సృష్టి యొక బొమ్మ లాటసు

సృష్టిలో విచిత్ర మేది?
మాయ కాదు మహిమ కాదు
మన మనస్సు
మాయేమిటి? మహిమేమిటి?

దేవుని జీవభావ మది మాయ
జీవుని దైవభావ మది మహిమ.

దేవుడనా? జీవుడనా?
నేనెవ్వడ నెట్లు పోదును?
నా ప్రేయసి పరమేశ్వరి
ఆనందము నాగమ్యము.

—o—

గజ్జల మల్లారెడ్డి

ఋతు విభ్రమం

★

మువ్వన్నె జెండాలు మనీటి తరగలై
జయ జయ ధ్వానాలు ధుంధుభినినాదాలై
నాయకుని ఉపన్యాస హోరులు పుష్ప-
వాన లై ఘోషలై అకసము ఘూర్ణిల్ల

వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెనా!

ప్రత్యర్థి వితతిపై భర్జనలు ఖండనల్
ఫెళఫెళా ర్భటులతో పిడుగులై కాలంగ
బాణసంచాలు శంపాలతల ధర్షించ
వాగ్దానములు కుంభవర్షాన్ని మరిపింప
వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెరా!

ఆదర్శ శిఖరాగ్ర వేదికలపైనుండి
సందేశముల దివ్య జాతీయ నాయకుల
హిత బోధనలు మహోద్ధృత నిర్ఘరుల మించి
నరదలై శ్రామికుల వాహినిని ముంచెత్త
వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెనా!

ప్రత్యేక సంచికల ప్రాగల్భ్యములు మీర
దిన పత్రికా ప్రతతి దృక్పర్వ మొనరించి
నిరవధిక మోదమున పరవశ్య త్రొక్కుతూ
నీలకంఠమ్ములై నృత్యముల్ నాగించ
వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెనా!

నేల యీనిన కీర్తి నెటనుండి వచ్చెనో
చలువ ఖద్దరు శిరస్త్రాణము ల్వికసించి
చక్రాకముల నెక్కసక్కెమ్ము లాడుచూ
స్వారాజ్యరమకు స్వాగతమ్ము లు పలుక
వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెరా!

ఆషాఢ జలద విన్యాస భంగిమలలో
ప్రేయసీ లావణ్య విభవమ్ము దలపోసి
విరహ వ్యథా కులిత వికలుడౌ యక్షు వలె
పదవులకు తపియించు భ్రష్ట నాయకులతో
వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెరా!

క్రొత్తనీటికి పొంగి కొంగ్రొత్త ఫణితిలో
బెక బెకల రవళించు భేక సంతతి వోలె
ఆకాశవాణి నవ్యాకర్ణనలలోన
వంది మాగధ కోటి బృంద గానము మ్రోగ
వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెరా!

మేఘ మాలల కొరకు మిన్నంట బరచు చా
తక పక్షులో యనగ తన్మయత్వమ్ముతో
స్వార్థ భూత నికృష్ట శక్తులొక్కటి పొంగి
మంత్రివర్యుల పుష్పమాలలను కైసేయ
వర్ష ఋతు విభ్రమముతో - స్వాతంత్ర్య
వార్షికోత్సవ మొచ్చెరా!

భక్తి రసం

*

ఈ మధ్యను యెటు జూచిన
ఎన్నెన్నో చోద్యమ్ములు!
విద్యాధిక వర్గంలో
వింతవింత దృశ్యమ్ములు!
ప్యాంట్లు బూట్లు బుష్ కోట్లూ
పైనేమో బోడి గుండ్లు
ఈవినింగు హ్యాట్లుల్లో
ఎంచక్కని మగ విధవలు!
మేధావుల తలలపైన
మూఢత్వం మేడగట్టె
అమావాస్య నిశి రాతిరి
దివాంధాల పండుగ గద!

చదువకుండ పాసయ్యే
షార్టు కట్టు దొరకాలని
ఉద్యోగాల్ ప్రమోషన్లు
వద్దన్నా రావాలని
కొట్టె విరిగి నేతిలోన
అట్టే పడిపోయినట్లు
అత్తగారి ఆస్తికి తా
నొక్కడుగా మిగలాలని
పెంకాయల లంచంతో
దేవునికి పిటీషన్లు
తలనీలా లిస్తామని
తీపగులేని అగ్రిమెంట్లు!
(మొత్తానికి చూకేతే
నెత్తిమీద బొచ్చే xx!)

పెట్టుబడికి కట్టుకధకు
పుట్టిన మన పత్రికలకు
పాతబడిన పురాణాల
పాతర్లను త్రవ్వితోడి
చేటలతో చేదస్తం
చెరగడమే బ్రతుకు దెరువు!
తిరుపతి నిదర్శనాల
తిరుమంత్ర మ్మొక పత్రిక

భక్తవరుల సాహ్యాలను
పదునుబెట్టి ప్రకటిస్తే
జగద్గురుల మాహాత్మ్యా
చాటించే దొక పత్రిక!

పాడుబడిన దేవాలయ
పునరుద్ధరణాల కొరకు
సై అంటే సై అంటూ
సంపాదకులకు పోటీ!

శ్రీశైలం స్వామి గుడికి
శిథిలత్వం వచ్చిందట
భద్రాచల శ్రీరాముడు
బతకలేక పోయాడట!

యింకా యే స్వాములకో
ఇళ్ళ కొరత వచ్చిందట!
సర్వలోక రక్షకులకు
సొంత కొంప కట్టుకునే

'వెంకటేశ సుప్రభాత'
నైతాత్మిక గీతాలను
కుండపోతగా నెత్తిన
కుమ్మరించిగానీ వదలకు!

పాలుగు నాట భక్తసం
తెప్పలుగా పారుతోంది
ట్రాఫిక్ జామ్ స్క్రీము లేక
డేంజరుగా మారుతోంది.

—

కవిరాజమూర్తి

గేయం

★

ఓ నా సుందర సుఖచిర స్వప్నం
ఎక్కడనుంచి ఈ నీ ప్రయాణం?
సూర్యాస్తమయ శోభల నుంచా
సూర్యోదయ కాంతుల నుంచా
కమ్మని కలువల చేరుల నుంచా
ఎక్కడివీ సుమ పరిమళమ్ములు?
...జైలంటే నాకూ భయమే
ఈ మురికి ప్రపంచములో
సౌందర్యం మరగ్గించక బ్రతకదా?
రంగులేదు, రూపు లేదు, కళ లేదు
కాంతి లేదు కేవలం శూన్యం - మరీ దరిద్రం.

నిన్నెక్కడనో చూచా నమ్మా
ఆ పల్లెపిల్ల కను గొలకుల్లోనో

ష్ట్రలేక సంపాతిక
న్వాముల నర్థించారట

మతాతీత రాజ్యం అని
మనమంతా నమ్ముతాం
ఐనా మన ప్రభువుగారి
ఉష్ణాన కవీభ్వరుండు
(వాడే - మన ఆలిండియ
రేడియో శతకంఠుడు)

ప్రొద్దున్నే ప్రతిరోజూ
నిద్దుర లేవక ముందే

ఆ నక్షత్రపు మిణుకుల్లోనో
ఆ తల్లి కనిపాపల ఆశల్లోనో
ఆ పిల్ల చేతి మట్టి బొమ్మలోనో
ఆ బొమ్మ పలికే మూగ భాషలోనో
ఎన్నెళ్ళకడనో, ఎక్కడనో చూచానవన్నా!

'అనగా అనగా ఒక రాజు
ఆ వ్యాళ్ళోనే ఒక రాణి'-
అందమైన ఆ కథను వినేందుకు
అమాయక హృదయాలు ఎన్ని, ఎంత
ఆతురతను ప్రకటించాయో
ఆ అందాల సీమనుంచి, ఆనందాల కోననుంచి
అటునించా నీ అలురాగాల ప్రయాణం?

ఆకాశంలో ఇంద్రధనుస్సు అగుపించినపుడు
మలయమారుతం మందంగా వీస్తున్నపుడు
మద్యంలోని మధువు శరీరాన్ని మైమరపిస్తున్నపుడు
ప్రథమ సమాగమంలో పెదిమలు కలిసినపుడు
తెరుచే నవ యవ్వనం నైతరణిలా పొంగినపుడు
కాటుక చీకటిలో ఆమె కన్ను కాంతుల ప్రభవించు
[నపుడు]
కాటుక చీకటిలో ఆమె కన్ను కాంతుల ప్రసవించు
[నపుడు

—అపుడు వెండి కొండలా సాక్షాత్కరించావు
అతి సుందరమైన నా స్వప్నం!

దుర్గానంద్

చంద్రమండలంలో కవి

★

నే నెప్పుడో కనుక్కొన్నాను చంద్రగోళం
నివ్వెప్పుడు వస్తున్నావు సైంటిస్టు!
క్రొత్త దేశం వస్తున్నావు
వెన్నెల కన్నెలు విహరించే యీ మంచుల్లో
విష వాయువులు చల్లబోకు.
మన్మథసఖుణ్ణి చంద్రుణ్ణి జంగ్ పేకులా వాడుకోకు.
ఎన్ని అమ్మేశావు అంతర్గోళాలకు టిక్కెట్లు
అప్పుడే భూమీ ఆకాశానికో మధ్య
ప్లేట్ ఫారాలు కట్టేస్తున్నావు!
ఒక నోజు సాయంకాలం
చందమామలో అవ్వ నన్నడిగింది
'ఎవరబ్బా! నాయింట్లో వెన్నెల రాట్నం తీసి వేసి
న్యూయార్క్ ప్రతిమిల్లు పెడతారట'
జోనవ్వా! అన్నాను - నిన్ను నేను గాబట్టి
జింకగాను మర్రిచెట్టుగాను
కుందేలు పిల్లగాను చేశాను - మరి వాళ్ళు,
అలా కాదు, నీ యిల్లు చిన్న కాలనీగా చేసి
సెవన్ ఓ క్లాక్ బ్లేస్టు అమ్ముకుంటారు
వాషింప్టన్ పంది మాంసం, పెన్సార్క్
పాలపబ్బీలు, పెఫీల్డ్ కత్తులు
అన్నీ దిగుమతి చేస్తారు.
ఈ వసంతారామాల్లో యీ వెన్నెల వితానాల్లో

ఏవోకొన్ని పొగలు, ఫ్యాక్టరీ కూతలు వినపడతవి.
ఈశాన్య నైరృతీ ఋతు పవనాల తోపాటు
యుద్ధాలు వీస్తవి, అన్నాను.
అవ్వ పక్కున నవ్వింది సైంటిస్టూ.

ఉద్విగ్నుడు

★

చిరిగిన చొక్కా జేబల్లే ఏ గుప్త ధనం
దాచటానికి వెదుకుతున్నాను వెలితిగా
ఒక మసి పూసిన లోతు బుర్రలా ఎందుకు?
నా చేతుల్లో యీ వేడి సీటి ఊట కలం
ఎవరిని కేకెయ్యాలని పొదలో చిక్కిన
పిచ్చుకలా నా గొంతుకలో బొంగురు?
ఒక గొప్పవాని కనుబొమలా అహంకరించిన
నేను రిక్తపాణినై మిగుల్తానా?
తెలవారక ముందే ఉదయించిన సూర్యుని
వెక్కిరించి పడుకుంటుంది
పక్షిపిల్ల - అంతే నన్ను కూడ
లేదన్నా వాగుతాడు, మొండి పొట్టి బచ్చుగాడు
లేదనే వాళ్ళ స్థాయిలో నేనూ ఒకసారి
లేదన్నా
కట్టబోయే ఆకాశంలోకి అన్నార్తుని
చేతినుండి జారిపోయే ఎంగిలి ముద్దల్లే
జారిపోయాడు చంద్రుడు నా ఆశాగోళంనుంచి

ఆలోచిస్తున్నాను నేను మతి తప్పిన
పిచ్చివాని మనసుకున్న నిలకడలా
వసంతమంటే భయపడే
దిగంబర కాష్ఠంలా నవ్వుతున్నా.

చేకూరి రామారావు

నా పాటలు

*

నేను పాడే పాట పదములు
నిన్ను కారియమెట్టుంటా? ఆ
తలపు నీకెటు కలిగె? నిన్నటి
కలచు మొందులకో?

బ్రతుకు బాటల కష్ట సుఖములె
పాట లల్లుక పాడుకొందును
నీ మన మ్మెరియించు భావమె
నా మదిని లేదు.

ఈవు గుచ్చిన పలుకు ములుకులు
ఎడద లోలోతులను నాటగ
బాధలో ఏవేవో పాటలు
పాడితినె యనుము.

పాటలా అవి? బ్రతుకు బాటల
పాటులో? నా ఎడద పొలమున
బీటలో? కన్నీటి సంద్రపు
పోటులో కాక?

అవియు నీ హృదయమ్ము నించుక
ఆర్ద్రమొనరించునని తలచితి
తొంటికన్నను కిన తరమగు
చుంట నే నెరుగన్.

పాడ దలచిన పాటలన్నీ
పాడనే లేదాయె నయ్యో
ఆవిలోనే ఈ విశ్వమ్మొగ
హంస పాదమ్మా!

ఏ పురాభవ పుణ్యఫలమో
నీ పదమ్ముల నీడ దొరకెను
ఈ పదమ్ములు కూర్చి పాడుట
నీ పదార్చనకే.

నీవు వలదని నటిస్తే
నేను పాటలు కూర్చి పాడను
నీకు నచ్చని పాట లల్లుట
నాకు సంతసమా?

తొణికిన స్వప్నం

★

గమ్య మెరుగని దారి తెలియని
కంటకావృత పథములం బడి
ఎంత దూర మీ ప్రయాణ
మ్మెంత మెక్కడనో ?

ఏది నిజమో ఏది భ్రమయో
ఎఱుగ జాలని లేత హృదయం
అంతు తెలియని దారిలో నీ
భ్రాంతి దొరకేనా?

అలసిపోయిన కనుల కేనో
ఆశ గొల్పుచు మూర్తి ఒక్కటి
మధుర గీతిక లాలపింపగ
హృదయ మూరడిలెన్.

తల్లి ఒడిలో జోల పాటకు
తనువు మరచిన పాప మాడిన
కనులు మూసిన క్రీయ క్రీయని
కలలు కనుట కనన్.

ఎంత నేపట్లుంటినో ? ఏ
వింత కలలను కంటినో ? నా
వంతలన్నీ తీరె నంచును
సంతసించితిని.

ఇంతలోనే కలలు కరిగెను
చెంత చేర్చిన మూర్తి కతన
స్వాంత మైనను దూర దూర
ప్రాంతముల విసరెన్.

వంత బాపిన నేవ దీర్చిన
వింత కలలను ప్రసాదించిన
మూర్తియే నన్నిట్లు చివరకు
మోసపుచ్చినదా ?

ఏది సత్యమో? ఏది భ్రమయో ?
ఎఱుగ జాలని వేద గుండెకు
ఏమి మిగులును ? కనులు వాచే
ఏడ్పు పొక్కటియే.

మాదిరాజు రంగారావు

అధునా

*

పునర్జన్మ ఎత్తాలి నీవు తప్పదు సుమీ ఇక
మరో మనోలోకాన్ని కల్పించుకోవా లిప్పుడు!
దుఃఖంతో అగిపోక కష్టంలో నిల్చిపోక
పతనంతో పారిపోక, మరణంతో మారిపోక
రాయినుండి రాకెట్ వర కెక్కడా ఆగిపోక
ఎన్నెన్నో యాత్రల్లో అభ్యుదయం సాగిస్తూ,
యుగయుగాలు నడుస్తున్నా తరతరాలు నశిస్తున్నా
నీవే నీవే ఒకే ఒక అమర జీవివి మానవుడవు.

పేదవాని కోరికలో కుంచితమై ఒదిగి ఒదిగి
ధనవంతుని ఆశలో విశాలమై వ్యాప్తి చెంది
పాలిమేరలు చెరగిన ఈ విశాల ప్రపంచం
జగన్నేతల చేతులలో తిరుగాడే ఆట బంతి.

ప్రతి యుగాని కొకే ఒక మానవ ప్రతినిధి పూర్వం
నేడో ప్రతివాడొక యుగవిధాత సంపూర్ణంగా
మహాధైర్య బలంతో విశ్వాసంతో
చెలరేగిన ఒక జాతి మతం అకాండ తాండవం
పరస్పర ఘాతీ ఘర్షణలో భగ్నమై
ప్రతి నవీన రూపంలో ఉదయించిన మానవత.

అహంకార దర్పాధిక్యం, అసహన ద్వేషోద్రేకం
కాపిళ్ళకు లొంగలేక పరుగిడి కొండల్లో దాగి దాగి
పిడికిట ముసుగు ధరించి, రహస్యభావ మానసమైంచి
మానవత్వ కోర్చోయి, దైన పథ దృష్టి సాచు మానవుడు.

శాంతికో యుద్ధానికో, పురోగమన ధ్యేయానికో
సౌఖ్యానికో దుఃఖానికో. తిరోగమన మార్గానికో
జన్మకూ మృత్యువుకూ, ప్రతి అల్పానల్ప కృత్యానికో
ప్రళయం వరకు సాగు మహా పరిణామానికి కేంద్రం.

ప్రతి మానవ మనోఽంతర పదవి ప్రేలాడే
బంధు భావ జాతి వర్ణ సక్త రక్త తోరణాలు
అత్మయొక్క సౌందర్య శిఖా ప్రవాహ మింకిపోయి
అదినుండి లాగబడుతూ వస్తూన్న జీవితాలు.

చారలు చారలుగా అట్టలు కట్టిన
నెత్తుటి గీతల బొమ్మల వరుసలు
పిశాచ హృదయం విలాస ప్రదముగ
భద్రపఱచుకొని అనందించే ఆటవస్తువులు.

గాలికి రాలి ధూళి కలిసి పోవు అకులవలె
ప్రాణాలను కోలుపోవు కసిమసగిన మృత్యు ప్రేక్ష
రారాజులు అనందించే ఆ నాటి పండుగస్థానం
ఈ నాటి ప్రజలు అనుభవించే స్వేచ్ఛా దివసం.

అవధులు లేని మహా కాల సముద్రం విడిచిన
సితాసిత మేఘ నిశ్వాస పరంపరలు సంఘటనలు
ఏ భూమి సమార్ద్రమై, పక్వమళ భరిత్రమై భోగమయమై
ఏ ఖండం బీడు వడిన జీవితం గడిపేదీ ఎవరికెరుక ?

ఈ దిశనుండి ఆ దిశ వరకు హుటాహుటిగా
హఠాత్తుగా గుమ్మలుగా ముట్టడించి ఒక్క మారు
ఊపివేయు ఝంఝా పవనంవలె ఘోరాకృతి
నచ్చిపడిన యుద్ధాలకు ఔమాలకు భయపడి

కష్టాలు ఎదుర్కొని నష్టాలు సహించలేక పరుగిడి,
బంధు భావ బంధాలను త్రెంచుకోని, సంపూర్ణంగా
ప్రేమపూర్ణ సౌహార్ద్రం వదలుకోని, శాశ్వితంగా
ఏ దేశం గర్భంలోనో, ఏ చల్లని నీడలలోనో
ఏ పచ్చని మైదానంలోనో, ఏ ఆకలి తీరే చోటనో
ఒంటరిగా గుంపులుగా తలలు దాచుకొని బ్రతికిన
ఈ మానవ జాతి సమస్తం, తన ఉనికి కోసం క్రమంగా
సాగించి పోరాటం, అలవర్చుకుంది అధికారం వికృతి లక్షణం.

ఒకనాటి అవసరం ఆనందం బట్టి
అలముకొన్న అభిరుచిలో ఊహాలో
వేషంలో నగ్నంలో, వేళ్ళు దన్నుకొని
మనిషిని బహిరుస్మ్మేలితముఖుని చేయు ;
ఒక దిశ గాఢంగా ప్రసరించిన
ఒక ప్రత్యేక విధా పునస్తత్వం
మార్పులు సహించని, చేర్పుకు తలవంచు
ఆకాశం ఆవరించు ఆశగల జాతీయత్వం.

భిన్న భిన్న జాతులు, భాషలు ఆలోచనలు
భిన్న భిన్న పద్ధతులు ప్రవర్తనలు విశ్వాసాలు
ఎక్కడా పొంతన కుదరని జీవన విధా మార్గాలు
కోటిని అధిగమించిన మానవతా సూత్రం నిబంధితమై
దారిద్ర్యం దుఃఖం ఆపదలో క్రౌర్యం కాఠిన్యంతో
విచ్ఛేదాంతో ఎవరికి వారు విభాజితులై విస్మరించి
మేల మార్గం చెప్పులా చెల్లాచెదరై విస్తరించి
తమ తమ బ్రతుకులు ప్రత్యేక చరిత్రలుగా
తమ ఊహల కనుగుణంగా, మత సంస్కృతి సాహిత్యం

మలచుకొని నిర్మించుకొన్న మానవ సమాజం
మధ్య మధ్య ఏర్పడిఉన్న సీడలు లోయలు సముద్రాలు దాటి
ఒక విశాల రూపంలో అవతరించబోవు అఖండ మానవస్పృష్టి.

కేల ఏండ్ల నుండి ఈ నాటి వరకు మానవుని
అదే మనస్థితి సాంఘిక రాజకీయ దుస్థితి.
రాసులు రాసులుగా రాళ్ళూ గుట్టలవలె
గుంపులు గుంపులుగా చెట్లూ చేమలవలె
ఎండకు ఎండి వానకు తడిసి చలికి బిగిసిన
బండలవలె మొద్దులవలె మట్టి దిబ్బలవలె,
సంస్కృతీ సౌకుమార్యం, సౌందర్యం, ఊహాశక్తి సాహితి
సూక్ష్మదశలు ఎరుగని, జడభరిత మనస్థితి
ఈ సామాజిక రూపంలో నేలపై నిండిఉన్న
కర్మల వాతావరణాలలో కంకాళపు దుర్గంధంలో
మానవ రూపాల్లో నిల్చినట్టి బూది కుప్పల మయం
కళాహీన నిశారూప శుధాకర్షిత భౌనిస లోకం

నరనరాలలో తేజస్రవంతులు ప్రవహింప జేసి
చైతన్యమయం చేసి, ఆకృతులు నవాగ్ని శిఖలుగా
ఉత్తుంగ తరంగ నటత్ మహోద్యోగ ప్రవాహంవలె
పరుగులు ఎత్తించి, ఉప్పెనవలె విరుచుకపడు
మహాశక్తి పీడిత ప్రజాశక్తి సమీకరణ విజృంభణ
మొకసారి జరుగకతప్పదు, తప్పదు ఫలితం!

కూలిన కోటలు, కదలిస సింహాసనాలు, వ్యవస్థలు
హతవారిన అహంయువులు, అణగారిన అగ్ని గుండాలు,
చారిలో మేల్కొన్న శవాలు గతి తప్పని చరిత్ర భ్రమణా
ఖచిత కెన్నెన్నో కళ్ళను కట్టిన ప్రబలమైన సాక్ష్యాలు
చరిత్రలో అణగి మణగి వివరుచే కప్పబడిన స్ఫులింగాలు
ఎప్పుడు గాలి వీస్తే చాలు కణకణలాడు. దారిచూపు దివ్వెలు.

పురాధర్మ సూత్రపు బరువుక్రింద అణగి మణగి
భస్మ హర్మ్యపు గోడల నీడల క్రింద ఎదుగు మాని
తనకు దొరకిన స్థలంతో తృప్తిపడి ఒదిగిపోయి
బ్రతికినా చచ్చినా ఏమైనా ఆరడుగుల నేలకన్న
ఎక్కువగా స్థలం కాని, ఏదైనా ఒక మనిషికి మించి
ఎక్కువ బలంకాని అవసరంలేని నిస్తేజమూర్తులు.

నెలుగుకు భయపడి చీకటి కలవాటుపడి
చీమల వలె దోమల వలె ప్రాణదహ్న భయంతో
పుట్టిన అర నిమిసం నుండి చచ్చే అర నిమిసం దాకా
నిండా నూరేండ్లు బ్రతికినా. ఏస్థితి ఏలిప్త లోనూ
సంకల్ప నవోదయ మెరుగని, త్రపాహీన సేవామతులు
ఎక్కడ చూచినా అత్యధిక సంఖ్యలో 'జీరో' విలువలు

ప్రజాస్వామ్య పద్ధతి సర్వహక్కు లనుభవించు ప్రతి పౌరుడు
తిండికి బట్టకు స్వేచ్ఛకు కరవులేని సామాజిక వ్యవస్థలో
ఆలోచన అభ్యుదయం సమగ్రమైన మానవతా దివ్య వికాసం
మానవుడు మరో మనోలోకాన్ని సృష్టించుకున్నప్పుడే నిజం!

ఒక వినూతన ప్రభుపథంలో నడుస్తున్న
మహా యుగ రథ చక్ర విఘట్టితమై నలగి కలగి
గాలికి ఎగయు ధూళి రేణువులకు వెరగొందక
వెచుకబడి గుండె చచ్చిన వాళ్ళ గూర్చి మరిచి పోయి

బహు విభేద దశా విభాజిత సంకీర్ణ మనోరూపం
సంపూర్ణంగా మార్చుకోక తప్పదు అభినవ మానవుడు
విశ్వ భావనా ప్రపూర్ణ నవ్య సంస్కృతీ విజ్ఞాన దృష్టితో
నడవడులు తీర్చి దిద్దుకోక తప్పదు దివ్య భువి జీవిత రూపం.

గోపాలచక్రవర్తి

చీకటిలోనూ వెన్నెలలోనూ

★

అమావాస్య రాత్రి

సంశయాత్ముడు హేమ్లెట్ సమస్య
ప్రతి నరుని సమస్య నేడు
అర్థంలేని మానవుని వ్యర్థ జీవితం
అనంతమైన పీడ కలల మయం.

మహిపాసురుని మీసాల వలె
అనభ్యుదయవాది ఆలోచనలవలె
ఆవరించింది అంధకారం.

ఎవరికోసం నీ నిరీక్షణ ఓపల్లవాధర
నీ లోచనోత్సవమూర్తి రాడు
ఇవాళ.

భ్రాంతి కాలంలో అణువు మహత్తు
రూపొందు విపులంగా
కాని ఈ లోకానికి నువ్వనవసరం.

కవి, ప్రవక్తా, ప్రేమక్,
ఎవరూ చదవరు నువ్వు
నీ మహోజ్జ్వల గీతాలు.
ఈ కాళరాత్రి గడవదు
ఈ ప్లేషనుకు బండి రాదు.

బ్రతుకొక అంధకార శిథిలం
ఒక ఎడతెగని ఎడారి
అశాంతి నికేతనం ఈ కల్లోల
ప్రపంచం.

పూర్ణిమరాత్రి

మానవాళి వికృత విషాద
స్వప్నాలు కరిగి
జగతి నందన వన
మవుతుంది రేపు.
అస్తోద భరితాంతఃకరణులై
సుఖిస్తారు జనులు నాడు.

సుందర సత్యం ధరిత్రిని స్తుత్యం
కాబోతుంది ఆ రోజు.

బ్రతుకు బాటలో
తుషారములూ వెన్ను గాలులూ
సుమములూ అంతర్వాహినులూ
చూసి

బాధతో బరువుతో
క్రుంగి కృశించకండి.

నిరాశాకుడ్యం ఉదయించిపోతున్న
హాంతో
అన్యాయానందం కోసం

మానవ భావన కందని
దివ్యానుభూతుల కోసం
రసాత్మ పరిపూర్ణ వికాసం
చెందే మార్గాల కోసం.

ప్రేమిద్దాం కళాశీలి సృష్టి
మహాసేయుల త్యాగశక్తి
ఈ నేస్తుల వాస ఈ మల్లెల
తోరణం
ఆశలు కల్పిస్తున్నాయ్.

సమస్యల అమావాస్య పోయి
సంతోషాల పూర్ణిమ విచ్చేసింది.

మానవుడు చిరంజీవి
కలలు నిజమవుతాయి.
శ్రమ ఫలితం కన్పిస్తుంది.
నేస్తం మానవ మహాప్రస్థానం
సదా సౌందర్యవంతం.

జె. బాపురెడ్డి

నిజాభిలాష

*

పికపతీ, నీ పాట వినుటే
పిక రసాతయు లేమ నాకిక
వినవలంచిన విశ్వమానవ
విజయ గీతములూ -

ఈ వసాంతర సీమ పూచిన
పూవులను గన తృప్తి గలుగదు
వేచియుంటిని పేద బ్రతుకులు
విరియు నెపుడంచూ -

మైత్రి పూర్ణిమలోన నా ఎద
సంతసమ్మున పొంగ జాలదు,
కనదలంచితి శ్రమిక జీవుల
కనుల వెన్నెలలూ -

శూన్య గగనములోన మెరిసెడి
చుక్కలనుగని మురియ జాలను
అరయదలతు కుటీరముల భా
గ్యాల దీపములూ -

ఎన్నెకత్త స్థల విహారమ్ముల
శాంతి కల్గను నా మనస్సుకు
కోరుచుంటి సమత్వ సంఘ సి
హార్ద్రమా -

ఈ తెలిదు గాడుపుల హోలల
నా తెనువు పులకింప జాలదు

ఆస కలదు ప్రజా ప్రమోక్షో
చ్చాభ్యాసములపైనా -

ఈ వసంతోదయము గూరిచి
భావ గీతులు పాడలేనిక
ఈ దరిద్ర జనావళికి భా
గ్యోదయ మ్మెపుడో?

రావెళ్ల వెంకటరామారావు

ఆమని తలపులు

★

నడులమనమల కెరలు ములుక్కులు
తొలగి-ఆర్ద్రిత లలముకొనునట
పదును విడిగిన యెదను ఆమని
మధుర హారం ప్రిమలుయుందట

శీత యుద్ధ సంఘాత మణగిన
మనసు విచ్చిన మల్లె లగునట
చివురు లాడ్చిన శిశిర వర్ణం
వసంతంక్తో నశిస్తుందట

కదిమి నెంబడి తరుము మనులు
సుడి సెలాదం పెలుగుతేం నాళ
కాల ధర్మి కోకోల నాశము
దా సుధములు సంతరిలుసట్లు

ధరణీ కాంతా తరుణ గర్భం
ప్రగతి రూపున ఫలిస్తుందట

గతము మే లనగతము రేపుర
అగతము భువి సాగుత్తందట
క్రొత్త పాతల కూర్మిలోనే
నైత్ర భావన జనిస్తుందట

కాల వాహిని గతులు మార్చుక
క్రాంతి పథమున కవలుయుందట
సమర హేమిరం మమసి పరానవ
లోకమే మన నాక మనట

కవి గళాన మధు కావ్య ధునిలా
సుప్త సంపద దీప్తి గనునట
శారదా భన చరణ రజ ప్ర
పద్మరాగం పాడుకొనునట.

స్వర్ణరాజ హనుమంతరావు

మధురగాన మెలా

*

మధుర గాన మెలా పలుకుతుంది మది
అగ్ని కీలల కది ఆవిరెత్తి పోతుంటే?
తొక్కి పలుకు లెలా చక్కగా విన్పిస్తాయి
సమస్యల చిక్కులతో అది సతమత మౌతోంటే?
హారతి కర్పూరపు వారతు లెందుకు నాకు
జ్వాలా తోరణా లొకప్రక్క ప్రజ్వలిస్తోంటే?
ఊహా స్వప్నాల్లో ఊగులాడటం దేనికి
ఉన్న ఊనికి కంపించే దుస్థితి ఉత్పన్న మౌతోంటే?

ఊహాలోకా లిక నేమీ వద్దు నే
నుంటున్న జగత్తు తెలిస్తే చాలు;
సౌందర్యార్చన ఏమీ సాగ నక్కర లేదు
సరళంగా జీవితం సాగితే చాలు;
అది చెయ్యా లిది చెయ్యాలని ఆరాటం వద్దు
నిష్క్రియాపరత నెత్తి కెక్కుంటే చాలు;
నీ విశ్వ మేదీ జీవితంలో వాంఛించ బోను
ఒక రకంగా జీవితంలో ఒదుగగలిగితే చాలు.

అధికారాలు లేని కక్షలాగ - ఇలా
కారణం లేని కావేషాన్ని - నెలి
గ్రక్కతున్నా సనుకుంటే
కాదు నేను బాధ్యుణ్ణే దానికి
కాని నే చప్పగలిగిన దంతా

విని మీ కొప్పుకోక పోయినా
కారణకారణు డొక డున్నాడని
గంభీరంగా చెప్పబడే ఘనుని
చిత్తవృత్తిలో చాంచల్యానికె
చితికిపోయి, చివికిపోయి
జీవచ్ఛవాల్లా జీవయాత్ర సాగించే
జీవకోటి ఒక నిలువుటద్దమని
భక్తులకోసం భయపడి
పలుక లేక మానను - అలా
గిలుక లేక మానను.

మధురగాన మెలా మలచగలుగుతుందీ కలం!
శిల్పి హృదయ మేనాటో చిదిమివేయ బడితేను?

సొదుం గోవిందరెడ్డి

కటు స్వరాలు

★

హే నిరాకార భగవాన్!
ఏమిటో అయోమయ జగత్తు!
కించితయినా సంచలనం కలగదేం నీలో!

మేం ప్రణా కల లైలుమీద పయనిస్తున్నాం గనక
రాబోయే స్టేషన్ రామరాజ్యమే అని ఆశిస్తూ
అదుపులూ కుదుపులూ తాత్కాలికమని తల
ఒగ్గుతున్నాం

మా ఆశ దురాశ కాదు కదా ప్రభూ?
పట్టాలు తప్పి పడిపోదు గదా రైలుబండి?

లంచాలు మరిగిన మంచం
కోటల్లో సింహాసనమై కూర్చుంది
మా పడకటింట్లో పాత మంచం
పరామర్శ తక్కువైందని
మూతి ముసుచుకుని మూల కూర్చున్నది
దాని అలుక తీర్చడానికి
వాగిన నులకనే ముచ్చు వేయడంలో
ప్రావీణ్యాం ప్రదర్శిస్తున్నాం.

మా స్వతంత్ర భారతోద్యోగపర్వం సర్వం
నియోగ అక్షౌహిణులను
ఆదర్శాల అందలాలలో
ఊరేగి బిక్కిరిగా వూదేస్తున్నది.

అరికాళ్ళరిగిందాకా అక్షసుగుళ్ళు ప్రదక్షిణించి
ఉపాధ్యాయుడైవతం ఎవరో ఉపదేశం ద్వారా గ్రహించి
సమంత్రకంగా సమర్చిస్తే తప్ప
అక్షయదేవుని అనుగ్రహం దొరకదు
అర్హతే సిద్ధికి అభయం లభించదు.

వక్షణాలు యివ్వలేక, స్తోత్రాలు చెయ్యలేక
మా ఆశీలకు సున్నా చేసి
చిత్తు కాగితాల బుట్టలో చిర నిద్ర గాంచినాయి
అంత్యక్రియల కొరకు అపసోపాలు పడుతున్నాయి.

నీవు నిర్వికార భగవాన్!
ఏమిటీ అయోమయ జగత్తు!
ఎవరికీ అవాజ్మనస మహత్తు!

సొదుం రామమోహన్

ఏమిటి నా పాపం?

*

క్షణ క్షణ మండే యెండల
కండ లెల్ల కరుగ జేసి
సృష్టించిన సస్య లక్ష్మి
నష్టాల కౌగిట స్రుక్కెను.

మెఱవగ కసవే దొరకని
పసి బసవని మూగ బాధ
వీక్షించిన నా యెడంద
మోదించుస ఎన్నటైన?

కల్ప తరువు కామధేను
సింహము చంద్ర డనే
శుష్క ప్రియ వాక్కులతో
చిమ్మించుచె మోసు బ్రతుకు!

రుణ రుణ పన్నగ గరళం
నశించె ఆశా రేఖలు
హసించెను చిత్ర హింసలు

హాలధరుండ! జగద్భరుండ!
ఆకటి బాధల చీకటి
దారుల నను బంధించిన
వారి పాప మెపుడు పండు?

లోకంలో స్వోకార్జల
పోకార్జగ పోరాడే
నా ఆశా సుమ వల్లరి
నాశం చేసిన దెవ్వరు?

ఎంచులకీ శాపం?
ఏమిటి నా పాపం?

రమణశ్రీ

స్మశానం చివురిస్తున్నది

*

స్మశానం చివురిస్తున్నది...
పాపం మానవుడి కోర్కెల కొసలు
మళ్ళీ మొలక లెత్తుతున్నయి...

విషాదాల నిశ పరచుకొన్న దిశ
నేత్రాలు చీల్చుకొన్న చీకటి రేకులు
విరిసీ విరియని నల్ల గలువలై
బాష్ప సరస్సులో, నెలవంక వంక
వణకుతున్నయి...

ఖేదాంతం వేదాంతం జీవితాంతం
అగాధాల గాధల నెమరువేత
కాల్చే కాలని కాష్ఠాల పగ బొగ
కంపు గొడుతున్న మనుగడ
జీవవాయువుల సన్నని రోదన...
అశ్వత్థ వృక్షతలం నిట్టూర్పుల నిస్పృహా...
ఘనీభవించిన గాలి ఏడుస్తున్నది జాలిగా...

బొమికెలు పగడాలయి మెరుస్తున్న ధాత్రి
కన్నుల కొస మిన్నుల తారలై మిణుకుతున్న రాత్రి...
చినుకులు చిలుకుతున్న మిణుకుల కనుకలు...
చిత్ర రగులుమూన్న చిటు పటు వాంఛల కీల...
ధూపాన వీస్తున్నది ప్రావృట్సంధ్యల జ్వాలలు..

తూర్పున ప్రాతస్సుల మేలొకొన్న చప్పుడు
ఇపు డిపుడే స్మశానం చివురిస్తున్నది...

శ్రీకాంత్

మసకతెరలు

★

పాపం చీకటి గదిలో
దీపం కొండి గట్టింది!
అయినా జీవన్మృతుని
ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లా
ద్వేషం ధ్వనిస్తూనే వుంది!

చావు బ్రతుకుల సంకుల
సమరంలో
చీకటి వెలుగుల సంధ్యలు
వ్యర్థా తమస్సును భ్రమింగలేక
చిట్టుగా ఆవలిస్తున్నాయి!

పుణ్యనదుల పుష్కరిణి
పొగచూరిన గుడిసె లోని
కల్మషాన్ని కడగలేక
చచ్చి పోతూంది!

కడలి ఒడలి విరుపులో
రవ్వలుకొన్న బడబా ముఖి
చైతన్యపు తరగ లన్నింటిని
వీధాకు పడజేస్తున్నది!

కాలాహి విష గహ్వారంలో
జ్వాలా నృత్యం
సజావుగానే సాగుతోంది!

వికృత జీవన వికటాట్టహాసాల
తృష్ణాగ్ని కీలలు
మానవతను దహిస్తూ నేఉన్నాయి
నిరతం!

విసిల గగనంలో వల్లమాలిన
ఆనురాగంలో
మెత్తటి మబ్బులు రెండు
మాస్తుగా కదలి ముద్దు
పెట్టుకొండామని
ఆశించి దూరంగా పారి
పోయాయి
విహ్వలతతో!

చెట్టు కొమ్మ మీద కూచ్చున్న
పిట్టలజంట రట్టు చేయకుండా
గుట్టుగా
గ్రుడ్లనీళ్ళు గుక్కుకుంది!

కన్న యవ్వనపు సిగ్గు తెరను
తొలగించి
పెచ్చరిల్లిన పశు కామం
బజారు పాలు చేసింది!

మందస్మిత వదనారవిందాలు
మలినాలై ముకుళించుకున్నాయి!

మధుర రసాల చిలికించే చూపుల
చూపులు
కళా విహీనాలై
కపాల మ్మలంగాక్షనాన్నాయి!

గోక సయసు వలపు తలపు
లుప్పొంగే
కోకికలు

కూకటి వేళ్ళతో పెకలించ
బడ్డాయి!

బలవంతాన కన్నీళ్ళ దాచి
చూశాను!

నసి వాడిన పుష్ప రజం
తాప్తతోంది పాదరజం
పెను తుఫాను సుళ్ళ తిరిగి
తప్త హృదయం జ్వలించింది.

సొదుం జయరాం

గోక గీతిక

★

కారు గచ్చింగో కూతాడ
కాంతి క్రీనాము చూపడ
గోడ మన్నది మానసు
పదిలమన్నది తెమసు.

మూగబోయిన గొంతు
వాగ కోకెను గొంతె
నాగదేంగొ స్వామి
రాగమూలిక కరుణ?

గోపించు నను గాంచి
గోత చెందెడు వాడు
మోహమున్మత్తులను జేసి
మోహమ్మ నాడేల?

ఆశ లన్నియు కూడి
ఆకాశ మార్గాన
నిదుర్చినున్నది కళ్ళ
ఈ పాట వినగా!

మెత్తని గ్రోత్తమును
చుద మిరచిన దిగ్గున
లాలి పాలుపు మ్రగ్గు
[illegible]

ము రా రి

తొలకరి పిలుపు

★

తొలకరీ మెరు పదిగో
తళతళా మెరిసెరా!
పుడమి తల్లీ యెడద
పులకరించిందిరా!

నీలి మేఘము నేచి
నింగి చీకటి కమ్మి
కుండ పోతై వాన
కురిసి వెలిసిందిరా!

కొండ స్నానము చేసి
కొట్టుకొచ్చిన వాగు
కోడె తాచుల్లాగ
కసుసు మంటుందిరా!

ఉప్పొంగి యేరులే
ఉరక లేశాయిరా!

పుడమి తల్లీ గుండె
పొంగి పోయిందిరా!

వడగాలి సుడిగాలి
గడుసు తగ్గాయిరా!
మండు టెండల బాధ
మన కింక లేదురా!

ఎండిపోయిన చేలు
పండిల్లై పదునాయె
మోడైన బీళ్ళలో
మొలక చిగురించెరా!

తొలకరమ్మా పిలిచి
పలకరించిందిరా
ఏరువాకా సాగి
వెలుగు లెద బెట్టరా!

మోహనప్రసాద్

హేమసీత

*

మా ఇంట్లో ఒక మేడ ఉన్నది. దానికి
నొక్కు లొన్నకొక్కుల జుట్టు, గిరజాల మెట్లు.
పంజరంలో సీత చిలక నిండలే
ముట్టదు బెంగతో, మనేదితో దానికి
వొంకు లొంకుల ఒళ్ళు; ఒందమైళ్ళ జడ
వంపు సొంపుల కళ్ళు; కోటి మైళ్ళ చూపు.
మేడ చుట్టూతా పూలు
పువ్వుల్ని పాలేళ్లు కాస్తారు.
పూల చుట్టూరా పులులు.
పులుల్ని లేళ్లు కాస్తవి
ఆడుకోటాని కమ్మాయి లొస్తారు.
పాలేళ్లు పూలు గిల్లిస్తారు.
అమ్మాయలు బెల్లిస్తారు.
మేడ పై అంతస్తులో సీతమ్మవా రున్నది.
సారంగంలో దాని గారి మొగు డున్నాడు.
సీతమ్మవారికి భూనకం, మసూచికం
ముఖం మీదెప్పుడూ మబ్బు లిరుగుతయ్.
పాలేళ్లు సీతమ్మవార్ని కాపలా కాస్తారు;
ఎందుకైనా పంజరంలో వుంచినాడో
శ్రీ సీతారామయ్యా, అంటుంది సీత గీత.
రాముడు సీత పుట్టింట్లో ఉంటాడు.
అసలు కన్నీళ్లతో కట్టిన మేడ.

వడగండ్లు తలుపులు, కడగండ్లు కిటికీలు.
తలగడ దిండ్లన్నీ తడుపుతుంది
సీత కోటి నర్శాల వర్షంతో.
సీతమ్మ వేన్నీళ్లతో స్నానం చేస్తుంది. పైగా జెరం.
పూలు ఆ నీళ్లని తాగి పెరుగుతయ్ ఆరడుగులెత్తు.
వాసవ సజ్జకకు మొగడుత్తరా ల్రాస్తే
పాలేళ్లు చించి చదువుతాడు.
ఆ కవిత్వం అమ్మాయిల కక్కప్ప చెప్తాడు.
పాఠం సరిగ్గా రాలేదు మళ్లీ చదు వంటాడు వాళ్లు.
ప్రేమంటే యాంటయాంటే అని పూలు,
విరహమని సీతమ్మ,
జెరమని పాలేళ్లు ఉపన్యసిస్తారు.
పులులు ఊ ఏడుస్తయ్.
సీతమ్మ కక్కలొచ్చింది –
ఎక్క డూచ్చినా నీళ్లే నంటా
మేడేమో నంటా కొట్టుకోపోయిందంటా
అందరూ పాటల్పాడే వాళ్లే నంటా
సీతమ్మ మొగుడు పెళ్లాం చొక్కా–
చాకలి కేసాసాడంటా
అందరూ అందర్ని ప్రేమించాలంటూ
చానా చానల్ని పెళ్లాడాడంటా.
అదేవంటే ఉప్పెనొచ్చింది గదాంటాడంటా,
ప్రేమంటే ఒక ప్రవాహ మంటా, అందుల్లో
పాపం అంతా కొట్టుకోపోతుందంటా,
సీతమ్మేమో లుల్లాయి పదా ల్పాడుకొంటోందంటా,
ఒక పాలేరబ్బాయితో లేచి పోయిందంటా.

"కల గంటి నో యమ్మ కల గంటినీ
కలలోన నా నాథు కను గొంటినే!"
నీవేనా నిజ సఖుడవు?
ఏ తూరెల్దాం ఏ అధోలోకా లూహ్మాచూచ్చాద్దాం
హా ప్రియా!" అని కలవరించిందండీ సీతమ్మ!

తెల్లారిందండీ తెల్లారింది
సీతమ్మకి తెలివి తెల్లారింది
కాకులు పొడిచాయ్ సీత లేత కనుల్ని.
సూర్యుడు కన్నుగొట్టాడు
పాలేరబ్బాయ్ కన్నుసైగ చేసాడు.
మన పాలేరబ్బాయ్ పరమ ప్రేమికుడు.
"ప్రియసఖి సీతా! ఓ నా భగవద్గీతా!
జీవన వన మిదిందు
తప్పి పోతిమి గొన్ని జన్మల పర్యంతమ్.
నీవులేని దే నిలువజాల.
అటులని కూర్చుండనూలేను.
నీవే నేనుగ నేనే నీవుగ లేచి పోదాం అన్నాడు."

"ఆ నిమర లేత వెన్నెలల దారి
నొక రేయి చరించితి నెన్ని
వేపుకలు కలవు ఈ జన్మకూ ఈ
యెడద మండి పోయెటి దారి కానరాదెందుక్."

అనిన సీత కనుల తెల్లని పూలు పూచినవి.
వినిన ప్రియుడు వెన్ను చరచుకొనెన్.
పావుర మ్మెగిరి పోయెను.
పంజర మ్మిగిలి పోయెను.

సీతమ్మ మొగుడు బందిఖానాలో ఉండెను.

"హేమ సీతా! హేమ సీతా!
ఏమి పని చేసితివీ! ఎంత
శీత కన్నేసి పోయితివీ!
ఎందుకైనా ఉంచీనావో
బందిఖానాలో శ్రీ సీతమ్మవారూ
నువ్వెందుకైతే లేచి పోయినావో"
అని సతి బాసిన పతి విలపించెన్.

'ఉదయభాను'

జీవగానం

★

కాలం గ్రామ పొలిమేరలలో కాకులు
-చీకాకుగా అరచుకొనే వేళల అంచుల్లో
జీవన సంగ్రామం జరుగుతోంది.

మొద్దుగా మొరటుగా అనాగరిక
బంధనాల్లో బందీగా నడచిన బాటనుండి
బయలుదేరి ఒక్కసారిగా యిరవయ్యో
శతాబ్దంలోకి పురుకుదాం - ఏం
భ్రాంతిలోకి వద్దాం.

నాలుగు రోజ్లూ పరిశీలిద్దాం - పేట
తగాయిదాలు చూద్దాం - ప్రపంచాన్ని చూద్దాం.

చావబోయేవాడి పల్చటి నిట్టూర్పును
గమనిద్దాం - అపుడే జన్మించినవాడి
ఏడుపులో ఏవేవో ఏవేవో వింద్దాం.

అందరినీ లాలించే పాలించే మత్తు మంచు
ఏదో యిక్కడ వుండి వుంటుంది.
ఆమత్తు వదిలించి కదిలించి వాళ్ళ
సత్తువ వాళ్ళకు తెల్పడమే నీనంతు.
అప్పుడైనా జనం మారగలరని
నావ్యూహా - అచంచలమైన ప్రూహా.
అప్పుడైనా నిజం గెలువగలదని
నా ఆశ - ఆకాశ మంతటి ఆశ.

వూళ్ళో పూరి కొంపలు నాలుగు, రెండు
వెంకుటిళ్ళ నాయకత్వాన - ఒక్క మేడకు
పహారా కాస్తుంటాయి పగళ్ళుకూడా.
ఏడు ప్రాకారాల మధ్యలో వెలుగొందే మేడ
వాడి యినప్పెట్టె అంతఃపురంలో - ఎందరి
భవిష్యత్తో శృంఖలాలలో కూర్చున్నది.
క్రింది అరలో గతాన్ని చూపించే చరిత్ర
మశూచికం మచ్చలతో భయంకరంగా వుంది
ఆ యినప్పెట్టె వ్యత్యాస జీవన సమాజానికీ
జుగుప్సాయుత వ్యవస్థకూ సంకేతం.
వూరివాళ్ళ స్వేదంతో నిండిన కొలను
ఆ వూరివాళ్ళకు ఎనిమిదో వింత
చముకు అందక కొడిగట్టిన దీపాల్లా

వీళ్ళ ప్రాణశిఖలు మినుకు మినుకు మంటూయి
నిర్వేదంతో బాధలతో కునుక్కుతుంటాయి.
వాళ్ళ పెళ్ళిళ్ళకు కుక్కలు వాయిస్తాయి
సాముదాయికంగా సన్నాయి.

అంతా బాగానే వున్నట్టు కన్పడి గుండెల్లో
బాధలు దాచుకుంటారు వాళ్ళు
బ్రతకడం బరువై చావడం భయమై
శవాల్లా బ్రదకడం అలవాటైపోయి
వెన్నెల్లో ఎండిన తుమ్మల్లా అవ్పిస్తారు.
అజ్ఞానాన్ని ప్రేమిస్తారు - అందులో ఏదో
సుఖ ముందని తీవ్రంగా నమ్ముతారు.

మత్తుగా నిద్ర పోవడం మహాయిష్టం
సమస్యలనుండీ దూరంగా పారిపోయి
వగాపడే దుర్బల మానసికులు వీళ్ళు.
ఉదుట బెదురుగా అదునుతప్పి
వర్షించిన పరిస్థితుల ప్రభావాలలో
పుట్టుకొక్కులు కొన్ని తలెత్తి చూశాయి
గుంటనక్కల్లా ఎత్తులు వేసి - ఎత్తులో
వున్న వాడిచుట్టూ తాళంవేసి, మెచ్చు
భాషా న్నధిష్ఠించాయి - తర్వాత తీరిగ్గా
వెక్కిరించాయి - జనాన్ని మోసగించాయి.

నిశ్వమంతటికీ అందని ఎక్కడో
వూహానిర్మిత ప్రదేశంలో నిలబడి

ధైర్యంగా కళ్ళు తెరుచుకొని చూడు
ఒకన్నో ఆధారంగా పెట్టుకొని ఒకడు
వాడి చుట్టూరా మరొకడు - మరొకడు
ఇంకొకరిని చుడుతూ - అంతా కలిసి
ఒళ్ళుడి చుట్టూరా తిరుగుతున్న సూర్య
మండలంలా కన్పిస్తుంది - వూరు-
వూరి వాతావరణం - ఒంటరి మేడ.

ఈ కాలం గ్రామ పొలిమేరలలో
కాకులు చీకాకుగా అరచుకుంటున్నాయి
ఈ కాకుల చీకాకుల అరపులలో
కాళ్ళు నలిగి పోతున్నాయి
కళ్ళు మలిగి పోతున్నాయి.

ఇచట చీకటి కోటగడితే
వెలిగించు శతకోటి సూర్యుల్ని.
ఇచట లోకం పతితమైతే
రగిలించు అఖండ మహాగ్ని.
ఇచట దారులు పాతవైతే
వెయ్యి, వెయ్యి వేల ఆధునిక మార్గాలు.

ఇచట బ్రతుకులు తరతమాలై
ఇచట బ్రదికెడు తెరవు వెగటై
వగలు నిండిన జగతి గుండెల
విన్పించరా వాసంత గీతికలు
మోగించరా కాహళికా స్వనాలు.
నెదజల్లి నెదజల్లి విజ్ఞాన పుంజాలు
తెరవరా సామ్య స్వర్గంపు ద్వారాలు.

'సాకి'

నిషేధం

*

హేమంతాన్ని
పొడిగించవద్దు
ముద్దుల కెడమీయవద్దు
ఏ కాంతా సముఖంలో లేని
ఏకాంతంలో
యావన కాలమంతా
ఓ సుదీర్ఘ హేమంతం నరుడా!

రామను వదిలేయకు
జక్కవ గుబ్బల
చామను పోనీయకు
ఎడబాటు చోటీయకు
ఘోర హింసల పాలై పోతావ్
వ్యధపడి పోతావ్!

నై రాగ్య శతకాల వర్షించి
లేనిపోని భావాల నాశ్రయించి
ఎంటని వాడవు కాకు
ఆ చలి! పురుష హృదయానికి
రన్నాలు తాపిన బాకు,

కనిపించని
మనసుని కూడా
కావలించగల దా చలి
శృతకాష్ఠాని పిడికిటికన్నా
బలవత్తర మయిందది.

అరణ్యాల కరణ్యాలు
తగలడినా వదలదు చలి
నిప్పుల కుప్ప మీద
నిలుచున్నా విడ దా చలి.

వలి చనుగవ మొసలంటే
నీ గుండెకు వేడి పంట
నిప్పులాంటి కెంపు మోవి
నీ గుండెకు చలిమంట.

గుబ్బలాడి బిగి కౌగిలి
గాఢంగా లగించుకో
దానికో 'ఉక్కు తాళం'
దృఢంగా బిగించుకో!

ఆ తాళపు చెవి మాత్రం
దాచవలదు మగవాడా!
బంగాళాఖాతంలో
పారేసెయ్! వేసేసెయ్!

లంకణం పరమౌషధం
రోగికి - నీకు కాదు
మృష్టాన్నా లవసరం
భోగికి - నీకూ నాకూ.

పదునం కాకలెత్తి
పిరహం గుండె కోటను
ముట్టడిస్తే
ఆ 'చలిదండు'ను ఎదుర్కోలేక
శ్రీ - అంటే స్త్రీ లేనిది
సంధి ఎలాగూ జరుగదు.

నిప్పు ముద్దుగోని
సుఖల వెన్నతీసి తిను
కౌగిటి చెరసాల లోన
ఖైదీగా చేరి మను.

పోనీయకు
చానను నదిలేయకు
హేమంతం ఎగసి ఎగసి
గుండెమోద కొరిగిందా
కారవ బాధాగ్నికన్నా
దుర్భర మా ఖైత్యానని పాతం.
ఏకాకి జీవితం
దుస్సహం నరుడా!
దుష్టం
దుస్తరం
దుర్గమం
దుఃఖం!

సానికొమ్మ కృష్ణారెడ్డి

నెలబాలుడు

★

పిడిచిన దానవుని కోర
సింగీలోకి పిసరినట్లు
శ్రీకారం పిడి జారిన రకారంలా
ఆనాడు కనిపించాడు
ఆకసంలో నెలబాలుడు.

వంచకుల పాలిట బడి
శ్రీమఫలం దోయబడి
ఆప్యాయంగా చూచే పిలిచే
మనిషింటూ కానరాని
అతడి జీవిత వలయంలో
కలాలు వెలి వేసిన

అతడి జీవన నిలయ విహా
[యసంలో
లభించిన
(పేదరాలు) ఇల్లాలి ప్రేమలా
ఆనాడు కనిపించాడు
ఆకసంలో నెలబాలుడు
అదే క్షణంలో నింగిలో కి
అనేకు లింకా చూశారు
స్వగతాలు స్వగతాలుగా
తెలకో మాటనుకున్నారు.

జవరాలి రొమ్ము పిండి

చకూ్కడిన సంఖ్యతం -
కావ్య ప్రపంచంలో
నాయికా ఫాల తలం -
అరిగి అరిగి ఊడి పడిన
ముసలి గుర్రపు నాడా -
చేమ చేప గొంతుకలో
మొదలు విరిగిన గాలం -
కళ్ళంలో తూర్పెత్తిన
కొలిజొన్నల కట్ట -
వరుగబెట్టి ప్రాగుతున్న
మూకుడిలో నీళ్ళగంజి -
కుతికలోకి విరిగిపడిన
ఆకురాతి కొడవలి
పాపాయికి స్వప్నంలో
కనిపించే బిస్కెత్తు -
కొప్పుమీది మల్లెమాల
శివుని సిగన సింగారం -
మహమ్మదీయ పతాకాల
లాంఛనమై నెలబాలుడు
అనేకుల కనేక రీతు
లగుపించా డెందుకు ?

ఉగాన్న వాడికి
నోటియ గులాబి నక్కలి
ఒక్కో ముక్కలా
అవుపించవచ్చు నన్నాడో కవి
ఆ సత్యపు ఆంతర్యం-

పాము తాడు
తాడు పాము
భ్రమాజనిత పరిణామం
అంతస్సులోనిదే వికారం
అంతస్థినతి కది ఆకారం
భౌతిక జీవితానుగుణ్యంగా
పరిభ్రమించు
మానవ మేధస్సులోని
ఇంద్రజాల
మంటారేమో మనీషులు!

ఈనాడు ఆ నెలబాలుడే
ఆకాశమంత నిరాశమధ్య
ఆశాలేశం పొడిచినట్లు
పీడితజన హృదయంలో
మూపెత్తిడి భావి లాగా
అతడికే
సేలి నింగి గర్భంలో
అవుపించాడు నెలబాలుడు.

ఈ విభిన్నత్వానికి మూలం
పరిభ్రమించిన కాలం
పరివర్తన హృదయంలో
చేదు తీపి నవనీతం
ఒక్కసారి చూచి చూడు
చేతికందక పోదు!
ఈ ఆకారమె స్థిరంగా
నిలువ వేసుక నిలుచబోదు!

రేపల్లో నెలబాలుడు
ఏ రూపం ఎత్తుతాడు?
ఆ·ను పడిమారకనే
నవత స్ఫురింపిస్తాడో?
ఏదో నూతనాకృతిలో
పుడమి తల్లి పురిటి నొప్పులు
పడుతుంది!
ఎర్ర వేకువ తూర్పు కొండ
పగిలిపోతుంది!!
నవ్య విశ్వం నన నవ లాస్యతో
పుడుతుంది!!!
ఆ రాత్రి పాత లోకం
కన్ను మూసింది!
ఆ ఉదయం క్రొత్తలోకం
కన్ను తెరిచింది!!

నింగిమీద నెలబాలుడు!
నేలతల్లి గర్భంలో
ఏ నవ్యతా తనయుడో
ఏ రమ్యతా మయుడో!

రంగబాబు

మందారం మొగ్గ తొడిగింది!

★

పుడమి తల్లి పురిటి నొప్పులు
పడుతుంది!
ఎర్ర వేకువ తూర్పు కొండ
పగిలిపోతుంది!!
నవ్య విశ్వం నన నవ లాస్యతో
పుడుతుంది!!!
ఆ రాత్రి పాత లోకం
కన్ను మూసింది!
ఆ ఉదయం క్రొత్తలోకం
కన్ను తెరిచింది!!
రాత్రి బాటసారి కాలిపోయి
రాత్రిబడవలె ఘనీభవించాడు.
తారాకోటి చిత్రికి చిత్రికి, నల్ల
రాత్రి ముక్కలవలె భువికి
రాలాయి.
హరిత్తి సాగరు డుప్పొంగి

నోరెత్తి చెలియలి కట్టను
క్రుమ్మి వేశాడు.
చేను చెట్టు లేత ఆకుల నిప్పుల
చిమ్మింది.
'గతం' పుటల చుట్టూ దీప
శిఖల
మంట క్రమ్మింది.
ఎడారి ఇసుక రేణువు
పరమాణువై సుడి రే
నింగినంటు మేఘుల
తుడిచిపెట్టింది.
క్రొమ్మలోని తీతువు పిట్ట
కోకిలవలె గళమెత్తి
పాడింది.
తూర్పులోని గుడ్లగూబ
నింగినంటు మేఘులపై
యెగిరింది.

ప్రోని నాగు బుసకొట్టి
ంక్రకిక్ వరదలై
్వాన్ని ముంచింది.
ాట్లోని తిల్లిక జ్వాలై
ుగిసింద.
ంగి చీకటి ఆకట్టి చిచ్చుకు
ారిచింది.
ోడప్రక్క యెంగిలాకు, ఆకలై
కేక లేయు బజ్జగు నద్దకు
ోకింది.
ోమ ప్రక్క పిచ్చికుక్క
ురచి చచ్చింది.
స్మశానంలో సగం కాలిన శవం
ాహం విడిచి కన్నీటి
వద్దకు వచ్చింది.
గుడిలోని శివుడు భీతి నొంది
స్వర్గలోకం దిక్కుగ
పరుగు పెట్టాడు.
పరిభ్రమించు బుడబుక్కల ధ్వనికి
కిక్కురుమనలేదు.
కోడి లో - గొంతుకలో ఆగి ఆగి
కూసింది.
ఆరున్నర గంటలపై కాలపు
ముల్లు
మరణించింది.
పెరలు పెరలుగ తూర్పుకొండ
నెర్రె లిచ్చింది.
కోటి మద కరీంద్రము లరచినట్లు
లోకం ఘీంకరించింది.
ఎర్ర వేకువ తూర్పు కొండలో
మందారం మొగ్గ తొడిగింది.
అలిసిపోయిన పుడమితల్లి
ొలికిన నెత్తురులో-
తానమాడింది.

కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు

గడ్డిపూలు

*

రాగమయ కర్ణిక కాంతుల
రంగవల్లుల నోభ లీనుచు
ప్రశ్నకవి లేఖని లిఖించిన
విమల కనికాక్షరములో యన
ఈ ప్రభాతాంగణములో విక
సించు నీ చిను గడ్డిపూవులు
హాయిమై చిరునవ్వు లొలికెడు
తీయ తీయదనాల బ్రోవులు -

చింతనంతలు సుంతలేని ప్ర
శాంత నిర్మల జీవితమ్ములు
స్వచ్ఛదరహాసాలనే వేద
జల్లగల నిష్కామజీవులు-

అల్పకాల వ్యవధి లోపల
ఆరిపోయిన నేమి బ్రతుకులు
సృష్టి సౌందర్య ప్రభల వె
ల్గింప ఆత్మార్పణ మొనర్తురు

ఈ విపుల భూ నందనోద్యా
న వాటికలో కళ్లు విప్పిన
అనుగు నెచ్చెలులార! మీరలు
అమర సందేశాక్షరమ్ములు-

ఏదియో మీ గుసగుసలలో విని
పించు విశ్వ రహస్య తత్త్వము-
పురిని విప్ప నిదేలో చంద్రకి
ఓలె నాలో మానసత్వము-

గురజాడ

★

ఓ కవి గురజాడ! కవితా
శ్రీకి వెల్లుల మేడ! జాతీ
యతకు విచ్చిన పూల నారీ!
అనుత నెరుగని కాంక్షవీవే!

•

ఎట్టి మాత్రాచ్ఛందములు గొని
ఏము రవ్వలు కాల్చినామో
అట్టి ఛందస్సందరికి నీ
వంచనపకలు నేర్పినావవు!

•

బండలా పద్యములు? కావని
కొండలా కావ్యములు? కావని
గుండెలే శబ్దములుగా కల
కండ గీతుల నల్లినావవు.

కల మతమ్ముల ఉక్కు చెక్కడి
నలిగిపోయెను మూలలం గని
అల్లనాడే కంట నీరిడి
నట్టి వెన్నెల మనసు నీయది.

మర సిరంగీ గుండ్లు బంతులు
నూత్రి యెగిరెడు కాలమందున

కత్తినై రము కాల్చ్చుమని చెలు
గెత్తు వజ్రగళమ్ము నీయది.

కన్యకా చరితమ్ము పూర్ణమ
గాక - రెండే చాలునయ్యా!
పరిమళించును ' నిత్యమల్లెల '
కరణి నీ స్మృతి నందనమ్మున.

ఎందుకయ్యా బండ్ల కొద్దిగ
ఎద కదల్చని కావ్య రాశులు
జాతి నాడుల లోన పారెను
గీతి యొక్కటి చాలదా మరి!

జిడ్డు వట్టిన సూత్రముల న
ర్చించు భక్తులు నీదు కొత్త స
రాల డాలు నెరుంగ ఇంకను
చాలదొక్క శతాబ్దమైనను.

పలుగు రాళ్లలవాటు వారికి.
జలుగు పలుకు రుచించునా?
" కొయ్య బొమ్మలె మెచ్చు కళ్లకు
కోమలుల సొగసెక్కునా."

సి. నారాయణరెడ్డి.



qh1

BCi

RGK 101 B59

ా ం ధ్ర మ హా క వి

గురజాడ రచనలు

(ఏడు సంపుటాల్లో)

నవ్యాంధ్ర సాహిత్యానికి యుగకర్త గురజాడ అప్పారావుగారు. వారి అముద్రిత రచనలను మొదటిసారిగా 7 సంపుటాల్లో ఆంధ్ర మహాజనులకు అందజేసే భాగ్యం విశాలాంధ్ర ప్రచురణాలయానిది.

1. వ్యాసచంద్రిక : కావ్యాలలో శృంగారం; ముత్యాలసరాల లక్షణము; విద్యాపునరుజ్జీవనము, వాడుక భాషలు, గ్రామ్యం; గ్రామ్యశబ్ద విచారణము; విశ్వవిద్యాలయాలు, సంస్కృత - మాతృభాషలు వగైరా. 171పుటలు; వెల: 1.50

2. కొండుభట్టీయం, బిల్హణీయం (నాటకములు) : వీటిలోని పాత్రలు వాస్తవిక ప్రపంచం నుంచి గ్రహించినట్టివి. 171 పుటలు : వెల : 1.50

3. మహాకవి డైరీలు : సంఘంలోను, సాహిత్యంలోను మహాకవి ప్రారంభించిన విప్లవానికి ఆధార హేతువులను, నాటి ఆంధ్రదేశ స్థితిగతులను ప్రతిబింబించే నిలువుటద్దం. 248 పుటలు : వెల : 3.00

4. మాటా మంతీ, అవీయివీ : ఇందులో కొన్ని అంశాల ఆలోచనలు : ప్రకృతి అనే పుస్తకం; బిరుదులు; కన్యాశుల్కం రచన, ప్రదర్ రచయిత, కావ్యసృష్టి. 250 పుటలు : వెల : 2.75

5. లేఖలు : రవీంద్రనాథ్‌టాగోర్, గిడుగు రామమూర్తి పంతులు జె. వి. ఏట్స్, వేటూరి ప్రభాకరశాస్త్రి, కొండా వెంకటప్పయ్య పంతులు, కాళీ నాథుని నాగేశ్వర్రావుపంతులు మొదలైన సమకాలీనులతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు. 258 పుటలు : వెల : 2.50

6. ముత్యాల సరాలు (గేయసంపుటి) : దేశభక్తి; లవణరాజుకల; కన్యక; పూర్ణమ్మ; దింపులంగరు; లంగరెత్తుము; నీలగిరిపాటలు వగైరా. 114 పుటలు; వెల : 1.50

7. ఆణిముత్యాలు (కథల సంపుటి) : మీ పేరేమిటి; మెటిల్డా; దిద్దుబాటు; పెద్ద మనిషి; సంస్కర్త హృదయం. 93 పుటలు ; వెల : 1.00

1317 పుటలుగల 7 సంపుటాలు ఒకేసారి కొనువారికి పోస్టుఖర్చు ఉచితం.

ప్ర తు ల కు :

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 4

పీపుల్స్ బుక్‌హౌస్, నెహ్రూ గోర్ —

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	RGK101B159
పుస్తకం పేరు	ఆడుగుజాడ గురజాడది
తారీఖు	05 December 2024
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	104
పెద్ద సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	Fig BC 143,146,D
లేని పేజీలు	No
తయారు చేసినది	VedaVath.
పేజీలు విడదీసినది	VedaVath.
స్కాన్ చేసినది	Bhanj
పరీక్ష చేసినది	THASIN
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	GOOD.